LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,99 | పేజీలు -12 | గురువారం - 05 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

★ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరు

★రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలి



★"రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి

గూడూరు: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన - ప్రజా మిగతా..2లో

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున పవన్ కల్యాణ్ ప్రచారం



హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హడావుడి జోరందుకుంది. అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వీలైనన్ని ఎక్కువ స్థానాలను గెలుచుకునే లక్ష్యంతో వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఈ తరుణంలో బీజేపీ కీలక ప్రకటన చేసింది. బీజేపీకి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ మిగతా..2లో

## ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

●ఇంతకు మించిన ఆధారాలు ఇంకేముంటాయి స్పీకర్ గారు?: కవిత



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీ ఫిరాయింపుల కేసులో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని ఆమె వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యే, మిగతా..2లో



## సిరిసిల్లను కేటీఆర్ నాశనం చేశారు

### కేటీఆర్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన బండి సంజయ్

నా జోలికి వస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా అని హెచ్చరిక

హైదరాబాద్: మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను, నాడు మంత్రిగా ఉన్నప్పుడు కేటీఆర్ పక్కదోవ పట్టించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నిధులను పక్కదారి పట్టించి వరదల్లో సిరిసిల్ల మునిగేలా చేశారని విమర్శించారు. సిరిసిల్లను కేటీఆర్ నాశనం చేశారని అన్నారు. వరదలు వస్తే సిరిసిల్లలో పలు కాలనీలు నీట మునుగుతాయని... కలెక్టరేట్ కూడా మునిగి, జిల్లా కలెక్టర్ ట్రాక్టర్ లో రావాల్సిన పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న కేటీఆర్ తనపై వేల కేసులు పెట్టించారని బండి సంజయ్ మండిపడ్డారు. మిగతా..2లో

## రంగంలోకి ఉద్దండులు

### నగరపాలక, పురపాలక సంస్థల ఎన్నికల ప్రచారం ఉద్ధృతం

★రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో 'పుర' పోరు వేడెక్కనుంది

★హోరెత్తనున్న ప్రచారం

★8న నిర్మల్ కి భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ . కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

★ పార్టీ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్‌రావులు పర్యవేక్షించే అవకాశం



హైదరాబాద్: నగరపాలక, పురపాలక సంస్థల ఎన్నికల ప్రచారం ఉద్ధృతం. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో 'పుర' పోరు వేడెక్కనుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్న పార్టీలు అమీతుమీ తేల్చుకోవడానికి సిద్ధమయ్యాయి. పార్టీ గుర్తుపై జరుగుతున్న ఎన్నికలు కావడంతో అన్ని పార్టీలు ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నాయి. అగ్రనేతలు రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఐదు రోజుల పాటు బహిరంగ సభల్లో మిగతా..2లో

## న్యాయం ఏడుస్తోంది



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టులో ఎన్నికల సంఘం (ఈసీఐ)పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వోటర్ లిస్ట్‌పై సవాలు చేస్తూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ సూర్యకాంత్ ముందు వాదనలు జరిగాయి. "న్యాయం తలుపుల వెనక ఏడుస్తోంది" అంటూ మమత గట్టిగా అరిచారు. తాను మాట్లాడేందు ఐదు నిమిషాల సమయం ఇవ్వాలని కోరగా సీజేఐ అంగీకరిం చారు. మిగతా..2లో

## ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ

### విజయవాడలో పీపీపీ విధానంలో పూల మార్కెట్..

➢అమెరికా, ఈయూతో వాణిజ్య ఒప్పందాలతో రైతులకు అవకాశాలు

➢లంబసింగిలో కుంకుమపువ్వు సాగుకు అనుమతులు

➢మామిడి ప్రాసెసింగ్ యూనిట్ల సమస్యలు పరిష్కరిస్తాం

➢వ్యవసాయ అనుబంధ రంగాల సమీక్షలో సీఎం చంద్రబాబు

➢ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్టులు కోళ్ల రైతులకే



అమరావతి: ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టులను కోళ్ల రైతులకే ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కోళ్ల రంగాన్ని బలోపేతం చేసే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేయాలని, అందులో సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సహా అన్నిటికి చోటు కల్పించాలని సూచించారు. లంబసింగిలో గిరిజనుల భాగస్వామ్యంతో కుంకుమ పువ్వు సాగుకు ముందుకొచ్చే సంస్థలకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. మిగతా..2లో



## అన్ బ్రాండెడ్ ముడి పొగాకుపై సున్నా శాతం సుంకం

●పొగాకు ముడి ఉత్పత్తులపై పన్ను సున్నా..
కేంద్రం నిర్ణయాన్ని స్వాగతించిన ఏపీ!

●బ్రాండెడ్ ఉత్పత్తులకు 18 శాతం ఎక్సైజ్ డ్యూటీ

●ఫిబ్రవరి 1వ తేదీ నుంచే అమల్లోకి కొత్త రూల్స్

●రైతులకు మేలు జరుగుతుందన్న సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని పొగాకు రైతులు, చిరు వ్యాపారుల దశాబ్దాల కల నెరవేరింది. ఎలాంటి బ్రాండ్ లేని ముడి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని సున్నాకు తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన గెజిట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనస్ఫూర్తిగా స్వాగతించారు. మిగతా..2లో

## తెలంగాణలో సనాతన ధర్మంపై జరిగే దాడులను సహించేది లేదు

●ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని ఆరోపణ

●హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతుంటే నోరు మెదపడం లేదని ఆగ్రహం

●రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని విమర్శలు



హైదరాబాద్: రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరిగే దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. మహబూబ్ నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన 'విజయ సంకల్ప్' సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై మిగతా..2లో

## ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది: వైఎస్ జగన్



చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు

రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టించారంటూ ఆగ్రహం వ్యక్తం

అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడుపై దాడులు అత్యంత హేయం

"కుట్రపూరితంగా నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని.. చంద్రబాబు అండ్ కో దుష్ప్రచారం

2లో

## బడ్జెట్‌లో లోపాలు చెప్పగలరా?

### రాహుల్‌గాంధీకి నిర్మలా సీతారామన్ సవాల్

●ఆయన చేసిన వ్యాఖ్యలకు ఎటువంటి ఆధారం లేదు

●బడ్జెట్‌లో లోపాలు ఉన్నాయని చేస్తున్న ఆరోపణలను నిరూపించే అంశాలను కాంగ్రెస్ నేత తన ముందు నిలబడి చెప్పగలరా?

● ప్రభుత్వం యువత నైపుణ్యం, వ్యవస్థాపకత, కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై బడ్జెట్ లో ప్రధానంగా దృష్టి సారించింది





ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సవాల్ విసిరారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సీతారామన్ మాట్లాడుతూ.. ఆయన చేసిన వ్యాఖ్యలకు ఎటువంటి ఆధారం లేదని అన్నారు. బడ్జెట్‌లో లోపాలు ఉన్నాయని చేస్తున్న ఆరోపణలను నిరూపించే అంశాలను మిగతా..2లో

## రాజ్యసభ స్థానాలు, నామినేటెడ్ పదవుల భర్తీపై సమాలోచనలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య అమరావతిలో జరిగిన కీలక భేటీ ముగిసింది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం సుమారు రెండున్నర గంటల పాటు కొనసాగింది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, కూటమి పక్షాల మధ్య సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ వంటి అనేక కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా, వైసీపీ అనుసరిస్తున్న వైఖరి పైనే ఈ సమావేశంలో ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కుల రాజకీయాలను రెచ్చగొట్టడం ద్వారా వైసీపీ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని, ఆ పార్టీ పన్నుతున్న వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. వైసీపీ ట్రాప్‌లో పడకుండా కూటమి శ్రేణులను అప్రమత్తం చేసేందుకు ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య వైసీపీ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని, మిగతా..2లో

### ‘మిత్ర ద్రోహి‘ కాంగ్రెస్‌లోకి తిరిగి వస్తావ్ అన్న రాహుల్ గాంధీ..
## మీరే దేశద్రోహులంటూ కేంద్రమంత్రి కౌంటర్

ఢిల్లీ: పార్లమెంటు ఆవరణలో లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు మధ్య మాటల యుద్ధం నడిచింది. అదుగో ‘మిత్ర ద్రోహి‘ అంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించగా, ‘మీరు దేశ ద్రోహులు‘ అంటూ కేంద్రమంత్రి కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ప్రాంగణంలో కాంగ్రెస్ నిరసన తెలుపుతున్న సమయంలో ఈ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. రవ్‌నీత్ సింగ్ బిట్టు మూడుసార్లు ఎంపీగా గెలిచారు. కేంద్ర రైల్వే సహాయ మంత్రిగా పని చేశారు. 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు ఆయన బీజేపీలో చేరారు. మకరద్వారం వద్ద కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలుపుతున్నారు. అదే సమయంలో అటుగా కేంద్రమంత్రి వెళుతున్నారు. ఆయనను ఉద్దేశించి రాహుల్ గాంధీ “ఇదిగో ఒక ద్రోహి నడుచుకుంటూ వెళుతున్నారు, చూడండి“ అని అన్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ కేంద్రమంత్రితో కరచాలనం చేయడానికి ముందుకు వస్తూ, “హలో సోదరా, నా మిత్ర ద్రోహి. డోంట్ వర్రీ. మీరు తిరిగి కాంగ్రెస్ లోకే వస్తారు“ అని వ్యాఖ్యానించారు. అయితే, రాహుల్ గాంధీతో కరచాలనానికి నిరాకరించిన కేంద్రమంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు, “మీరు దేశానికి ద్రోహం చేశారు.. మీరు దేశ ద్రోహులు“ అని కౌంటర్ ఇచ్చారు. ఏదో యుద్ధంలో గెలిచినట్లు కూర్చుని నిరసన తెలుపుతున్నారంటూ ప్రతిపక్ష ఎంపీలను ఉద్దేశించి కేంద్రమంత్రి అన్నారు. దీంతో ఇరువురి మాటల యుద్ధం నడిచింది.

అందుకే కరచాలనం తిరస్కరించా

తాను రాహుల్ గాంధీతో కరచాలనం నిరాకరించడానికి గల కారణాన్ని కేంద్రమంత్రి వెల్లడించారు. 1984లో స్వర్ణ దేవాలయం కాంప్లెక్స్ నుంచి ఉగ్రవాదులను తరిమికొట్టడానికి నిర్వహించిన సైనిక ఆపరేషన్ బ్లూస్టార్, సిక్కు వ్యతిరేక అల్లర్లను ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబంపై విమర్శలు గుప్పించారు. సిక్కులను హతమార్చిన గాంధీ కుటుంబ వారసుడితో సర్దార్ (సిక్కు) ఎప్పుడూ కరచాలనం చేయడని అన్నారు. వారు దేశద్రోహులు, దేశానికి శత్రువులు, దేశం గురించి ఎప్పుడూ చెడుగా మాట్లాడుతారని మండిపడ్డారు.

## అణ్వాయుధాలు.. ‘న్యూ స్టార్ట్’కు ది ఎండ్..!

ఢిల్లీ: అమెరికా-రష్యా అణ్వాయుధ నియంత్రణ ఒప్పందం ఫిబ్రవరి 5తో ముగియనుంది. దీంతో అణ్వాయుధ నిల్వలపై ఉన్న పరిమితులు తొలగిపోనున్నాయి. ఈ ఒప్పందం ముగింపు అనేది అణ్వాయుధ పోటీకి దారితీయొచ్చనే భయాలు మొదలవుతున్నాయి. అయితే, అమెరికా ఈ ఒప్పందాన్ని కొనసాగించేందుకు ముందుకొస్తే.. తాము కూడా మరో ఏడాది పాటు దీనికి కట్టుబడి ఉంటామని రష్యా అధ్యక్షుడు ఇటీవల ప్రకటించారు. కానీ, ట్రంప్ యంత్రాంగం నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు. దీనిపై సరైన సమయంలో అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ వర్గాలు ప్రకటించాయి.

నాటి ఒప్పందం.. అణ్వాయుధ నిల్వలకు సంబంధించి 1972లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, సోవియట్ నేత బ్రెజ్నెవ్‌ల మధ్య తొలిసారి ఒప్పందం జరిగింది. అయితే, 2001లో అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ సమయంలో అమెరికా బయటకు వచ్చింది. మళ్లీ 2010లో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, రష్యా అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదెవ్‌ల మధ్య ‘న్యూ స్టార్ట్’ పేరుతో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం.. ఇరుదేశాలూ 700 కన్నా ఎక్కువ క్షిపణులు, యుద్ధవిమానాలపై 1550 కన్నా ఎక్కువ అణ్వాస్త్రాలను వినియోగానికి సిద్ధంగా ఉంచకూడదు. ఒకరి అణు కేంద్రాలను మరొకరు తనిఖీ చేసుకోవచ్చు. అయితే, ఇది 2021లోనే ముగియాల్సి ఉన్నప్పటికీ.. ఐదేళ్లపాటు పొడిగించారు.

విఫలమైతే విస్తరణే..!.. తాజాగా అది ఫిబ్రవరి 5తో ముగియనుంది. 35 ఏళ్లలో తొలిసారి ఇలాంటి పరిస్థితి రావడంతో అణ్వాయుధాల సంఖ్యను పెంచుకునే అవకాశం లభిస్తుందనే ఆందోళన మొదలైంది. ఈ పరిస్థితి రష్యా, అమెరికా మధ్య అణ్వాయుధ పోటీకి దారితీయడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా అస్థిరత, ‘అణు’ ఘర్షణల ముప్పును పెంచుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఒప్పందం కొనసాగింపుపై ఇరుపక్షాలు అంగీకరించడంలో విఫలమైతే.. అణ్వాయుధ విస్తరణ భారీగా పెరిగే అవకాశం ఉందని అమెరికాలోని ఆయుధ నియంత్రణ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డారిల్ కింబాల్ పేర్కొన్నారు. అమెరికా అణు నిల్వలపై పరిమితులు లేకుంటే ప్రమాదకరమైన ప్రపంచమే అవుతుందని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఇటీవల హెచ్చరించారు. తమ జాతీయ ప్రయోజనాలను రక్షించుకునేందుకు అన్ని మార్గాలను (అణ్వాయుధాలను ఉద్దేశిస్తూ) ఉపయోగించడానికి రష్యా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై దండయాత్ర మొదలుపెట్టినప్పటి నుంచి చెబుతున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఓ ఆర్డర్‌పై 2024లో ఆయన సంతకం కూడా చేశారు. అయితే, న్యూస్టార్ట్ ఒప్పందం పరిమితులపై ఇరు పక్షాలు చర్చించేందుకు అనుగుణంగా దీనిని మరో ఏడాది పొడిగించేందుకు సిద్ధంగా ఉన్నామని పుతిన్ ప్రకటించిప్పటికీ అమెరికా నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు.

### సీఎం రేవంత్ ఆదేశాలతోనే
## స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటున్నారు

హైదరాబాద్: తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకుంటున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను వరుసగా కొట్టివేయడం రాజ్యాంగానికి గొడ్డలిపెట్టు అని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే స్పీకర్ నడుచుకుంటున్నారని, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. సోషల్ మీడియాలో స్పందిస్తూ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌పై అనర్హత పిటిషన్‌ను స్పీకర్ కొట్టివేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సంజయ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఫొటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా, ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితమని అన్నారు. ఈ చర్య ద్వారా స్పీకర్ తన పదవికే అవమానం తెస్తున్నారని, అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాస్తున్నారని మండిపడ్డారు. జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డే ఆ ఫిరాయింపు ఎమ్మెల్యేను విమర్శిస్తున్న తరుణంలో స్పీకర్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికలంటే భయం పట్టుకుందని, అందుకే ఈ నాటకాలాడుతోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయంతో కాంగ్రెస్ ఇంకా కోలుకోలేదని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజాగ్రహం చూసి రేవంత్ సర్కారు వణికిపోతోందని అన్నారు. ఈ మొత్తం పార్టీ ఫిరాయింపుల వ్యవహారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని కేటీఆర్ ఆరోపించారు. ఆయన ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి రాహుల్ గాంధీ మౌనం వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకపై రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదని స్పష్టం చేశారు. పట్టపగలే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారినా ఒక్కరిపైనా చర్యలు తీసుకోకపోవడం వికృత రాజకీయ క్రీడ అని, ఈ చర్యలకు ప్రజాక్షేత్రంలోనే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.

## ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది: వైఎస్ జగన్

గుంటూరు: రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడని.. రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడుపై దాడులు అత్యంత హేయం.. వీళ్లందరూ చేసిన తప్పేంటి?” అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. “కుట్రపూరితంగా నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని.. చంద్రబాబు అండ్ కో దుష్ప్రచారం చేస్తున్నారు. తిరుమల ప్రతిష్టతను చంద్రబాబు దెబ్బతీస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా చంద్రబాబు దుష్ప్రచారంచేస్తున్నారు. దేవుడంటే చంద్రబాబుకు భక్తి, భయం లేదు. కేంద్రానికి సంబంధించిన ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్ ల్యాబ్‌లే. నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని రిపోర్టులు ఇచ్చాయి. సీబీఐ ఆధ్వర్యంలో ఈ శాంపిల్స్ అన్నీ టెస్టులు జరిగాయి” అని వైఎస్ జగన్ వివరించారు. “ఎలాంటి కల్తీ జరగలేదని సీబీఐ రిపోర్టు స్పష్టం చేసింది. చంద్రబాబు, పవన్, లోకేష్ చేసిన తప్పులకు లెంపలేసుకోవాలి. సీబీఐ స్పష్టం చేసినా మళ్లీ గోబెల్స్ ప్రచారానికి దిగారు. కుల, మతాలను రెచ్చగొట్టేలా దుష్ప్రచారం చేస్తున్నారు. మళ్లీ మళ్లీ అబద్ధాలు చెప్తూనే ఫైక్‌లు పెడుతున్నారు. చంద్రబాబును ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారు. గుడికెళ్లి వస్తున్న అంబటిని గూండాలు అడ్డగించారు. పోలీసులు సమక్షంలోనే కర్రలు, రాడ్లతో అంబటిని అడ్డగించారు. అంబటిని బూతులు తిడుతూ కారుపై దాడి చేశారు” అని వైఎస్ జగన్ మండిపడ్డారు.

### రూ.6 వేలు పెరిగిన బంగారం,
## రూ.14 వేలు పెరిగిన వెండి ధర

ఢిల్లీ: బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు పెరిగాయి. వెండి కిలో ధర రూ.14 వేలు పెరగగా, బంగారం రూ.1.60 వేలు దాటింది. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో విలువైన లోహాల ధరలు పెరుగుతున్నాయి. లాభాల స్వీకరణ సహా వివిధ కారణాలతో రెండు రోజుల క్రితం వరకు బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. నిన్న బంగారం, వెండి ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఉదయం గం.11.30 గంటల సమయంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,64,400 పలికింది. నిన్నటి రూ.1,58,500తో పోలిస్తే దాదాపు రూ.6 వేలు పెరిగింది. అలాగే నిన్న రూ.2,79,600 వద్ద ముగిసిన వెండి ఈరోజు రూ.14 వేలు పెరిగి రూ.2,93,900కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయి. స్పాట్ గోల్డ్ ఔన్సు 5,080 డాలర్లు, వెండి 87.95 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరగడంతో సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండి వైపు ఇన్వెస్టర్లు దృష్టి సారించారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున పవన్ కల్యాణ్ ప్రచారం

మొదటి పేజి తరువాయి

బీజేపీకి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మద్దతు ప్రకటించారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రకటించారు. పవన్ కల్యాణ్ తో తాను, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయినట్టు రాంచందర్ రావు ఎక్స్ వేదికగా తెలిపారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలతో పాటు పలు కీలక అంశాలపై తమ మధ్య చర్చ జరిగిందని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి పవన్ పూర్తి మద్దతు ప్రకటించారని... బీజేపీ తరపున ప్రచారం చేయడానికి అంగీకరించారని పేర్కొన్నారు. పవన్ మద్దతు తెలంగాణ బీజేపీకి తిరుగులేని బలాన్ని, వేగాన్ని ఇస్తుందని అన్నారు.

### అన్ బ్రాండెడ్ ముడి పొగాకుపై
## సున్నా శాతం సుంకం

మొదటి పేజి తరువాయి

ఈ నిర్ణయం వల్ల పొగాకు వాణిజ్యంలో పారదర్శకత పెరగడమే కాకుండా, సామాన్య రైతులకు మెరుగైన ధర లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో బ్రాండ్ లేని ముడి పొగాకు విక్రయాలపై సరైన నిబంధనలు లేకపోవడంతో అధికారులు, రైతుల మధ్య తరచూ వివాదాలు తలెత్తేవి. పన్ను ఎగవేత ఆరోపణలతో రైతులు ఇబ్బందులు పడేవారు. తాజా గెజిట్ (నూ కోడ్ 2401) ద్వారా కేంద్రం క్లారిటీ ఇచ్చింది. రైతులు సంచుల్లో విక్రయించే ముడి పొగాకు, ప్యాకింగ్ లేని రీటైల్ విక్రయాలపై ఎలాంటి పన్ను ఉండదు. కంపెనీ బ్రాండ్ పేరుతో ప్యాక్ చేసిన పొగాకు, చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో అమ్మే ఉత్పత్తులపై మాత్రం 18 శాతం ఎక్సైజ్ సుంకం కొనసాగుతుంది. ముడి పొగాకు పేరుతో బ్రాండెడ్ ఉత్పత్తులను అక్రమంగా విక్రయించి పన్ను ఎగ్గొట్టే వారికి ఈ కొత్త మార్గదర్శకాలు అడ్డుకట్ట వేయనున్నాయి. ఈ నోటిఫికేషన్‌ను దేశవ్యాప్తంగా కఠినంగా అమలు చేయాలని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డును ఏపీ ప్రభుత్వం కోరింది. ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుంచే ఈ మార్పులు అమల్లోకి వచ్చాయి. ముడి పొగాకు సరఫరా వ్యవస్థలో అడ్డంకులు తొలగిపోవడంతో ఎగుమతులు కూడా పెరిగే అవకాశం ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. దీనివల్ల ముఖ్యంగా ప్రకాశం, గుంటూరు, గోదావరి జిల్లాల్లోని లక్షలాది మంది పొగాకు రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. ఈ నిర్ణయం వల్ల మార్కెట్ యార్డుల్లో పొగాకు కొనుగోళ్లు మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉంది. వ్యాపారులు పన్ను భయం లేకుండా నేరుగా రైతుల నుంచి సరుకు కొనుగోలు చేయవచ్చు.

### రాజ్యసభ స్థానాలు, నామినేటెడ్
## పదవుల భర్తీపై సమాలోచనలు

మొదటి పేజి తరువాయి

అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇరువురు నేతలు ఓ అభిప్రాయానికి వచ్చారు. ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు పరిపాలనాపరమైన విషయాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. త్వరలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల భర్తీపై నేతలు ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం. అలాగే, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లతో పాటు డైరెక్టర్ల నియామకంపై కూడా సమాలోచనలు జరిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తిరుమల లడ్డూ ప్రసాదం వంటి అంశాలపై వైసీపీ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలని, ఇందుకోసం కూటమిలోని మూడు పార్టీల నేతలు కలిసి ఉమ్మడి మీడియా సమావేశాలు నిర్వహించాలని పవన్ సూచించినట్లు సమాచారం. రాబోయే 15 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగేలా పటిష్టమైన భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలనే దిశగా కూడా వీరి మధ్య చర్చలు సాగినట్లు తెలుస్తోంది. కేబినెట్ భేటీకి ముందు చంద్రబాబు, పవన్ క్లుప్తంగా మాట్లాడుకున్నప్పటికీ, అన్ని అంశాలపై విపులంగా చర్చించేందుకు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

### సిరిసిల్లను కేటీఆర్
## నాశనం చేశారు

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు కోర్టుల నుంచి నోటీసులు పంపిస్తున్నారని దుయ్యబట్టారు. నా జోలికి వస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా అని హెచ్చరించారు. నీ అరాచకాలు, నీ నీచ పనులు బయటపెడతానని అన్నారు. తనకు భయపడి సిరిసిల్లలోనే కేటీఆర్ మకాం వేశారని ఎద్దేవా చేశారు. ఓటుకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో బలవంతంగా ఏడు గ్రామాలను కలిపి... అక్కడి పేదలకు ఉపాధి హామీ పనులు లేకుండా చేశారని మండిపడ్డారు. సిరిసిల్లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల వివరాలను కేటీఆర్ సహా అందరికీ పంపిస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని... మీరు ఓటు వేస్తే, తాను సిరిసిల్లను అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వ్యభిచారం చేస్తోందని సంజయ్ అన్నారు. పార్టీ మారినట్టు అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ... స్పీకర్ కేసు కొట్టేయడం దారుణమని చెప్పారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ స్థానంలో ఉండి... చరిత్రహీనులు కావద్దని సూచించారు.

### ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం
## ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యే, గాంధీ భవన్‌కు వెళ్లి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొంటే అది పార్టీ ఫిరాయించినట్టు కాదా? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఇంతకంటే బలమైన ఆధారాలు ఇంకేం కావాలని కవిత స్పీకర్‌ను నిలదీశారు. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ బీ-ఫారాలను సదరు ఎమ్మెల్యేనే పంపిణీ చేసిన విషయం అందరికీ తెలిసిందేనని, ఆ విషయం స్పీకర్ దృష్టికి రాలేదా? అని ఆమె అన్నారు. ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను కొట్టివేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. “రాజ్యాంగబద్ధమైన స్పీకర్ స్థానంలో ఉండి మీరు కాంగ్రెస్ పార్టీ నాయకుడిలా వ్యవహరిస్తున్నారని అనుకోవాలా? అదే నిజమైతే భారత రాజ్యాంగాన్ని, చట్టసభల ఔన్నత్యాన్ని మీరు ఎలా కాపాడగలుగుతారు?“ అంటూ కవిత స్పీకర్ తీరును తప్పుబట్టారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో స్పందించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసిన ‘ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ’ సభలో సీఎం ప్రసంగించారు. “రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారు” అని సీఎం విమర్శించారు.

### మా అభ్యర్థనను చేతగానితనంగా భావిస్తున్నారా?..
## పోలీసులపై బండి సంజయ్ ఫైర్

వేములవాడ: పద్ధతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా.. మీ డీజీపీ, ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుంది అంటూ.. సిరిసిల్ల పోలీసులను కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. సిరిసిల్ల, వేములవాడలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. “వేములవాడ ఎమ్మెల్యే భాజపా కార్యకర్తలను బెదిరిస్తుంటే పోలీసులు వంతపాడతారా? మా రిక్వెస్ట్‌ను చేతగానితనంగా భావిస్తున్నారా? ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లేదా” అని హెచ్చరించారు. సిరిసిల్ల సీఐ క్రిష్ణ.. భాజపా నాయకులు, సిబ్బందిపై దాడి చేసి ఓవరాక్షన్ చేశారని బండి సంజయ్ మండిపడ్డారు. తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

### ఆ రెండు పార్టీలను నిలదీయండి

వేములవాడ మున్సిపాలిటీని భాజపా కైవసం చేసుకోవడం ఖాయం. నిధులిచ్చేది మోదీ... తెచ్చేది నేను. మరి కాంగ్రెస్, భారాసకు ఎందుకు ఓట్లేయాలి?కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా?. మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేశారు. కేంద్రం నిధులిస్తే కమీషన్లు దండుకున్నారు. మళ్లీ దొంగ హామీలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మీ ముందుకు వస్తున్నారు. ఎందుకు ఓటేయాలంటూ ఆ రెండు పార్టీలను నిలదీయండి” అని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## రంగంలోకి ఉద్దండులు

మొదటి పేజి తరువాయి

అగ్రనేతలు రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఐదు రోజుల పాటు బహిరంగ సభల్లో పాల్గొంటారు, అవి ఎన్నికలు జరగని గ్రామీణ ప్రాంతాల్లో ఉంటాయి. భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ . కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా 8న నిర్మల్ రానున్నారు. భారాస మాత్రం ఆయా జిల్లాల్లోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలకే ప్రచార బాధ్యతల్ని పూర్తిగా అప్పగించింది. పార్టీ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్‌రావులు పర్యవేక్షించే అవకాశం ఉంది.

కాంగ్రెస్... 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారాస అత్యధిక స్థానాలు గెల్చుకోగా.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ అన్ని కార్పొరేషన్లు, అత్యధిక పురపాలక సంఘాలను దక్కించుకోవడానికి గట్టి ప్రయత్నం చేస్తోంది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించింది. నోటిఫికేషన్ రాకముందు నుంచే మంత్రులతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నగరపాలక, పురపాలక సంస్థల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మంత్రులకు ఇప్పటికే దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి.. ఇన్‌ఛార్జి మంత్రుల పనితీరుకు ఈ ఎన్నికలు నిదర్శనంగా ఉంటాయని పేర్కొన్నట్లు తెలిసింది. దాంతో తమ నియోజకవర్గాల్లోని నగరపాలక, పురపాలక సంఘాలతోపాటు ఇన్‌ఛార్జులుగా ఉన్న చోట గెలిపించుకోవడానికి పెద్ద ఎత్తున ప్రచారానికి ఏర్పాట్లు చేసుకొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలు జరిగే నగరపాలక, పురపాలక సంస్థల్లో కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఐదు రోజులపాటు రోజుకో సభలో పాల్గొనే అవకాశం ఉంది. బుధవారం మిర్యాలగూడకు సమీపంలోని గూడూరు గ్రామంలో జరిగే కార్యక్రమాలు, సభల్లో పాల్గొంటారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ వివిధ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన, వచ్చే మూడేళ్లలో చేపట్టే కార్యక్రమాలు, అలాగే అభివృద్ధి పనులకు కేంద్రం నిధులివ్వకపోవడం, భారాస ప్రభుత్వ వైఫల్యాలపై ఎక్కువగా ప్రచారం చేయనుంది.

భాజపా... లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు గెలుచుకొన్న భాజపా, ప్రస్తుతం జరిగే అర్బన్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలన్న ప్రయత్నాల్లో ఉంది. ఏడు నగరపాలక సంస్థలకు ఎన్నికలు జరుగుతుండగా, ఇందులో మూడు చోట్ల భాజపా ఎంపీలున్నారు. నిజామాబాద్‌లో ఎంపీతో పాటు ఎమ్మెల్యే కూడా ఉండగా, కరీంనగర్ నుంచి కేంద్రమంత్రి బండి సంజయ్, మహబూబ్‌నగర్ నుంచి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మూడింటిపై భాజపా పూర్తిగా దృష్టి కేంద్రీకరించగా, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ బుధవారం మహబూబ్‌నగర్ సభలో పాల్గొననున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీ లక్ష్మణ్ తదితరులతోపాటు కేంద్రం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు కూడా ప్రచారంలో పాల్గొననున్నారు. కరీంనగర్‌పై బండి సంజయ్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారు. బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై భాజపా ఛార్జిషీటు కూడా విడుదల చేసింది. అయితే పురపాలక సంఘాల్లో మాత్రం కొన్ని జిల్లాల్లోనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరించే అవకాశాలున్నాయి. భారాస ఓటు బ్యాంకుకు గండి కొట్టేందుకు భాజపా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది.

భారాస...?.. రెండేళ్లలో కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందని, కేంద్రంలోని భాజపా ప్రభుత్వం రాష్ట్రానికి ఏమీ చేయలేదని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భారాస వ్యూహరచన చేసింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమీ నెరవేర్చలేదని బాకీ కార్డు పేరుతో ఇంటింటికి ప్రచారం చేయాలని నిర్ణయించింది. నగరపాలక, పురపాలక సంఘాల వారీగా నియమించిన ఇన్‌ఛార్జులు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొననున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, శాసనసభలో పార్టీ ఉప నాయకుడు హరీశ్‌రావు వ్యూహ రచనతోపాటు ఎన్నికల బాధ్యులుగా ఉన్న వారికి దిశా నిర్దేశం చేయడం ద్వారా ఎక్కువ స్థానాలు దక్కించుకోవాలనే ప్రయత్నాల్లో పార్టీ ఉంది. ఈ ఇద్దరి నాయకుల ప్రచార కార్యక్రమాలపై ఇంతవరకు స్పష్టత రాకపోగా, వారు ప్రాతినిధ్యం వహించే జిల్లాల్లో మాత్రం పాల్గొని మిగిలిన ప్రాంతాలకు ప్రచారం, ఎత్తుగడలపై వ్యూహరచన చేస్తారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై వ్యతిరేకత ఉందని, పదేళ్ల భారాస పాలనలో చేపట్టిన పనులను ప్రజలు గుర్తు చేసుకొంటారని, ఈ ప్రభావం ఫలితాలపై ఉంటుందని భారాస నాయకులు విశ్లేషిస్తున్నారు.

## ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ

మొదటి పేజి తరువాయి

అందులో సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సహా అన్నిటికి చోటు కల్పించాలని సూచించారు. లంబసింగిలో గిరిజనుల భాగస్వామ్యంతో కుంకుమ పువ్వు సాగుకు ముందుకొచ్చే సంస్థలకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. త్వరలోనే మామిడి ప్రాసెసింగ్ పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మంగళవారం సాయంత్రం ఆయన సచివాలయంలో వ్యవసాయ అనుబంధశాఖలపై సమీక్షించారు. ‘ఆంధ్రప్రదేశ్‌ను అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారు. దీన్ని 2030-31 నాటికి 40 లక్షల మంది రైతులు, 50 లక్షల ఎకరాలకు విస్తరించాలి’ అని చెప్పారు. ‘ప్రకృతి ఉత్పత్తుల సాగు నాణ్యత తెలిసేలా సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సౌకర్యాలను జూన్ నాటికి కల్పించాలి. ప్రకృతి వ్యవసాయంపై సుభాష్ పాలేకర్‌తో రాష్ట్రమంతా శిక్షణ తరగతులు నిర్వహించాలి’ అని సూచించారు. విజయవాడలో పీపీపీ విధానంలో పూల మార్కెట్ నిర్మాణానికి చంద్రబాబు ఆమోదం తెలిపారు. డిజి రైతుబజార్ యాప్‌ను ఆయన ఆవిష్కరించారు. వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించి ఏపీ ఏఐఎంఎస్ యాప్, కిసాన్ డ్రోన్ యాప్‌లను ప్రారంభించారు. ఇందులో 9,512 యంత్రాలు ఉన్నాయని, రైతులు తమకు అవసరమైనవి వీటిద్వారా బుక్‌చేసి తీసుకోవచ్చన్నారు. అమెరికా, యూరోపియన్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల వల్ల రాష్ట్రం నుంచి రొయ్యలు, ఎండుమిర్చి, మామిడి, వరి, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతులు పెంచుకునేందుకు అవకాశం కలిగిందని, అయితే నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని చంద్రబాబు చెప్పారు. ఎంవోయూ కుదుర్చుకున్న ఆహారశుద్ధి సంస్థలు త్వరితగతిన యూనిట్లు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. ‘మామిడి, కోకో, జీడి, కొబ్బరి తోటల్లో అంతర పంటల సాగుకు అవకాశాలున్నాయి. రైతుల్ని ఆ దిశగా ప్రోత్సహించాలి. అరటి ఎగుమతుల్లో వెనకబడ్డాం. దానిపై దృష్టి పెట్టాలి’ అని ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి కేంద్ర విధానాలకు అనుగుణంగా రాష్ట్ర పాలసీలు ఉండాలని సూచించారు. ‘కుప్పంలో పూల పండగ నిర్వహించిన విధంగానే.. రాష్ట్రంలో సాగయ్యే పంటలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో పండగలు నిర్వహించాలి. పర్యాటక రంగ అభివృద్ధికి ఇది దోహదపడుతుంది. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ పెరుగుతుంది. అవసరమైతే కేంద్రంతో మాట్లాడి వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ప్రత్యేక రైలు బోగీలు ఏర్పాటు చేసేలా చూడాలి. కవర్లతో మామిడికి నాణ్యత, మంచి ధర వచ్చింది. జామ, దానిమ్మ తదితర పండ్ల తోటలకూ దీన్ని అమలు చేయాలి’ అని పేర్కొన్నారు. సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో సనాతన ధర్మంపై జరిగే దాడులను సహించేది లేదు

మొదటి పేజి తరువాయి

‘విజయ సంకల్ప్‘ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపడం లేదని, ఆలయాల భూములు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎందరో పోరాడారని అన్నారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు చూస్తోందని అన్నారు. బలహీనవర్గాలకు న్యాయం జరగలేదని, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత విధిస్తోందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదని అన్నారు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్‌ఆర్ ట్యాక్స్ చెల్లించవలసి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తోందని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,400 కోట్లకు పైగా కేటాయించామని, మూడు హైస్పీడ్ రైల్ రైళ్లను ఇచ్చామని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోందని అన్నారు. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.

### బడ్జెట్‌లో లోపాలు చెప్పగలరా?
## రాహుల్‌గాంధీకి నిర్మలా సీతారామన్ సవాల్

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సవాల్ విసిరారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సీతారామన్ మాట్లాడుతూ.. ఆయన చేసిన వ్యాఖ్యలకు ఎటువంటి ఆధారం లేదని అన్నారు. బడ్జెట్‌లో లోపాలు ఉన్నాయని చేస్తున్న ఆరోపణలను నిరూపించే అంశాలను కాంగ్రెస్ నేత తన ముందు నిలబడి చెప్పగలరా?అని సవాల్ చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు తగిన ఆధారాలు చూపించాలన్నారు. తమ ప్రభుత్వం యువత నైపుణ్యం, వ్యవస్థాపకత, కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై బడ్జెట్ లో ప్రధానంగా దృష్టి సారించిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశంలో అభివృద్ధి చెందుతున్న కార్మిక మార్కెట్ అవసరాలను తీర్చడానికి వ్యవసాయం, గ్రామీణ ఉపాధి, యువతకు ఉపాధి శిక్షణ కేంద్రాలు వంటి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని.. దేశం ఎదుర్కొంటున్న నిజమైన సంక్షోభాలపై దృష్టి సారించలేకపోయిందని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు లేవని, తయారీ రంగం పతనమవుతోందని ఆరోపించారు. పెట్టుబడిదారులు పెట్టుబడులను ఉపసంహరించు కుంటున్నారన్నారు. రైతుల ఇబ్బందులు, ప్రపంచ దేశాల నుంచి తగులుతున్న ఎదురు దెబ్బలు వంటి అంశాలను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

## బీసీ జేఏసీ నాయకుల ముందస్తు అరెస్ట్.




మిర్యాలగూడ ఫిబ్రవరి 4 (లోకల్ గైడ్ తెలంగాణ )ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల రాక సందర్భంగా ముందస్తుగా బీసీ జేఏసీ నాయకులను ఉదయం అదుపులోకి తీసుకొని మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు ఈ సందర్భంగా బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడమే సవాలుగా మారిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అని అన్నారు ఆక్రమ ముందస్తు అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఆరెస్ట్ అయినా వారిలో, బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, చిత్రం ఉమా ఉన్నారు.

## వాగ్దానాలు అమలులో కాంగ్రెస్ విఫలం జూలకంటి.

అక్రమ అరెస్టులను ఖండించాలి.సిద్ధార్థ.



మిర్యాలగూడ ఫిబ్రవరి 4 (లోకల్ గైడ్ తెలంగాణ ) కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వగ్దానాలు అమలు చేయడం పూర్తిగా విఫలమైంది సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. బుధవారం నాడు స్థానిక 17వ వార్డులు సిపిఎం, టిఆర్ఎస్ లో ఎన్నికల కార్యాలయా ని ఆయనతోపాటు బి ఆర్ఎస్ నాయకులు సిద్ధార్థ ప్రారంభించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరించిందని వారి అవసరాలను తీర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ తో సిపిఎం కలిసి ఎన్నికలలో నిలబడిందని ప్రజలు కాంగ్రెస్ వ్యతిరేకంగా ఓట్లు వేయ ఉన్నట్లు వారు తెలిపారు. 17వ వార్డు నుండి పోటీ చేస్తున్న మ దు లత పోరాటాలు కుటుంబం నుంచి వచ్చిందని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత మల్లు స్వరాజ్యం వెంకట నరసింహారెడ్డి కుటుంబానికి చెందిన వ్యక్తిని తెలిపారు. ఆ కుటుంబానికి పోరాటాలు కో త్త కాదని ఎన్నికల్లో వారిని గెలిపిస్తే వార్డు సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని తెలిపారు. బి ఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమ పార్టీకి చెందిన వారిని సీఎం వస్తున్నాడు నెపంతో అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని దీనికిచెల్లించాల్సి వస్తుంది హెచ్చరించారు. సిపిఎం, బి ఆర్ఎస్ కలిసి ఎన్నికలు పోటి చేయటాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని వారు తెలిపారు. ఆకట్టుకున్న ప్రదర్శన కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం అనంతరం సిపిఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున వార్డులో ప్రదర్శన నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం. వార్డులో ఇప్పటికి గెలిచే వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమాల్లో సిపిఎం నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి జగదీశ్ చంద్ర మంగారెడ్డి వరలక్ష్మి రమేష్ వంశీ రెడ్డి పాల్గొన్నారు. బి ఆర్ఎస్ కు చెందిన నాయకులు శ్రవణ్ రెడ్డి లింగారెడ్డి నారాయణరెడ్డి సత్యనారాయణ వాసు సురేష్ లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.

తిరుమలగిరి అశోక్ ముందస్తు అరెస్ట్



మిర్యాలగూడ ఫిబ్రవరి 4 (లోకల్ గైడ్ తెలంగాణ)నేడు మిర్యాలగూడలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తుగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ని అరెస్ట్ చేసిన మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల అణిచివేత దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుంది అన్ని రంగాలలో తమ వర్గానికి చెందిన వారికి పెద్దపీట వేస్తూ బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని అసమర్థత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ మాటని తుంగలో తొక్కి అగ్రవర్ణ పాలన కొనసాగిస్తూ బీసీలను అడుగడుగునా అణచివేస్తున్నారు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో పూర్తిగా రేవంత్ రెడ్డి విఫలం చెందారని ఆయన అన్నారు ఇలా అక్రమ అరెస్టులు చేసి ఎన్ని రోజులు పాలన కొనసాగిస్తారు చూస్తాం అని ఆయన హెచ్చరించారు.

## మున్సిపాలిటీ లోని 21 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శివరాత్రి స్వామి గెలుపుకై ఇంటింటి ఎన్నికల ప్రచారం

ఎన్నికల ఇంచార్జ్ నన్నపు నేని నరేందర్, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(లోకల్ గైడ్ న్యూస్):ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి అంటూ జిమ్మిక్కులు చేస్తుంది అన్నారు.రెండు సంవత్సరాలుగా మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యే,అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదు ఈరోజు



మున్సిపాలిటీలో మరోసారి మోసం చేయడానికి కొత్త కొత్త హామీలతో ఓట్లు అడుగుతున్నారు..అవినీతి, అరాచక కాంగ్రెస్ పార్టీని ఈ మున్సిపాలిటీ ఎన్నికలలో ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు..మనం చేసిన అభివృద్ధిని మున్సిపల్ ఎన్నికలు ప్రజల ముందు పెట్టాలి తద్వారా నర్సంపేట మున్సిపల్ గడ్డపై బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగురవేయాలని కోరుతున్నాం అన్నారు..21 వ వార్డు అభ్యర్థి శివరాత్రి స్వామి ని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా వార్డు ప్రజలను కోరారు..ఈ కార్యక్రమంలో వార్డు ఎన్నికల ఇంచార్జ్, బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు, మైనార్టీ విభాగం అధ్యక్షులు, 21 వార్డు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## నర్సంపేట మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ప్రచారం

బీజేపీ 3వార్డు అభ్యర్థి జుర్రు రాజు యాదవ్



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(లోకల్ గైడ్ న్యూస్):మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ 3వార్డు అభ్యర్థి జుర్రు రాజు యాదవ్ ప్రచారానికి ముందుగా హనుమాన్ గుడిలో కొబ్బరికాయ కొట్టి మొదలుపెట్టిన ప్రచారం...నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులను చూపుతూ జోరుగా ముందుకు సాగుతున్న ప్రచారం ఎప్పుడు మన ఊరి మంచి పనుల కోసం అభివృద్ధి చేయడం నా లక్ష్యంగా నర్సంపేట మున్సిపాలిటీలో ఉన్న 30 వార్డులు లో నెంబర్ వన్ గా మూడో వార్డు అభివృద్ధి చెందాలని నా కల మీరు నన్ను గెలిపిస్తే మన వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా...కమలం పువ్వు గుర్తుకే మన ఓటు అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువును లూటీ చేయడానికి సిద్ధమైన ప్రైవేటు వ్యక్తులు

గిరిజన మత్స్య కుటుంబాలు రోడ్డున పడకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 4 : కారేపల్లి మండల తహాశీల్దార్ కార్యాలయం నందు గిరిజన మత్స్య సహకార సంఘం ఇరు వర్గాలతో సమావేశం నిర్వహించారు. తుమ్మల కుంట సంఘం కుంటల విస్తీర్ణం 47.5 ఉన్నది కానీ కొంతమంది వ్యక్తులు సంఘం ఏర్పాటు చేసుకొని సుమారుగా 14 సంవత్సరాలుగా జీవనం కొనసాగిస్తున్నారని, మాకు ఆ సంఘం ఆశ్చర్యం సింకంలో మాకు పట్టా భూములు ఉన్నాయని, దౌర్జన్యం చేస్తూ 2023 నుండి 2024 వరకు ఆ చెరువులో పెట్టుబడి లక్షల కొద్ది పెట్టి వ్యాపారం చేయలేక పోతున్నారని, ఆ చెరువును నమ్ముకొని సంఘ సభ్యులు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులు జోక్యం చేసుకొని కొంత మందితో కలిసి చెరువును లూటీ చేయడానికి సిద్ధమయ్యారని, సహకార సంఘం సభ్యులు నేడు రోడ్డున పడిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల చదువు ఒకవైపు, సంఘ సభ్యులు ఆరోగ్యం మరోవైపు ఎటు తోచని అయోమయ పరిస్థితిలో సంఘ సభ్యులు ఉన్నారని, చెరువు సమస్యను తక్షణ పరిష్కరించి సంఘ సభ్యులకు న్యాయం చేయాలని గిరిజన సహకార సంఘం సభ్యులకు న్యాయం చేయాలని తహాశీల్దార్, ఎండీ లకు సభ్యులు తమ బాధను తెలిపారు. ఇకనైనా అధికారులు చొరవ చూపి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య సాములు, బానోతు లక్ష్మణ్, గూగుల్ మీరు, బాలాజీ. కిషన్, రాంబాబు, రాందాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ధర్మం కోసం బీజేపీ కి ఓటు వేయండి

వారసత్వ రాజకీయాలకు ముగింపు పలుకుదాం

అన్ని వర్గాల అభివృద్ధి ఒక బీజేపీ తోనే సాధ్యం

15 వ వార్డ్ బీజేపీ అభ్యర్థిని గెలిపించండి" వార్డ్ అభివృద్ధికి సహకరించండి

ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ అభియాన్ ప్రముక్" వార్డ్ ఇంచార్జ్



లోకల్ గైడ్ షాద్ నగర్:మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపర్చిన అభ్యర్థి పి రాజేశ్వరి వార్డ్ 15 లో బీజేపీ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన బీజేపీ షాద్ నగర్ మున్సిపాలిటీ బీజేపీ ఎస్సీ అభియాన్ ప్రముక్ మరియు వార్డ్ ఇంచార్జ్ ఎంకనోళ్ల వెంకటేష్ ఎంకనోళ్ల వెంకటేష్ " ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం,,షాద్ నగర్ మున్సిపాలిటీ ప్రగతి కోసం బీజేపీ పార్టీ అభ్యర్థి పి రాజేశ్వరి నీ గెలిపించాలని వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాలని,అన్ని వర్గాల అభివృద్ధి ఒక బీజేపీ తోనే సాధ్యం అని తెలిపారు.మహిళలకు పెద్ద పీట వేస్తున్న బీజేపీ మహిళలకు 33/ శాతం రిజర్వేషన్లు కల్పించిందని,ఈ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని రాజకీయంగా వారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు15 వర్డ్ లో గతంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని బీజేపీ పార్టీ అభ్యర్థి పి రాజేశ్వరి నీ గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు.

## ఇది కాంగ్రెస్ పార్టీకీ జరిగిన అవమానం

- గద్వాలలో రాజకీయ వ్యభిచారం నడుస్తుంది.
- డీసీసీ పై అధిష్టానంకు ఫిర్యాదు చేస్తా.
- జడ్పీ మాజీ ఛైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సరిత.



గద్వాల, లోకల్ గైడ్ :గద్వాల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీఫారంలపై జరిగిన మోసం విషయంలో డిసిసి ప్రవర్తించిన తీరు వల్ల కాంగ్రెస్ పార్టీకి అవమానం జరిగిందని జడ్పీ మాజీ చైర్పర్సన్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సరిత ఆరోపించారు. బుధవారం ఆమె ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇక్కడ రాజకీయ వ్యభిచారం నడుస్తుందని ఆరోపించారు. నేను పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పనిచేస్తున్నానని, నాకు పార్టీపై పూర్తి నమ్మకం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయాలు ఒకలా ఉంటే గద్వాలలో మాత్రం ఇంకోలా ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి వాకిటి శ్రీహరి, ఏ సి సి కార్యదర్శి సంపత్ కుమార్ కలిసి ఇద్దరికీ బీఫార్మ్ లు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. ఇక్కడి నాయకులు వారి నిర్ణయాన్ని తుంగలో తొక్కి అక్రమంగా బీఫారములు ఇచ్చారని ఆరోపించారు. చివరకు 7 బి ఫారం లు ఇస్తామని ఇచ్చి ఆ 7బీ ఫాం లు చెల్లవంటు న్నారని మండిపడ్డారు. అధిష్టానం మాకు ఇచ్చిన ఏడు బి ఫారం లు మాత్రమే చెల్లుతాయని చెప్పారు. తనమై నమ్మకం ఉంచిన నిజమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కుంటామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తాను కష్ట కాలంలో పనిచేశానని, ముందే చెప్పినా వారికే మద్దతు ఇచ్చేవాళ్ళం అన్నారు. ఇలా పార్టీ నిర్ణయాన్ని దిక్కరించి మోసం చేయడం ఎక్కడ జరగలేదని గద్వాలలోనే జరిగిందన్నారు. ఇక్కడ నాయకులు బీసీ బిడ్డను అనగదొక్కాలని చూస్తున్నారని, వారికి రాబోయే కాలంలో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. మా వాళ్ళు ఇండిపెండెంట్ అయినా బరిలో ఇంటారని, వారికీ నేను మద్దత్తు ఉంటా అన్నారు. గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీనో తేల్చుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఇది ప్రజలకు తెలుసు అన్నారు. సొంత లాభాలా కోసం కాంగ్రెస్ అని చెప్పుకునే వలస వాదులకు ప్రజలు బుద్ది చెబుతారన్నారు. ప్రజలు ఓటసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, న్యాయం పక్షాన నిలబడాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇసాక్ నామినేషన్ ఎందుకు వెనక్కి తీసుకున్నారో ఆయన పై ఎంత వత్తిడి తెచ్చారో తెలుస్తుందన్నారు. నడిగడ్డలో పేదలకు మేలు జరగాలంటే మార్పు రావాలన్నారు.

## ఎదులాపురం మున్సిపాలిటీ మంత్రి పొంగులేటి ప్రచారం



(ఖమ్మం: లోకల్ గైడ్)మంచి ఉన్నంత కాలమే మర్యాద.. లేదంటే యుద్ధమే!శక్తి ఇచ్చారు.. అభివృద్ధి చేసి చూపిస్తా!ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్గా తీర్చిదిద్దుతాం : మంత్రి పొంగులేటి "రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది.. మీ శ్రీనన్న మంత్రిగా కీలక స్థానంలో ఉన్నాడు. మీ దీవెనలతో ఏదంటే అది చేయగలిగే శక్తి నాకు వచ్చింది.. ఇక అభివృద్ధి చేసి చూపిస్తా" అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 28, 29, 30 వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు.రాష్ట్ర ప్రజలు పదేళ్ల 'రావణాసుర' పాలనను అంతం చేసి, ప్రజా పరిపాలనను తెచ్చుకున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. "మంచి ఉన్నంత కాలమే మర్యాద ఉంటుంది.. అది లేనప్పుడు యుద్ధం చేయాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, పేదల ఇళ్ల కంటే దొరల ఇళ్లకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. కనీసం హాస్టల్ విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టలేని వారు నేడు కబుర్లు చెబుతున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని కోరారు. పేదరికమే ప్రామాణికం.. సొంతింటి కల నెరవేర్చే విషయంలో రాజకీయాలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. "మీరు ఏ పార్టీకి ఓటు వేశారనేది నాకు అనవసరం. మీరు అర్హులైన పేదవాళ్లయితే చాలు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం" అని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని, వచ్చే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తామని వెల్లడించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు వంటి వాటితో నేడు ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక మేటి (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ సమస్యలన్నీ తీరుస్తాను. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాను" అని భరోసా ఇచ్చారు. మాటలు చెప్పే వారిని కాకుండా, పని చేసే వారిని గుర్తించాలని ప్రజలను కోరారు.ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల బిక్షం (10వ వార్డు), పేరం వెంకటలక్ష్మి (11వ వార్డు), నూకల రామ్మోహన్ రెడ్డి (28వ వార్డు), వెంపటి ఉమ (29వ వార్డు), కొట్టం శిరీష (30వ వార్డు)లను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా నందు నామాజీ



నారాయణపేట ఫిబ్రవరి 4 (లోకల్ గైడ్ తెలంగాణ ) తనను 22వ వార్డు నుంచి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బిజెపి అభ్యర్థి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. హామీలు ఎగ్గొట్టి మాట తప్పి న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని ఆపార్టీని నమ్మొద్దని అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారనారాయణపేట వార్డులో ఆయన ఇంటింటి ప్రచారంనిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలు పొందాలని కాంగ్రెస్ నాయ కులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ అధికారంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావ చ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించలేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడంతోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ధ్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తులకు బుద్ధి చెప్పాలని కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థి కృష్ణ నీ ఆదరించా లని గెలిపించాలని కోరారు.

## ఆదరించండి అండగా ఉంటా బిజెపి విశాలాక్షి వెంకట్రా ములు



నారాయణపేట ఫిబ్రవరి 4 (లోకల్ గైడ్ తెలంగాణ ) ఆదరించి గెలిపిస్తే అండగా ఉంటానని నారాయణపేట మున్సిపల్ 10 వ వార్డు బిజెపి అభ్యర్థి సిద్ది విశాలాక్షి వెంకట్రాములు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బుధవారం వార్డులో ఆమె బిజెపి నాయకులు వెంకట్రాములు,అనంతరెడ్డి, శ్రీపాద్ లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు .మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ గెలు పొందాలని కాంగ్రెస్ నాయ కులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరా రు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావ చ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడంతోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు

## రాజీవ్ నగర్, వెంకటాద్రి కాలనీలలో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం

-మిర్యాల ప్రీతం సేవలకు కృతజ్ఞతలు తెలిపిన..కాలనీ వాసులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ వెంకటాద్రి కాలనీలలో దోమల సమస్య తీవ్రంగా మారిన నేపథ్యంలో ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని మిర్యాల ప్రీతం తమ స్వంత ఖర్చులతో దోమల నివారణ ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కాలంలో దోమల కారణంగా వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్న పరిస్థితుల్లో, ఎలాంటి అధికారిక హోదా లేకుండానే ప్రజా ప్రయోజనాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కాలనీవాసులు పేర్కొన్నారు. ఫాగింగ్ కార్యక్రమం వల్ల కాలనీలలో దోమల తీవ్రత గణనీయంగా తగ్గిందని, ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగిందని స్థానికులు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి, స్వార్థం లేకుండా ముందుకు వచ్చి సేవా దృక్పథంతో పనిచేయడం వల్ల మిర్యాల ప్రీతం పట్ల కాలనీవాసులలో విశేషమైన ఆదరణ వ్యక్తమవుతోంది. ఇటువంటి ప్రజాప్రయోజన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలని, స్థానికంగా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడేందుకు ఇవి దోహద పడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫాగింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మిర్యాల ప్రీతం గారికి రాజీవ్ నగర్ మరియు వెంకటాద్రి కాలనీల ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదియా, కృష్ణ, కాశీ గారు, చిరంజీవి, నాని, సాయి కుమార్, క్రాంతి, విమల చింటూ, త్రిలోచన, గణేష్, సాయి పవన్, రాజు, బోస్, రాకేష్, రూపేష్, తిరుపతి, సాయి, సన్నీ, తదితరులు పాల్గొన్నారు

## వృద్ధ మహిళ హత్య కేసును 24 గంటలలో ఛేదించిన పోలీసులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పరిధిలోని దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వృద్ధ మహిళ హత్య కేసును కేవలం 24 గంటలలోనే ఛేదించినట్లు మేడ్చల్ డివిజన్ ఏసీపీ సీ.హెచ్.శంకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి క్రైమ్ నెంబర్:108/2026 యు/ఎస్ 103, 305 బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. దుండిగల్ మండలం చర్చి గాగిలాపూర్ గ్రామానికి చెందిన చిన్నబత్తిని సుశీలమ్మ (85) అనే వృద్ధ మహిళ ఒంటరిగా నివాసం ఉంటుందని చెప్పారు. గతంలో నిందితురాలు పి.కవిత (36) అదే గ్రామానికి చెందిన వ్యక్తి కాగా, మృతురాలి వద్ద సుమారు 15 రోజుల పాటు మేస్త్రీ పనులు చేసినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో 2026 ఫిబ్రవరి 2వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో సుశీలమ్మ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో కవిత సుత్తెతో తలపై మోది హత్య చేసినట్లు ఏసీపీ తెలిపారు. అనంతరం మృతురాలి వద్ద ఉన్న బంగారు చెవి కమ్మలు, చేతి వేలి ఉంగరాన్ని దొంగిలించి పరారైనట్లు వివరించారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ సహాయంతో నిందితురాలిని గుర్తించి ఈ నెల 3వ తేదీ రాత్రి 9:30 గంటలకు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితురాలి వద్ద నుంచి ఒక జత బంగారు చెవి కమ్మలు, ఒక బంగారు ఉంగరాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ కేసును దుండిగల్ పోలీస్, సీసీఎస్, ఎస్ఓటీ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సమిష్టిగా దర్యాప్తు చేసి ఛేదించారని చెప్పారు. దర్యాప్తులో కీలకంగా మారిన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసిన చర్చి గాగిలాపూర్కు చెందిన శ్రీకర్ రెడ్డిని త్వరలో సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తు మేడ్చల్ డివిజన్ ఏసీపీ సీ.హెచ్.శంకర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగింది. ఈ దర్యాప్తులో సీసీఎస్ ఏసీపీ వై. నాగేశ్వరరావు, పీ.సతీష్ (దుండిగల్ ఇన్స్పెక్టర్), ఎం. బాలరెడ్డి (దుండిగల్ డీఐ), పీ. దాలి నాయుడు (మేడ్చల్ సీసీఎస్ఎస్ఐ), టి.శంకర్ (మేడ్చల్ సీసీఎస్ఎస్ఐ), డీఎన్ ఈశ్వర్ (దుండిగల్ ఎస్ఐ)తో పాటు ఇతర క్రైమ్ సిబ్బంది కీలక పాత్ర పోషించారని ఏసీపీ తెలిపారు.

## ఇంటింటి ప్రచారం చేసిన బిజెపి అభ్యర్థి లక్ష్మీ



నారాయణపేట ఫిబ్రవరి 4(లోకల్ గైడ్ తెలంగాణ ):నారాయణపేట మున్సిపాలిటీ 15 వ వార్డులో బుధవారం బిజెపి అభ్యర్థి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదరించి కౌన్సిలర్ గా గెలిపించాలని 1 మహిళలకు బొట్టు పెట్టి కోరారు. ప్రజలు ఆదరించి కౌన్సిలర్ గా గెలిపి స్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.తనను గెలిపిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని ప్రజల సమస్యలు పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు.

## అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా బిజెపి అభ్యర్థి విజయలక్ష్మి వెంకటయ్య



నారాయణపేట ఫిబ్రవరి 4 (లోకల్ గైడ్ తెలంగాణ ) ఆదరించి గెలిపిస్తే అందుబాటులో ఉంటానని నారాయణపేట మున్సిపల్ 8 వార్డు బిజెపి అభ్యర్థి విజయలక్ష్మి వెంకటయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.వార్డులోనే ఉంటానని ప్రజల సాధక బాధలు తెలుసని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళు కావచ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు

## మోసం చేసిన వారినీ ఓడించి బుద్ధి చెప్పండి 17 వార్డు బిజెపి అభ్యర్థి కల్పన రఘు రామయ్య



నారాయణపేట ఫిబ్రవరి 4(లోకల్ గైడ్ తెలంగాణ ) మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిచి ప్రజలను మోసం చేసిన పార్టీని ఓడించి బిజెపి నీ గెలిపించి తగిన బుద్ధి చెప్పాలని 17వ వార్డు బిజెపి అభ్యర్థి కల్పన రఘు రామయ్య ప్రజలను కోరారు.బుధవారం వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతు హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావ చ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించారు. కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నారని అన్నా రు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండు న్నర ఏళ్లలో నారాయణపేట పట్టణంలో ఒక్క అభివృద్ధి పని చూపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్ట ణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ద్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తు లకు బుద్ధి చెప్పాలని కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి నీ గెలిపించాలని కోరారు

## రైతులకి వ్యవసాయమే జీవనాధారం పథకాల మీద అవగహన అవసరం చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ లక్ష్మీపతి



నారాయణపేట ఫిబ్రవరి 4:(లోకల్ గైడ్ తెలంగాణ )రైతులకు వ్యవసాయమే జీవ నాధారం అని జిల్లా న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీసెస్నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ అన్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీస్ ఆధ్వ ర్యంలో బుధవారం ఉట్కూర్ తిప్రేస్పల్లి గ్రామము లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ , అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. సురేష్ హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులకు ప్రోత్సాహకాలు, ప్రభుత్వ విధానాల గురించి వివరిం చారు, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి. ఇది మన ఆరోగ్యానికే కాదు, భూమికి కూడా మంచిది. న్యాయ వ్యవస్థలో రాజ్యాం గం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయం గా పొందుతారని తెలిపారు. డ్రగ్స్ వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విక్రయాలు, సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. పర్యావరణన్నీ కాపాడుతూ – సురక్షితమైన భవిష్యత్తును నిర్మించలి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయము పొందా వోచ్చు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించా రు. విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకో వాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి, బాలకార్మిక వ్యవస్థ రూపుమాపాలి, 18 సంవత్సరాలు కాకముందే పెళ్లిళ్లు చేయరాదన్నారు. బాల్యవివాహాలకు పూర్తిగా అలాగే పర్యావరణన్నీ కాపాడుతూ – సురక్షితమైన భవిష్యత్తును నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు పంచాయతి సెక్రటరీ లక్ష్మి, ఏ ఈ ఓ ప్రశాంతి పారా లీగల్ వాలంటరీస్, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగేందర్



ఖమ్మం లోకల్ గైడ్ ఈరోజు పుట్టినరోజు వేడుకని పురస్కరించుకుని పువ్వాడ ఉదయ్ నగర్ శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ పువ్వాడ ఉదయ్ నగర్ సిద్ధిక్ ప్రత్యేకంగా ప్రత్యేక పూజలు చేయించారు రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ గారు, పాల్గొన్న ముఖ్య నాయకులు

### గాంధీ నగర్ కాలనీ నుండి టిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మరియు 50 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే,

, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కండువకప్పి ఆహ్వానం



సత్తుపల్లి:లోకల్ గైడ్: సత్తుపల్లి మున్సిపాలిటీలోని 14 వ వార్డ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పింగిలి సామెలు గారి గెలుపు కోసం మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇంటి, ఇంటి కీ వెళ్లి గాంధీ నగర్ కాలనీ లో ప్రచారం చేసిన, డాక్టర్ మట్టా దంపతులు..పార్టీ మాజీ కౌన్సిలర్ తడికమళ్ళ వరలక్ష్మి గారు టిఆర్ఎస్ పార్టీ కీ రాజీనామా చేసి 50 కుటుంబాలతో కాంగ్రెస్ పార్టీ లోకి చేరటం జరిగింది... వారికి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన.,రాగమయి దయానంద్ ఐ కృష్ణ.వీర్ల కళ్యాణ్, ఐ శ్రీను, జొన్నలగడ్డ రమేష్, జీవన్ కుమార్,జీవన్ కుమార్, రహ్మతుల్లా, బాలకృష్ణ, మడికే ప్రసాద్,చిల్లపల్లి బాలకృష్ణ, కంచపూడి రమేష్ మరియు గాంధీనగర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు... సత్తుపల్లి మున్సిపాలిటీలో ని 23 వార్డు లు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ప్రజలు ఆసిస్సులు తో గెలుస్తున్నారు అని తెలిపారు...... మన రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి బట్టి , రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపాలిటీ, కల్లూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపిన.,డాక్టర్ మట్టా దంపతులు

# రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలి

### ఆర్ అండ్ బీ, పోలీసు అధికారులు సమన్వయంతో ప్రమాదాలను అరికట్టాలి.

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నారాయణపేట ఫిబ్రవరి 4:(లోకల్ గైడ్ తెలంగాణ )నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవస రమైన అన్ని జాగ్రత్త చర్యల ను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ( ప్రమాదకర ప్రదేశాలు) లో ఇకపై ప్రమా దాలు జరగకుండా రోడ్ సేఫ్టీ ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ నారాయణపేట నియోజక వర్గ పరిధిలోని ప్రమాదకర ప్రదేశాల్లో అర్ అండ్ బీ అధికారులు, మక్తల్ నియోజకవర్గంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన కార్యాచరణ ప్రణాళిక లు రూపొందించుకొని నెల రోజులలో ఆయా బ్లాక్ స్పాట్ లలో ప్రమాద నివారణనే లక్ష్యంగా సాగాలన్నారు. సమావేశంలో ఆర్ అండ్ బీ అధికారులు పోలీసు శాఖతో కలిసి జిల్లాలోని బ్లాక్ స్పాట్ ల వద్ద ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను జిల్లా కలెక్టర్,ఎస్పీలకు చూపించారు. పోలీసు, మున్సిపల్ శాఖల అధికా రులు సూచించిన ప్రమాద నియంత్రికలను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అలాగే పోలీసు శాఖ తరపున డీఎస్పీ నల్లపు లింగయ్య కూడా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో గడచిన మూడేళ్లలో (2023 నుంచి 2025 వరకు) జిల్లాలో గుర్తించిన 10 బ్లాక్ స్పాట్ ( నారాయణపేట , మక్తల్, మరికల్ లో )మొత్తం 101 రోడ్డు ప్రమాదాలు జరిగా యని, ఆయా ప్రమాదాలలో 64 మంది ప్రాణాలు కోల్పో వడం జరిగిందని కలెక్టర్, ఎస్పీకి వెల్లడించారు. ఇకపై నారాయణపేట పట్టణం, మక్తల్, మరికల్ పట్టణాలతో పాటు ఆయా సర్కిల్ లలో రోడ్డు ప్రమాదాలను అరిక ట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలు, ప్రమాద నియంత్రికల ఏర్పాటు కు ఆర్ అండ్ బీ, ఎన్. హెచ్ అధికారుల సహకారం తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. కోస్గి, మద్దూరు పట్టణాలలో బ్లాక్ స్పాట్స్ ఏమీ లేవని, కానీ సర్కిల్ పరిధిలో కొన్ని ఉన్నాయని అక్కడ కూడా ప్రమాద నివారణకు అవసరమైన అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లా డుతూ ఆర్ అండ్ బీ, పోలీసు శాఖలు చూపించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అభినందిస్తూ అందుకు అనుగుణంగా ప్రమాదాల నివారణకు సమన్వయంతో కలిసి పనిచేయాలని, బ్లాక్ స్పాట్ లే కాకుండా ఇతర పట్టణ, సర్కిల్ ప్రాంతాలలో కూడా చిన్న చిన్న ప్రమాద నియంత్రికలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గుర్తించిన 10 బ్లాక్ స్పాట్ లకుగాను మక్తల్ , మరికల్ జాతీయ రహదారి పై ఎన్. హెచ్ అధికారులు, నారాయణ పేట పట్టణ బ్లాక్ స్పాట్ లలో ఆర్ అండ్ బీ అధికారులు నెల లోపు ఆయా ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్లు, రంబల్స్ స్ట్రిప్స్, బొల్లార్స్, కాషన్ బోర్డ్స్, బ్లింకర్స్, జీబ్రా క్రాసింగ్, సిగ్నల్ లైట్స్, హైమాస్ట్ లైట్ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వీటితో పాటు జిల్లాలోని రోడ్డు మార్గంలో ఇరువైపులా ఉన్న పాఠశాలల వద్ద భారీకేడ్లు ఏర్పాటు చేసుకునే విధంగా ఆయా పాఠశాలల యాజ మాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలని డిఇఓ గోవింద రాజులు కు ఆమె సూచిం చారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులను గోల్డెన్ అవర్ లో ఆస్పత్రులకు తరలించేందుకు అంబులెన్స్ ల ను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ ను ఆదేశించారు. ఇకపై జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అందరం కలసి కట్టుగా పనిచేద్దామని రోడ్ సేఫ్టీ మీటింగ్ లో తీర్మానిం చారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రియాజ్ హూల్ హక్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటరమణ, ఆర్టీవో మేఘా గాంధీ, ఆర్టీవో నెంబర్ పోషల్ రాజేష్, డిపో మేనేజర్ లావణ్య, ఎన్ హెచ్ అధికారి, ఆర్ అండ్ బి డీ.ఈ. తది తరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## అభివృద్ధి కోసం బిజెపి నీ గెలిపించండి బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ



నారాయణపేట ఫిబ్రవరి 4 (లోకల్ గైడ్ తెలంగాణ ):అభివృద్ధి కోసం నారాయణపేట మున్సిపాలిటీలో బీజేపీని గెలిపించాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పూటకో పార్టీ మారే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి మాటలు నమ్మొద్దని అన్నారు. హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు. నారాయణపేట మున్సిపా లిటీలోనీ 9 వ వార్డు బిజెపి అభ్యర్థి బి.కృష్ణ తరపున ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తు న్నారని వారి మాయ మాట లు నమ్మొద్దని కోరారు. కాంగ్రె స్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించా రు.కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ద్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తు లకు బుద్ధి చెప్పాలని కోరా రు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థి కృష్ణ నీ ఆదరించా లని గెలిపించాలని కోరారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు శిక్షణ దరఖాస్తుకు 22 గడువు

నారాయణపేట ఫిబ్రవరి 4:(లోకల్ గైడ్ తెలంగాణ )ఎస్సీ స్టడీ సర్కిల్, మహబూ బ్ నగర్ జిల్లా బ్రాంచ్ లో 5 నెలల ఫౌండేషన్ కోర్సు గ్రూప్-1,2,3, 4 తో పాటుగా బ్యాంకింగ్, ఆర్ ఆర్ బి,ఎస్ ఎస్ సి పోటీ పరీక్షల కోచింగ్ కు గాను దరఖాస్తు గడువును ఈ నెల 22 వరకు పొడిగించి నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఖలీల్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లా లో గల గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ అభ్య ర్థులు దీనికి అర్హులని తెలి పారు. అభ్యర్థులుudycircle.co.in" వెబ్సైటు నందు దరఖాస్తు చేసుకోవా లని కోరారు. దరఖాస్తు చేసు కొన్న అభ్యర్థులకు మార్చి 1 న, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. శిక్షణ కు ఎంపికైన వారికి 5 నెలలు ఉచిత శిక్షణ తో పాటుగా, హాస్టల్ వసతి. భోజన వసతి, స్టడీ మెటీరీయల్ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకుtsstudycircle.co.in నందు నోటిఫికేషన్ చూడగలరని, ఇతర వివరాలకు 8977340006 నెంబరు ను సంప్రదించాలని తెలిపారు.

## భర్త కోసం భార్య ప్రచారం ఉందమ్మా బొట్టుపెడతా...మా ఆయనను గెలిపించండి

బిజెపి అభ్యర్థి భార్య మంజుల



నారాయణపేట ఫిబ్రవరి 4(లోకల్ గైడ్ తెలంగాణ ):నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో నీ 7 వార్డులో బిజెపి అభ్యర్థి డి.మల్లేష్ గెలుపు కోసం ఆయన భార్య మంజుల ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.ఉందమ్మా బొట్టు పెడతా మా ఆయనను ఆదరించి కౌన్సిలర్ గా గెలిపించాలని మహిళలకు బొట్టు పెట్టి విజ్ఞప్తి చేస్తు న్నారు.. ప్రజలు ఆదరించి కౌన్సిలర్ గా గెలిపి స్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. గెలిపిస్తే అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తామ ని ప్రజల సమస్యలు పరిష్కరి స్తానని హామీ ఇస్తున్నారు.

## అర్హత లేని వైద్యులు స్కానిం గ్ చేస్తే చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నారాయణపేట ఫిబ్రవరి 4:(లోకల్ గైడ్ తెలంగాణ ):జిల్లాలో అర్హత లేని వైద్యులు స్కానింగ్ చేస్తే పిసిపి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన జిల్లాస్థాయి బహుళ సభ్య అప్రా ప్రియేట్ అథారిటీ కమిటీ సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమీక్ష సమా వేశంలో జిల్లా కలెక్టర్ మాట్లా డుతూజిల్లాలో ప్రతీ స్కానింగ్ సెంటర్ ను సందర్శించి అన్నీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీ లించాలని జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ కు సూచిం చారు. అర్హత లేని డాక్టర్స్ స్కానింగ్ చేయరాదని, ఒకవేళ చేస్తే జైలు శిక్ష తప్ప దని ఆమె హెచ్చరించారు. జిల్లాలో తక్కువ జెండర్ రేషియో( నిష్పత్తి) ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి (0-6 ఇయర్స్ ) జెండర్ రేషియో పెంచాలని సూచించారు. మూడేళ్ల క్రితం ఎక్కువ ఉన్న రేషియో ఈ ఏడాది తక్కువ కావడంపై కలెక్టర్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తు, కారణాలను విశ్లే షించాలని, గర్భిణి లు రెండోసారి స్కానింగ్ తర్వాత మళ్ళీ స్కానింగ్ కు రాక పోతే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. అంతకు ముందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ (0-6 ) జెండర్ రేషియో గురిం చి మండలాల వారీగా వివ రించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులను తరచూ తనిఖీ చేసి రికార్డులను పరి శీలిస్తానని కలెక్టర్ కు తెలి పారు. ఈ సమీక్ష సమావే శంలో జిల్లా ఎస్పీ డా.వినీత్ కుమార్ గత మూడు సంవ త్సరాలుగా జెండర్ రేషియో ఎలా ఉందని ప్రశ్నించారు. 2024-25(955/1000) సంవత్సరంతో పోలిస్తే జెండర్ రేషియో 2025-2026 (927/1000)సంవత్సరంలో తగ్గిందని, అందువలన జిల్లాలో ఎక్కువగా అబార్షన్స్ జరిగే హాస్పిటల్స్ మీద ప్రత్యే క నిఘా పెట్టి పరిశీలించాలని సూచించారు. మరీ ముఖ్యం గా ఇద్దరు ఆడపిల్లలు ఉన్న గర్భిణీల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. కార్య క్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి స్కానింగ్ సెంటర్ లో ప్రతినెలా 10 ఫామ్ ఎఫ్ లను ఆడిట్ చేస్తున్నామని అందులో ప్రతిదీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని ఫామ్ ఎఫ్ ఆన్ లైన్ లో అప్ లోడ్ అయ్యేలా చూస్తున్నామని వివరించారు. ఒకవేళ ఎవ రైనా వీటిని ఉల్లంఘిస్తే నోటీ సులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు ఎన్ లింగ య్య, ఐఎంఏ ప్రెసిడెంట్ మల్లికార్జున్, సీ. ఐ. శివ శంకర్ పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం చేసిన బిజెపి అభ్యర్థి లక్ష్మీ

నారాయణపేట ఫిబ్రవరి 4 (లోకల్ గైడ్ తెలంగాణ )::నారాయణపేట మున్సిపాలిటీ 15 వ వార్డులో బుధవారం బిజెపి అభ్యర్థి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదరించి కౌన్సిలర్ గా గెలిపించాలని 1 మహిళలకు బొట్టు పెట్టి కోరారు. ప్రజలు ఆదరించి కౌన్సిలర్ గా గెలిపి స్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.తనను గెలిపిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని ప్రజల సమస్యలు పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా మహిళలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్ బిఆర్ కాంప్లెక్స్ 4వ బ్లాక్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. న ఆయన మాట్లాడుతూ..క్యాన్సర్ అనేది శరీరంలోని కణాలు నియంత్రణ లేకుండా పెరిగిపోవడం వల్ల ఏర్పడే వ్యాధి అని, ఇది నెమ్మదిగా ప్రారంభమై లక్షణాలు కనిపించే సమయానికి తీవ్రమవుతుందని తెలిపారు. అందువల్ల ముందస్తు అవగాహన, స్క్రీనింగ్ పరీక్షలు చాలా అవసరమని అన్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి వల్ల ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం జరుగుతోందని తెలిపారు. మగవారిలో ఓరల్, ఊపిరితిత్తులు, ప్రోస్టేట్ క్యాన్సర్లు ఎక్కువగా వస్తాయని, మహిళలలో బ్రెస్ట్ క్యాన్సర్ (మామోగ్రఫీ), గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (పాప్‌స్మియర్), థైరాయిడ్, కొలొరెక్టల్ క్యాన్సర్లు అధికంగా కనిపిస్తున్నాయని వివరించారు. క్యాన్సర్ లక్షణాలు: కారణం లేకుండా బరువు తగ్గడం, గాయాలు మానకపోవడం, శరీరంలో గడ్డలు ఏర్పడటం, నిరంతర దగ్గు, మల, మూత్ర విసర్జనలో మార్పులు, అసాధారణ రక్తస్రావం మొదలగునవి. ప్రధాన కారణాలు: పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం, అధిక మద్యపానం, జంక్ ఫుడ్, అధిక శరీర బరువు, శారీరక వ్యాయామం లేకపోవడం, కాలుష్యం, వంశపారంపర్య కారణాలు, కొన్ని వైరస్ ఇన్ఫెక్షన్లు. నివారణ చర్యలు: ధూమపానం, మద్యపానం మానివేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ నడక, వ్యాయామం చేయడం, శరీర బరువు నియంత్రణలో ఉంచుకోవడం, అవసరమైన టీకాలు వేయించుకోవడం, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం, 40 సంవత్సరాలు దాటిన వారు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్ బాధితులకు ధైర్యం చెప్పి ఆత్మస్థైర్యం నింపాలని, భయపడకుండా పూర్తి అవగాహనతో ఈ వ్యాధిని ఎదుర్కోవాలని డాక్టర్ మల్లిక్ సింగరాజు పిలుపునిచ్చారు. ముందస్తు జాగ్రత్తే ఉత్తమ రక్షణ అని తెలిపారు. ఈ సందర్భంగా అందరిచేత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుందాం, క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకుందాం అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరావు, మున్నాభాయ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కస్తూరి, రఘునాధరావు, విష్ణు ప్రసాద్, శివరామ రెడ్డి, హాస్పిటల్ ప్రతినిధులు శ్రీశైలం, జాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడే
## సీపీఎం పార్టీ అభ్యర్థి శ్రీపాద కోటేశ్వరి ని గెలిపించండి...

**మాజీ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు,రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు.,**



ఖమ్మం జిల్లా, మధిర( లోకల్ గైడ్ )మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ సీపీఐ బలపరిచిన 15వ వార్డు సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న పాద కోటేశ్వరి గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం పై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పొన్న వెంకటేశ్వరరావు కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కపిలవాయి జగన్మోహన్రావు, భువనగిరి నారాయణరావు,కొనా జగదీష్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు,ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు సీనియర్ నాయకులు తెల్రపోలు రాధాకృష్ణ,బంధం శీను,నోముల మల్లాచారి,తదితరులు,పాల్గొని విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది...

ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన శ్రీధర్,శ్రీనివాస్ రెడ్డిలను అభినందించిన జిల్లా ఎస్పీ...

లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి:పదోన్నతులతో పెరగనున్న బాధ్యత.. రెట్టింపు ఉత్సాహంతో సేవలు అందించాలిఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డిలను అభినందించిన జిల్లా ఎస్పీ...స్వయంగా పదోన్నతి పట్టీలను అలంకరించిన ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఐపిఎస్...పోలీసు శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఐపిఎస్ పేర్కొన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ నుండి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సిహెచ్. శ్రీధర్ మరియు ఏ. శ్రీనివాస్ రెడ్డి ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారి భుజాలపై పదోన్నతి పట్టీలను స్వయంగా అలంకరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..పదోన్నతులు పోలీసు శాఖలో మరింత బాధ్యతను పెంచుతాయని, పదోన్నతి పొందిన వారు అదే రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే వారికి ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని, ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేయాలని ఆయన సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

## ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 7వ వార్డ్‌లో జోరుగా ఎన్నికల ప్రచారం



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధికాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆశీస్సులతో, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మత్తమాల భాగ్యవతి (ప్రశాంత్ గౌడ్ గారు) గారికి మద్దతుగా గల్లీ ప్రజలు సుమారు 300 మంది ఉత్సాహంగా పాల్గొని భారీ ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను వింటూ, వార్డ్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలను వివరిస్తూ,హస్తం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి చేయూత ఇవ్వాలని ప్రజలను వినమ్రంగా అభ్యర్థించారు.స్వచ్ఛమైన పాలన, పారదర్శకత, ప్రతి కుటుంబానికి న్యాయం అనే లక్ష్యంతో 7వ వార్డ్‌ను ఆదర్శ వార్డ్‌గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రజలందరూ ఒక్కటై కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.మీ ఓటే మీ భవిష్యత్తుమీ ఓటుతో మార్పు సాధ్యంహస్తం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని గెలిపించండిప్రజల అభ్యర్థికి, ప్రజల శక్తితో విజయం అందించండి సదా మీ సేవలో మత్తమాల భాగ్యవతి (ప్రశాంత్ గౌడ్)7వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిఎల్లారెడ్డి

## మీ శ్రేయోభిలాషిగా వస్తున్న...!
## - ఆదరించి ఆశీర్వదించండి..!!

- 26 వ వార్డు లో కాంగ్రెస్ ప్రచారానికి అపూర్వ స్పందన
- ఆదరించి గెలిపిస్తే... వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ షఫీ



వనపర్తి, రూరల్ ఫిబ్రవరి 4 (లోకల్ గ్రేడ్)మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాలు జోరుగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మున్సిపాలిటీలోని 26వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి షేక్ షఫీ ప్రచారానికి అపూర్వ స్పందన వచ్చింది. వార్డులల్లో నెలకొన్న సమస్యలపై క్షుణంగా ప్రజల అభిప్రాయాలతో తెలుసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. రేవంత్ రెడ్డి సర్కార్ లో సబండ వర్గాలకు మేలు జరుగుతుందని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సహకారంతో 26వ వార్డును రెట్టింపు అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా గడపగడప ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ షఫీ కైరున్ లు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సర్కార్ బడుగు బలహీన వర్గాల కోసం పురోగతియే లక్ష్యంగా.. పనిచేస్తూ ముందుకు సాగుతున్నారని. కాంగ్రెస్ పార్టీ తోనే సభండ వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేయడానికి తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కంకణం కట్టుకొని జననిరాజనం పలుకుతున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ షఫీ కైరున్ తెలిపారు.

## మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుంది
## అభివృద్ధి చూసి హస్తం గుర్తుపై ఓటు వేయండి

**కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మేఘారెడ్డి**



వనపర్తి ఫిబ్రవరి 4 (లోకల్ గ్రేడ్) రానున్న మరో ఎనిమిది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని 33, 24 వార్డులలో మార్నింగ్ వాక్ చేపట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మాధవి ఎస్ ఎల్ ఎన్ రమేష్ ని, అదేవిధంగా 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న జయమ్మ శ్రీనివాసులు కు మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం, ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు చేపడుతూనే ఇప్పటికీ వనపర్తి పట్టణంలో 50 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం, 23 కోట్ల రూపాయలతో పాలిటెక్నిక్ విద్యార్థులకు వసతి గృహాల నిర్మాణం రాజభవణ పునరుద్ధరణగల్లీలలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటుపది సంవత్సరాల పాలనలో మురికి కూపాలుగా మారిన కాలనీలలో డ్రైనేజీల నిర్మాణం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి కాలనీలను సుందరంగా మార్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఆయన అన్నారు.మరో 8 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని వనపర్తిని అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు యువకులు, మహిళలు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైనా మగ వ్యక్తులు తప్పిపోయిన ఎడల మాకు సమాచారం ఇవ్వగలరు

సంప్రదించవలసిన అధికారి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కామారెడ్డి టౌన్

లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి





కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్కామారెడ్డి పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీ, చర్చ్ కాంపౌండ్ జూ× స్కూల్ సమీపంలో 02.02.2026 తేదీన ఒక గుర్తుతెలియని పురుష మృతదేహం భాగాలు లభ్యమయ్యాయి.

**సంఘటన వివరాలు:**

తేదీ 02.02.2026 నాడు తేదీన ఉదయం 08:00 గంటల సమయంలో, సి ఎస్ ఐ చర్చ్ కాంపౌండ్ సమీపంలోని ఓ పాడుబడ్డ బావి వద్ద తీవ్రమైన దుర్వాసన రావడంతో స్థానికులు గమనించారు. బావిలో పరిశీలించగా తెల్లని ప్లాస్టిక్ సంచి లో మానవ కాళ్లు కనిపించాయి. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ అధికారులు బావిలో నుంచి ప్లాస్టిక్ కవర్‌ను బయటకు తీసి పరిశీలించారు.పరిశీలనలో,అవి పురుషునికి చెందిన మృతదేహ భాగాలు అని, నడుము నుంచి మోకాళ్ల వరకు శరీర భాగం, మోకాళ్ల కింద రెండు కాళ్లు వేర్వేరుగా కట్ చేయబడి ఉన్నట్లు, శరీరం తీవ్రంగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్నట్లు గుర్తించబడింది.

మృతదేహ స్థితిని బట్టి,మృతుడు సుమారు 2535 సంవత్సరాల వయస్సు కలిగి ఉండవచ్చని, 45 రోజుల క్రితం మృతి జరిగి ఉండవచ్చని అంచనా వేయబడింది.మృతదేహంలోని తల నుంచి నడుము వరకు భాగం లభించలేదు. ఇది మృతుడిని ఇతర ప్రాంతంలో హత్య చేసి, శరీరాన్ని ముక్కలుగా చేసి, ఆధారాలు దాచే ఉద్దేశంతో బావిలో పడేసినట్లు అనుమానించబడుతోంది.

**మృతుడి గుర్తింపు (లభ్యమైన వివరాలు):**

లింగం: పురుషుడువయస్సు: సుమారు 2530 సంవత్సరాలు శరీర స్థితి: కుళ్లిపోయినదిల భ్యమైన భాగాలు: నడుము నుంచి మోకాళ్ల వరకు శరీర భాగం, మోకాళ్ల కింద రెండు కాళ్లువస్త్రాలు / ఆభరణాలు: సంఘటన స్థలంలో లభించిన మృతదేహ భాగాల వద్ద, గ్రే రంగు డ్రాయర్ ఒకటి లభించగా, అందుపై డి ఓ ఎం ఏ ఆర్ అనే బ్రాండ్/పేరు ఉన్నట్లు గుర్తించబడింది. ఇతర ప్రత్యేక గుర్తులు: కుళ్లిన స్థితి కారణంగా స్పష్టంగా గుర్తించలేకపోయారుఈ ఘటనపై కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.89/2026, ఖ/o 103(1), 238 దీచీ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టబడింది.

**ప్రజలకు విజ్ఞప్తి:**

**ఈ వివరాలకు సంబంధించిన**

ఎవరికైనా గుర్తుతెలియని వ్యక్తి అదృశ్యమైన సమాచారం,పై వివరాలకు సరిపోలే వ్యక్తి గురించి సమాచారం,లేదా ఈ ఘటనకు సంబంధించి ఏదైనా కీలక ఆధారంఉన్నట్లయితే, వెంటనే క్రింది నంబర్‌కు సమాచారం ఇవ్వగలరు.అదేవిధంగా ఈమధ్య మీ పరిసర ప్రాంతాలలో , మీ బంధువులలో మరియు మీ కుటుంబంలో ఎవరైనా మగ వ్యక్తులు తప్పిపోయిన ఎడల మాకు సమాచారం ఇవ్వగలరు. సంప్రదించవలసిన అధికారి:ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కామారెడ్డి టౌన్‌సెల్ నంబర్: 8712686145సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి మరియు 10,000/- రూపాయల పరితోషకం అందిచబడును. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

మధిరమున్సిపాలిటీ పరిధిలోని 1,8 వార్డులోని అభ్యర్థులకు

ప్రజలకు అవగాహన కార్యక్రమంలో తెలియజేసిన సీఐ రమేష్..




ఖమ్మం జిల్లా, మధిర (లోకల్ గైడ్ )మధిర మున్సిపాలిటీ ఈనెల 11వ తారీకున నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని వివాదాలు కు దూరంగా ఉంటూ అందరూ సహకరించాలి అని అన్నారు సీఐ రమేష్.ఈరోజు మధిర మున్సిపాలిటీ జిలుగుమాడు హైస్కూల్ నందు నిర్వహించిన 1,8 వ వార్డుల మున్సిపల్ ఎన్నికల అవగాహన సదస్సులో సి.ఐ రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అన్ని వర్గాలు సహకరించాలని వారు కోరారు.ఈ సందర్భంగా 1,8 వార్డులలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు,యువతతో పోలీసులు సమావేశం నిర్వహించారు.ఎలాంటి గొడవలు,ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసు శాఖకు సహకరించాలని,ఎన్నికల సమయంలో చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సిఐ రమేష్ సూచించారు.అదేవిధంగా మధిర టౌన్ ఎస్ఐ కిషోర్ మాట్లాడుతూ,ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా,గొడవలకు ప్రేరేపించినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.చట్టాన్ని అతిక్రమించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలని, ప్రజలందరూ సమన్వయం పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించేందుకు సహకరించాలని పోలీసులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లూ కోర్ట్ ప్రసాద్, హోంగార్డ్ మధు,కానిస్టేబుల్ సైదులు,పాల్గొన్నారు...

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం సందర్శించి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని,అన్ని ప్రభుత్వ పాఠశాలలలో



సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు .విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపార .పాఠశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణం,భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని,100శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని,సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అంతకుముందు మండలంలో టిజిఐఐసి సంబంధిత భూమిని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,మండల తహసిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీజీ-ఐపాస్ ద్వారా పరిశ్ర మల స్థాపనకు అనుమతులు

అదనపు కలెక్టర్ శ్రీను



నారాయణపేట ఫిబ్రవరి 4:(లోకల్ గైడ్) టీజీ-ఐపాస్ ద్వారా పరిశ్రమ ల స్థాపనకు నిబంధనల మేర కు అనుమతులు జారీ చేయా లని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. బుధ వారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా పెట్టు బడుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ శ్రీను నిర్వహించారు.ఈ సమావేశంలో టీజీ-ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు, వివిధ శాఖల వద్ద ఉన్న దరఖాస్తులకు అనుమతు లను పరిశీలించి సకాలంలో ఆమోదించాలన్నారు. టీ-ప్రైడ్ కింద ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల కేటగిరి అభ్య ర్థులకు 50 పరిశ్రమలకు దరఖాస్తులు చేసుకోగా 36 యూనిట్లకు సబ్సిడీ మంజూ రు చేశామని తెలిపారు. అదే విధంగా జిల్లా కమిటీ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సంబంధిత శాఖల అధికా రులతో సమావేశం నిర్వ హించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పనలో నిరుద్యోగులకు డిజిల్ ఎంప్లాయి మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలం గాణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ తకు ని రంతర ఉపాధి అవ కాశాలను కల్పించేందుకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎక్స్ఛేం జ్ ఆఫ్ తెలంగాణను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలో ఉన్న ఐటీఐ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాసైన విద్యార్థు ల వివరాలను డీఈఈటీలో నమోదయ్యే లా చూడాల న్నారు. ఈ యాప్ గురించి విస్తృత అవగాహన కల్పిం చాలని అధికారులకు సూచిం చారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ రామ లింగేశ్వర్ గౌడ్, పి.నర సింహ రావు ఐ.పి.ఓ., తెలం గాణ స్టేట్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ మేనేజర్ నవీన్, కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, ఆర్టీవో మేఘా గాంధీ, ఉద్యా న శాఖ అధికారి సాయి బాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధి కారి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ, ప్రజారోగ్య సమస్యలపై
## లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ

వరంగల్ జిల్లాలోని బొగ్గు రవాణా వల్ల

సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కావ్య



హనుమకొండ/ న్యూఢిల్లీ ఫిబ్రవరి 04(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జిల్లాలో బొగ్గు రవాణా వల్ల కలిగే పర్యావరణ, ప్రజారోగ్య సమస్యలపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు రవాణా, దానికి అనుబంధ లాజిస్టిక్స్ కారణంగా రహదారి, రైలు మార్గాల్లో కాలుష్యం పెరుగుతోందా? వరంగల్ జిల్లాపై దాని ప్రభావం ఏ మేరకు ఉందో అధ్యయనం చేశారా? దుమ్ము కాలుష్యం తగ్గించేందుకు, ప్రజల భద్రత కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారో వివరాలు ఇవ్వాలని ఎంపీ డా.కడియం కావ్య ,కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని కోరారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వరంగల్‌కు సమీపంలో ఉన్న బొగ్గు గనులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి ప్రాంతంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ( ఎస్ సి సి ఎల్) ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజూ సుమారు 4 వేల టన్నుల బొగ్గును భూపాలపల్లి గనుల నుంచి ఉప్పల్ రైల్వే సైడింగ్‌కు రహదారి మార్గంలో టార్పాలిన్ కవర్లు వేసిన లారీల ద్వారా సుమారు 156 కిలోమీటర్ల మేర తరలిస్తున్నట్లు తెలిపారు. బొగ్గు రవాణా ప్రభావాలపై ఈ పి టి ఆర్ ఐ ద్వారా గాలి నాణ్యత, శబ్ద కాలుష్యం, నీటి నాణ్యత, సామాజిక అంశాలపై అధ్యయనాలు నిర్వహించామని, ట్రాఫిక్ ప్రభావ అంచనా నివేదికలు కూడా సిద్ధం చేశామని మంత్రి పేర్కొన్నారు. పర్యావరణ అనుమతుల నిబంధనలు, కేంద్ర పర్యావరణ శాఖ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తున్నామని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి పర్యావరణ అనుసరణ నివేదికలు సమర్పిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. డ్రైవర్లకు బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహిస్తూ రోడ్డు భద్రతపై కూడా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. బొగ్గు రవాణా కారణంగా వరంగల్ ప్రాంత ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలు లేకుండా చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.ఈమేరకు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులకు ఇవి సరిపోతాయా? అంటూ ఎంపీ డా.కడియం కావ్య ప్రశ్నించారు. బొగ్గు లారీల వల్ల గ్రామాల గుండా దుమ్ము మబ్బుల్లా ఎగసిపడుతోందని, చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాస సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని ఎంపీ కావ్య తెలిపారు. కేంద్రం చెబుతున్న నివేదికలకు భిన్నంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఉన్నాయని పేర్కొంటూ, కేవలం కాగితాలపై కాకుండా వాస్తవంగా దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు అమలు చేయాలని కేంద్రాన్ని ఎంపీ కోరారు.

## నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగిం చుకోవాలి

శాంతి భద్రతల పరిరక్ష ణకే ఫ్లాగ్ మార్చ్.

.అదనపు ఎస్పి రియాజ్ హుల్ హక్.



నారాయణపేట ఫిబ్రవరి 4(లోకల్ గైడ్): ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు వేయాలని,శాంతి భద్రత ల పరిరక్షణ కోసమే పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు అదనపు ఎస్పీ రియాజ్ అన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసులు, టి ఎస్ ఎస్ పి బెటాలియన్ల పోలీసులతో కలిసి భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్ ఎస్పీ కార్యాల యం నుండి ప్రారంభమై ఓల్డ్ బస్టాండ్ నుండి మెయిన్ చౌక్, సరబ్ బజార్, పల్లా హనుమాన్ టెంపుల్, జంగిడి గడ్డ, మసుమల్లి దర్గా, అంబా భవాని టెంపుల్, మహంకాళి టెంపుల్, ఓల్డ్ బస్టాండ్ సత్య నారాయణ చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు, ఎన్నికల సమయంలో ఎవరూ చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, భయభ్రాంతులకు గురికా కుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజల్లో నమ్మ కం, భద్రతా భావం పెరుగు తుందని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని అదన పు ఎస్పీ స్పష్టం చేశారు. ఈ ప్లగ్ మార్చ్ లో సి ఐ శివ శంకర్, ఆర్ ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐ లు నరేష్, వెంకటేశ్వర్లు, రాముడు, కృష్ణ చైతన్య, రాజు, గాయత్రి, శిరీష జిల్లా పోలీసులు,టి ఎస్ ఎస్ పి బెటాలియన్ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో కాంగ్రెస్ రెబల్స్ బెడద....



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ పోరులో కాంగ్రెస్ రెబల్స్ బెడద పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఆందోళన కలిగిస్తోందని కాంగ్రెస్ బి ఫాం లు అందుకున్న అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.మున్సిపాలిటీలోని 34వార్డుల్లో మొత్తం కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందుతారని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,డిసిసి అధ్యక్షులు పి రఘునాథరెడ్డిలు మంగళవారం జరిగిన సమావేశంలో ప్రకటించారు.పార్టీ బీఫాంలు అందజేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ క్రమశిక్షణ గల పార్టీ అని తమ పార్టీలో రెబల్స్ బెడద ఉండదని ప్రకటించిన వారు బీఫాంలు అందని వారు పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులతో అధిష్టానం పిలుపు మేరకు పనిచేయాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా కాంగ్రెస్ నుండి నామినేషన్లు దాఖలు చేసిన వారు స్వతంత్రంగా తమ నామినేషన్లు వెనక్కి తీసుకుని పార్టీ అభ్యర్థులతో కలిసి వారి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. అయితే కొంతమంది మాత్రం తమ నాన్వేషములను వెనక్కి తీసుకోకుండా స్వతంత్ర అభ్యర్థులు గానే కొనసాగుతూ మున్సిపల్ పోరులు బరిలో ఉంటామని తెగేసి చెప్పడమే కాకుండా కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా వార్డులలో విస్తృతంగా ప్రచారం చేస్తు కాంగ్రెస్ అభ్యర్థులను కలవరపెడుతున్నట్లు సమాచారం.అయితే రెబల్స్ అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉంటు,కాంగ్రెస్ అభ్యర్థులను ఇరకాటంలో పెడుతున్న విషయం అధిష్టానానికి తెలిసినప్పటికీ వారు రెబల్స్ అభ్యర్థులను బుజ్జగించకుండా తమకేమీ తెలియదు అన్నట్లు వ్యవహరిస్తుండడంతో పార్టీ అభ్యర్థులు ఆందోళనలో పడ్డారు.ఏదేమైనప్పటికీ కాంగ్రెస్ టికెట్టు వస్తుందని ఆశించి బంగపడ్డ రెబల్ అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉండడంతో ఓట్లు చీలిపోతాయని మరో పార్టీ అభ్యర్థికి అవకాశం చేజిక్కే విధంగా వ్యవహరిస్తున్న తీరు కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన కలగజేస్తుందని రాజకీయ విశ్లేషకులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా సమయం మించి పోలేదని పార్టీ అధిష్టానం రెబల్స్ అభ్యర్థులపై దృష్టి సారించి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం వారు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కాంగ్రెస్ అభ్యర్థులు బెల్లంపల్లి ఎమ్మెల్యే,జిల్లా డీసీసీ అధ్యక్షులను,అధిష్టానాన్ని కోరుతున్నట్లు సమాచారం.

## నియోజకవర్గ స్థాయి సీఎం కప్ ప్రారంభం..

### జె ఎన్ ఎస్ స్టేడియం వేదికగా గ్రామీణ క్రీడాకులకు పెద్దపీట



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండలోని జె ఎన్ ఎస్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సీఎం కప్ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం తరువాత అత్యధిక ప్రాధాన్యత క్రీడలకే కేటాయిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ క్రీడా కార్యక్రమాలు నిర్వహించినా క్రీడా శాఖ మంత్రి, సార్క్ చైర్మన్‌లను పంపిస్తూ క్రీడాకులను మరింత ఉత్సాహపరుస్తున్నారని పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి గారే ఒక క్రీడాకారుడు కావడం వలన క్రీడలను బలోపేతం చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.క్రీడలు కేవలం వినోదం లేదా వ్యాయామానికి మాత్రమే పరిమితం కాకుండా ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు దారి తీస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. వరంగల్ జిల్లాకు చెందిన చెస్ క్రీడాకారుడు ప్రతిభ చాటిన సందర్భంగా స్వయంగా ముఖ్యమంత్రి గారే ప్రోత్సాహకం అందించారన్న ఉదాహరణను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇది ప్రభుత్వం క్రీడాకులకు ఎంత ప్రాధాన్యత ఇస్తోందనడానికి నిదర్శనమని అన్నారు.సీఎం కప్ కార్యక్రమాన్ని ఐదు అంచెలుగా నిర్వహిస్తూ గ్రామీణ క్రీడాకులను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల వరకు క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేలా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారని చెప్పారు. ఈ వేదిక ద్వారా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో గుర్తింపు పొందే క్రీడాకారులను తయారు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎం కప్‌ను నిర్వహిస్తోందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా క్రీడా శాఖను బలోపేతం చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ, ప్రోత్సాహకాలు కల్పిస్తూ యువతను క్రీడల వైపు ఆకర్షిస్తున్నట్లు చెప్పారు. సీఎం కప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి అశోక్, స్పెషల్ ఆఫీసర్ నంద కిషోర్ గౌడ్, అసోసియేషన్ మెంబర్లు సృజన్, కార్తీక్, రాజు, ఇతర అధికారులు, కోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం..

రాష్ట్రంలోనే తొలి జిల్లాగా హనుమకొండ..



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లాలో బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ తరహా శిక్షణ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించడం విశేషం.వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 244 మంది బూత్ లెవల్ ఏజెంట్లు, 26 మంది డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్ లెవల్ అధికారులతో (బి ఎల్ ఓ లు) కలిసి తాజా ఓటర్ లిస్ట్ ఆధారంగా ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయాల్సిందిగా సూచించారు.ఈ పరిశీలనలో ముఖ్యంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్లు, ఒక వ్యక్తికి ఒకటికి మించి ఓట్లు ఉన్న డబుల్ లేదా డూప్లికేట్ ఓటర్లను గుర్తించాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. ఈ ప్రక్రియ రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కు ముందస్తు సిద్ధతగా అత్యంత కీలకమని తెలిపారు.ఓటర్ లిస్టును శుద్ధి చేయడం ద్వారా రాబోయే ఎన్నికల్లో పారదర్శకత, నిష్పక్షపాతత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మార్గదర్శకాలు, సూచనల మేరకు ప్రతి బూత్ లెవల్ ఏజెంట్ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.ఎన్నికల సూపరింటెండెంట్ జగత్ సింగ్ శిక్షణ ఇచ్చారు ,ఈ కార్యక్రమంలో హనుమకొండ, కాజీపేట తహసీల్దారులు జి. రవీందర్ రెడ్డి, రాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు రాజు, మానస రాంప్రసాద్, విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షులు, బూత్ లెవల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధికామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులో గల కింగ్స్ కన్వెన్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల వ్యూహరచన సదస్సు అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోయే 49 వార్డుల అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ అభివృద్ధియే కాంగ్రెస్ నినాదం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మంత్రంతోనే ప్రజల ముందుకు వెళ్తుందని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. రెండు సంవత్సరాలు నుండి ప్రజల్లో కనపడని ఎమ్మెల్యే మరియు ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే ప్రెస్ మీట్ పెట్టి కరప్షన్ గురించి మాట్లాడుతున్నారు దయచేసి మీరు ముందు రైతుల రక్తము చెమటతో రూపాయి రూపాయి కూడా వేసి తమ పిల్లల చదువు కోసం భూములు కొంటే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ భూములు అరోరా కాలేజీకి థారా దత్తం చేసింది ఎవరు అది చెప్పండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే అమ్ముకుంది ఎవరు ఇవి కరప్షన్ లుకాదా ప్రజలకు దీనిపై సమాధానం చెప్పాలిమళ్లీ ఎన్నికలు రాగానే ప్రజల ముందుకు వస్తున్నారు.గత ప్రభుత్వాల హయాంలో కామారెడ్డి పట్టణం ఎదుర్కొన్న నిర్లక్ష్యానికి స్వస్తి పలికి, రాబోయే కాలంలో అద్భుతమైన మౌలిక సదుపాయాలతో పట్టణ రూపురేఖలు మారుస్తాం అని హామీ ఇస్తున్న అన్నారు.వార్డుల వారీగా అభ్యర్థులు అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలి అన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ప్రజలకు తెలియజేయాలి కోరారు. క్రమశిక్షణతో, ఐక్యమత్యంతో పనిచేసి 49 వార్డుల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. కామారెడ్డి పట్టణానికి అభివృద్ధికి సంబంధించి బ్లూ ప్రింట్ రూపంలో మేనిఫెస్టోలో విడుదల చేస్తున్నాంఅంతర్గత రహదారుల విస్తరణ, అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థ.నీటి సరఫరా: ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని నిరంతరాయంగా అందించడం. ఆరోగ్యం & విద్య: ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణ మరియు ప్రభుత్వ పాఠశాలలను 'అమ్మ మోడల్ స్కూల్స్'గా తీర్చిదిద్దడం ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం (ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ) వంటి పథకాలను అర్హులందరికీ అందిస్తున్నాంగత పదేళ్లలో పట్టణాన్ని పట్టించుకోని వారు ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని, ప్రజలు వారిని నమ్మే స్థితిలో లేరని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని, ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు డిపిసిసి జనరల్ సెక్రటరీలు ఇంద్రకరణ్ రెడ్డి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్లరాజు మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, సుతారి రమేష్, భీమ్ రెడ్డి, రమేష్ గౌడ్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు పట్టణంలోని 49 వార్డులలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## 15 వ వార్డు అభ్యర్థి మీది గడ్డ శ్రీనివాస్ ను భారీ మెజార్టీతో గెలిపించండి.

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

15వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మీదిగడ్డ శ్రీనివాస్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.



లోకల్ గైడ్, పరిగి.15వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించే నాయకుడు మీదిగడ్డ శ్రీనివాస్ కే సాధ్యం అవుతుందని వారిని అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఓటర్లతో అన్నారు.15 అవార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా బరిలో నిలిచిన మీదిగడ్డ శ్రీనివాస్ కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని మాజీ ఎమ్మెల్యే ఓటర్లతో విమర్శించారు. స్థానికుడు యువకుడు అనుభవశాలి మీది గడ్డ శ్రీనివాస్ ను అత్యంత భారీ మెజార్టీతో గెలిపిస్తే 15వ వార్డులో ఉన్న పరిష్కరించడమే కాకుండా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి అన్ని రకాల సహకారులను అందిస్తారన్నారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్న 15వ వార్డు ప్రచారంలో ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభించిందని 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మీది గడ్డ శ్రీనివాస్ తెలిపారు. ప్రచారంలో ప్రజలను నుంచి లభిస్తున్న ఆదరణ చూస్తే భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని మీదిగడ్డ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ అశోక్ ,ఆంజనేయులు, దోమరాములు, మాణిక్యం, సమ్మద్,మాజీ ఎంపిటిసి అరవింద్ సెట్ ,జి .అశోక్, అంజి ,వెంకటేష్, కుమ్మరి కుమార్ ,రాజు, ఇంతియాజ్ ,అక్రమ్, దుంపల గోపాల్, మీదిగడ్డ బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియామావలిని ప్రతి ఒక్కరు పాటించాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మున్సిపల్ ఎన్నికల వేళ సోషల్ మీడియాలో అసభ్య,అవహేళన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొమరం భీమ్ జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు.ఆసిఫాబాద్,కాగజ్ నగర్ పట్టణాల పరిధిలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా వేదికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.ఎన్నికల సమయంలో ఫేస్‌బుక్,వాట్సాప్,ట్విట్టర్,ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో ఇతరులను అవహేళన చేసే వ్యాఖ్యలు,అసభ్య పదజాలం,వ్యక్తిగత దూషణలు,కులమతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు,ఇతరుల మనోభావాలను దెబ్బతీసే వాక్యలు లేదా వీడియోలు,ఫొటోలు పోస్టు చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే విధంగా అసత్య ప్రచారాలు,తప్పుడు వార్తలు,వదంతులు వ్యాప్తి చేయడం నేరమని,అటువంటి చర్యల వల్ల శాంతి భద్రతలకు భంగం కలిగితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు,అభ్యంతరకర పోస్టులు లేదా సందేశాలు కనిపిస్తే ప్రజలు వెంటనే జిల్లా పోలీసు శాఖకు సమాచారం అందించాలని కోరారు.ఇందుకోసం స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌ను 8712670505,8712670551 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించి,పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పి కోరారు.

## ప్రజల జీవనోపాధికి ఉపాధి హామీ సూర్య తండా సర్పంచ్ బానోత్ రాందాస్






ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 4 : సింగరేణి మండలం సూర్యతండా పంచాయతీ పరిధిలో గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకం కింద పనులను గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ రాందాస్, పంచాయతీ కార్యదర్శి భార్గవి తేజ తో కలిసి పనులను ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇరువురు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికీ, గ్రామ ప్రజలు జీవనోపాధికి ఎంతో దోహదపడుతోంది. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు స్థిరమైన ఆదాయం కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం. సర్పంచ్ రాందాస్ గ్రామ ప్రజల అర్జీ కోరుతూ పంట పొల్లలో కాలువలు, రహదారులు శుభ్రం చేయుట కొరకు ముందస్తుగానే పంచాయతీ లో ధరకస్తూ చేసుకోవాలని తద్వారా నిర్ణిత వ్యవధిలో ఉపాధి హామీ కూలీలను రోజువారీ గా పనులను గవించటం కొరకు పంపుతాము అనీ ప్రజలకు వివరించడం జరిగింది. ముఖ్యంగా కాలువలు శుభ్రపరిచే పనులు రోడ్ల మారమ్మత్తులు, మొక్కలు నాటడం, గ్రామ చెరువులు, కుంటాల గోతులను తీసి నీటి నీళ్ళవాళ్ళు చెయ్యటం తదితర పనులను చేపట్టడం వల్ల గ్రామ అభివృద్ధి తో పాటు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే ఆస్తులను కూడా ఏర్పార్చుకోవచ్చు అనీ వివరించినారు.సర్పంచ్ సమర్ధత నాయకత్వం వల్ల ఉపాధి హామీ పనులను పరదర్శికంగా, ప్రజల భాగస్వామ్యం తో పనులను చేపట్టడం, కూలీలకు సమయానికి పనులను కల్పించడం, వారి వేతనాలను సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవడం ద్వారా గ్రామ ప్రజల్లో సర్పంచ్ పై మరింత నమ్మకం పెరుగుతుంది అనీ, గ్రామ ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. మొత్తానికి సర్పంచ్ బానోత్ రాందాస్ చేతులమీదుగా ఉపాధి హామీ పనులను ప్రారంభించటం గ్రామ అభివృద్ధి కీ ఒక్క మైలురాయి గా నిలుస్తుంది. ఈ విధమైన ప్రజలకొరకు ప్రజాహిత కార్యక్రమాలు కొనసాగితే సూర్య తండా పంచాయతీ అన్నీ రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, ఏ పీ ఎం టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పేరేపెల్లి లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సాధస్సు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 4 : సింగరేణి మండలం పేరేపల్లి గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సబ్ సెంటర్ లో ఘనంగా క్యాన్సర్ మహమ్మారి పై అవగాహనా సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మీడ్ - లెవల్ హెల్త్ ప్రొవైడర్ / కామ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి. మాధవి ప్రజలను ఉద్దేశించి క్యాన్సర్ పై ముందస్తు గుర్తింపు, ఆరోగ్యకరమైన జీవనశైలి, సకాలంలో చికిత్స ద్వారా క్యాన్సర్‌ను జయించవచ్చు అలాగే పొగాకు, ధూమపానం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లను మానుకోవడం ద్వారా ప్రమాదాన్ని తగ్గించవచ్చు నానీ లక్షణాలను ముందుగానే గుర్తించి, క్రమబద్ధమైన ఆరోగ్య పరీక్షలు ( స్క్రీనింగ్ ) చేసుకోవడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని చక్కగా వివరించడం జరిగింది.క్యాన్సర్ అంటే అసాధారణ కణాలు అనియంత్రితంగా పెరగడం. ఇది తీవ్రమైన వ్యాధి అయినప్పటికీ, సరైన చికిత్సతో నివారించవచ్చు.ముందస్తు గుర్తింపు (ఇయర్లీ డిటెక్షన్) క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే, చికిత్స సులభం, ఖర్చు తక్కువ కోలుకునే అవకాశాలు ఎక్కువ అనీ దీర్ఘకాలిక దగ్గు, అకస్మాత్తుగా బరువు తగ్గడం, శరీరంలో కొత్త గడ్డలు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు అంటూ. ముఖ్యంగా పొగాకు, గుట్కా, ధూమపానానికి దూరంగా ఉండటం, పోషకాహారం, తాజా పండ్లు, కూరగాయలను తీసుకోవడం. శారీరక వ్యాయామం, యోగా చేయడం ద్వారా శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం. క్యాన్సర్ వ్యాక్సిన్‌లు (ఉదాహరణకు హెచ్ పీ వీ ) తీసుకోవడం మంచిదానీక్యాన్సర్ రోగులకు మానసిక మద్దతు చాలా ముఖ్యం. భయాన్ని వీడి, ధైర్యంతో పోరాడాలి క్యాన్సర్ వస్తే చావు తప్పదు" అనేది అపోహ వీడి అవగాహనే ఆయుధం గా ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకుని, క్యాన్సర్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి అనీ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎం ల్లు ఇ.కృష్ణవేణి, పీ ఎల్ పి. నాగమణి, గ్రామ ఆశ వార్కర్లు పి. రేణుక, పి. రాంబాయి, ఇ. బుచ్చమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎంయూ యూనియన్ ఆధ్వర్యములో ఖమ్మం జిల్లా కేంద్రంలో జెనరల్ బాడీ సమావేశం

ముఖ్య అతిథులుగా సీపీఐఎం పార్టీ కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

విశిష్ట అతిథిగా ఏంఏ ఎల్ ఎల్ బి స్టేట్ లీగల్ అడ్వైజర్ గోరెంట్ల జానకి రామయ్య



ఖమ్మం : లోకల్ గైడ్ :టీజేఎంయూ యూనియన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల ఫిబ్రవరి 5 గురువారం ఖమ్మం సీపీఐ ఎం పార్టీ ఆఫీస్ పక్కన, మంచికంటి భవన్ ఉదయం 10 గంటలకుజెనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఖమ్మం జిల్లా జర్నలిస్టులు, నియోజకవర్గం, వివిధ మండలాల జర్నలిస్ట్ లు తప్పకుండా రావాలని పిలుపునిచ్చారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి కూడా కొంత మందిని ఈ ఖమ్మం సమావేశానికి హాజరు కావాలని ఆసక్తి కలిగిన జిల్లా కమిటీ వారిని, సభ్యులను కూడా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశములో ముఖ్య అతిథులుగా సీపీఐఎం పార్టీ కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పాల్గొని, జర్నలిస్టుల నుద్దేశించి వారి సలహాలు సూచనలు తెలిపి, ప్రస్తుతం జరుగుతున్న జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వ విధానాలపై వివరణను ప్రసంగిస్తారని తెలిపారు.విశిష్ట అతిథి గోరెంట్ల జానకి రామయ్య ఏంఏ ఎల్ ఎల్ బి స్టేట్ లీగల్ అడ్వైజర్ గా హాజరై యూనియన్ లో జర్నలిస్టులు కి ఎదురయ్యే పలు అక్రమ కేసులపై ప్రసంగిస్తారని, కావున జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులకు ఎదురయ్యే పలు సమస్యలు, అక్రిడేషన్ లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతరత్ర సమస్యలు, నూతన జిల్లా కమిటీ, నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం పలు అంశాలపై చర్చ గోష్టి నిర్వహిస్తున్నట్లు యూనియన్ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఈ ప్రకటనలో తెలిపారు, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, యూనియన్ కి సహకరించి, అందరు కలసి కట్టుగా ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి హాజరయ్యే ప్రతి ఒక్కరు ఒకే పేపర్ పై మీ ఆధార్, మీ సంస్థ ఐడి, కార్డ్ జిరాక్స్ తీసుకొని దానితో పాటు మీ పాస్ ఫోటో తీసుకొని రావలని తెలిపారు.

## మరణించిన కనకయ్య కుటుంబానికి 15000 రూపాయలు అందజేసిన అర్. జె. సి,కృష్ణ,



ఖమ్మం జిల్లా( లోకల్ గైడ్ ) 1982 బ్యాచ్ కు చెందిన మాంట్ ఫుట్ హైస్కూల్ చదువుకున్న పూర్వ విద్యార్థులు కనకయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని ఆర్ జె సి కృష్ణ కనకయ్య కుటుంబానికి 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మిరియాల బాలు, శౌరి,శ్రీనివాసరావు,తదితరులు,పాల్గొన్నారు...

## భోగాపురం మండలం పోలిపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఉచిత కంటి అద్దముల పంపిణీ



భోగాపురం 2026.ఫిబ్రవరి.4భోగాపురం మండలం పోలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా అమలు చేస్తున్న ఉచిత కంటి అద్దముల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి మంచి దృష్టి అత్యంత అవసరమని తెలిపారు. కంటి సమస్యల కారణంగా ఏ విద్యార్థి కూడా చదువులోవెనుకబడకూడదన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి పాలనలో విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ప్రత్యేకంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఉచిత కంటి అద్దముల పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని, ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో చదువులో రాణించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని బంగార్రాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూపా రాణి గారు, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవాడలో అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‘ ఘనంగా ప్రారంభం చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసా



విజయవాడ ప్రతినిధి 04 ఫిబ్రవరి 2026విజయవాడలో ‘అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‘ ఘనంగా ప్రారంభం.చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసా,తెలుగు రాష్ట్రాల్లో చిన్నారుల పునరావాస రంగంలో అగ్రగామిగా ఉన్న ‘అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్’ (అశోక రిహాబ్ ప్రైవేట్ లిమిటెడ్ (గ్రూప్) తన నూతన శాఖను విజయవాడలో ఘనంగా



ప్రారంభించింది.అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ను డాక్టర్ సచిన్ కుమార్ గుల్వే,డాక్టర్ రాహుల్ గుల్వే నవిత రాహుల్ గుల్వే, కిరణ్ కుమార్ గుల్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ నవిత రాహుల్ గుల్వే , రాహుల్ గుల్వే, సచిన్ కుమార్ గుల్వే,విజయవాడ బ్రాంచ్ ఫ్రాంచైజ్ పృద్వి నాయుడు,సురేష్ మాట్లాడుతూ పిల్లలకు అనేక రకాల సమస్యలను నివారించడానికి ఈ సెంటర్ ఎంతగానో ఉపయోగ పడుతుందని,హైదరాబాద్ లో సుమారు 15 బ్రాంచ్ లు ఉన్నాయన్నారు.ఇప్పటి నుంచి హైదరాబాద్ రాకుండా అదే ట్రీట్ మెంట్ విజయవాడలో అందిస్తామన్నారు.అశోక చైల్డ్ లో అనేక థెరపీ లు కలవు ,మీ పిల్లలకు మంచి భవిష్యత్ ఉంటుంది,పిల్లలకు ఎటువంటి సమస్య ఉన్నా వాటిని నయం చేయడం జరుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఇది రెండోవ బ్రాంచ్, కొన్ని థెరపీలో 3 రకాల వాటికి మాత్రమే చికిత్స ఉంటుంది, పిల్లలకు ఎలాంటి సమస్య ఉన్నా ఇక్కడ చికిత్స ఉంటుందని,పిల్లల తల్లి తండ్రులకు కూడా కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని,అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ముఖ్య ఉద్దేశ్యం ఆటిజం, మాటలు రాకపోవడం, శారీరక మరియు మానసిక ఎదుగుదల లోపాలున్న చిన్నారులకు శాస్త్రీయ పద్ధతుల్లో చికిత్స అందించడం, వారిని సమాజంలో స్వతంత్రులుగా తీర్చిదిద్దడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం.నిపుణులైన డైరెక్టర్ల పర్యవేక్షణ ఉంటుంది.చిన్నారుల శారీరక, సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడానికి అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు.సమస్యలను ముందస్తుగా గుర్తించి, తల్లిదండ్రులను కూడా చికిత్సలో భాగస్వాములను చేస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.విజయవాడ పరిసర ప్రాంతాల్లోని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ప్రతినిధులు కోరారు.ఈ సంస్థతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది .విజయవాడ పరిసర ప్రాంత పిల్లలకు అనేక రకాలుగా సేవలు అందిస్తామన్నారు.

## రెండు సంవత్సరాలుగా ప్రారంభం కాని గ్రామ సచివాలయం

### వాష్‌రూమ్, నీరు లేక అద్దె భవనంలో సచివాలయం సిద్ధంగా ఉన్న ప్రభుత్వ భవనం మూతపడి ఎందుకు?




భోగాపురం 2026.ఫిబ్రవరి.4విజయనగరం జిల్లా, చెరుకుపల్లి గ్రామంలో కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం రెండు సంవత్సరాలుగా ప్రారంభం కాకుండా మూతపడివుండడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. భవనం పూర్తిగా సిద్ధంగా ఉన్నప్పటికీ, గ్రామ సచివాలయ సిబ్బంది మాత్రం ప్రస్తుతం మరో ప్రైవేట్ అద్దె భవనంలో నెలకు రూ.5,000 చొప్పున ప్రభుత్వ ధనంతో కొనసాగుతున్నారు.దీంతో ఒకవైపు కొత్తగా నిర్మించిన ప్రభుత్వ భవనం ఉపయోగంలోకి రాక ప్రజాధనం వృథా అవుతుండగా, మరోవైపు అనవసరంగా అద్దె రూపంలో ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోంది. ఇది అధికారుల నిర్లక్ష్యానికి, అవ్యవస్థకు స్పష్టమైన నిదర్శనంగా గ్రామస్తులు పేర్కొంటున్నారు.ఇంకా ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ప్రస్తుతం సచివాలయం నడుస్తున్న అద్దె భవనంలో సిబ్బందికి వాష్‌రూమ్ సౌకర్యాలు లేకపోవడం, తాగునీటి సదుపాయం లేకపోవడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస మౌలిక వసతులు కూడా లేని భవనంలో ప్రజలకు సేవలు అందించాల్సి రావడం అవమానకరమని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ సచివాలయం ప్రారంభమైతే గ్రామస్థాయిలోనే అన్ని ప్రభుత్వ సేవలు సక్రమంగా అందుబాటులోకి వస్తాయని ఆశించిన ప్రజలు, రెండేళ్లుగా జరుగుతున్న ఈ ఆలస్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతుండటంతో పాటు ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని మండిపడుతున్నారు.సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, పూర్తిగా సిద్ధంగా ఉన్న గ్రామ సచివాలయ భవనాన్ని తక్షణమే ప్రారంభించి, అద్దె భవనాన్ని రద్దు చేసి, సిబ్బందికి మరియు ప్రజలకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము విజయవాడ ఇంద్రకీలాద్రిపై హుండీ ఆదాయం లెక్కింపు



విజయవాడ ప్రతినిధి (04 ఫిబ్రవరి 2026ఇంద్రకీలాద్రిపై హుండీ ఆదాయం లెక్కింపు – రూ. 2.91 కోట్లు నగదు ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకలను ఈరోజు (బుధవారం) అధికారులు లెక్కించారు.

గత 16 రోజుల కాలానికి సంబంధించి హుండీలను తెరిచి లెక్కించగా ఆదాయ వివరాలు:
నగదు: రూ. 2,91,82,998/- ( రెండు కోట్ల తొంభై ఒక్క లక్షల ఎనభై రెండు వేల తొమ్మిది వందల తొంభై ఎనిమిది రూపాయలు). బంగారం251గ్రాములు.



వెండి:3కేజీల255 గ్రాములు. విదేశీ కరెన్సీ వివరాలు:అమెరికా (డాలర్లు): 785ఇంగ్లాండ్ (పౌండ్లు): 25కువైట్ (దినార్లు): 10ఆస్ట్రేలియా (డాలర్లు): 365 సింగపూర్ (డాలర్లు): 12కెనడా (డాలర్లు): 300ఒమన్ (రియాల్స్): 200యూఏఈ (దిర్హామ్స్): 80మలేషియా (రింగిట్స్): 8ఖతార్ (రియాల్స్): 1పోలాండ్ (జులోటీ): 110శ్రీ అమ్మవారి సేవలో,వి. కె. శీనా నాయక్కార్య నిర్వహణాధికారి (ఈ వో)శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, విజయవాడ.

## దేవరకద్ర మున్సిపాలిటీలో బీఆర్ఎస్ విజయం సాధిస్తుంది..

### బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం..

### ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల



దేవరకద్ర ఫిబ్రవరి 4 దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని బూటకపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో అభ్యర్థులతో కలిసి పూజ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలను నిరంతరంగా కొనసాగించినదని ఇప్పుడు రాష్ట్రంలో పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. అప్పటి కెసిఆర్ మరియు ఇప్పటి రేవంత్ రెడ్డి పాలన మధ్యలో ఉన్న తేడాలను గమనించి దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని రెండేళ్ల మున్సిపాలిటీలకు కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదని ఆయన విమర్శించారు. బి ఆర్ఎస్ పాలనలోనే దేవరకద్ర ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో అబద్ధం హామీలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడించాలని ఆయన కోరారు. దేవరకద్ర మున్సిపాలిటీలో 12 బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు నిరంతరంగా కృషి చేయాలని ఆయన కోరారు. దేవరకద్ర మొత్తం గులాబీ మయంగా మారిపోయింది. ఈ ప్రచారంలో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి రవి, చైర్మన్ అభ్యర్థి కాటం అనిత, అభ్యర్థులు మండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## 4వ వార్డు బి ఆర్ఎస్ అభ్యర్థి చెరువు మీది నరసింహ జోరు ప్రచారం..

దేవరకద్ర ఫిబ్రవరి 4 : మున్సిపాలిటీ కేంద్రంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్గా బి ఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న చెరువు మీది నరసింహ బుధవారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఉధృతంగా సాగుతున్న మూడవ వార్డు ప్రచారం..

దేవరకద్ర ఫిబ్రవరి 4 దేవరకద్ర మున్సిపల్ ప్రచారంలో భాగంగా బుధవారము 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండ దమయంతి ని భారీ మెజారిటీతో గెలిపించాలని మూడవ వార్డు ఇంచార్జులు మాది రెడ్డి రాఘవేందర్ రెడ్డి , కొండ గోవర్ధన్ రెడ్డి , ఫారుక్ , ప్రజలను కోరారు.ఈ ప్రచారంలో భాగంగా గడపగడపకు వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకొని,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ జానకి..





దేవరకద్ర ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా బుధవారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో గల బాలికల ఉన్నత పాఠశాలను, యుపిఎస్ పాఠశాలను, పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ జానకి, సందర్శించారు. పోలింగ్ కేంద్రాలను పగడ్బందీగా ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను గట్టిగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం కూడా జరుగుతుందని ఆమె తెలిపారు. తదుపరి యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి తదుపరి ఆమె పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఎస్పీ వెంట ఎస్సై నాగన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు...

### ప్యాడ్స్ పంపిణీ చేసిన తుమ్మల యువసేన బాధ్యులు నార్లపాడు శేఖర్...



అశ్వరావుపేట ఆర్సి/ ఫిబ్రవరి04:తుమ్మల యుగంధర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ యుగంధర్ యువసేన బాధ్యులు నార్లపాటి రాజశేఖర్ పంపిణీ చేశారు.తెలంగాణ వ్యవసాయ శాఖ



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ పుట్టినరోజు సందర్భంగా అశ్వారావుపేట పట్టణంలో మైనార్టీ గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్స్ పంపిణీ చేసిన తుమ్మల యుగంధర్ యువసేన బాధ్యులు నార్లపాటి రాజశేఖర్.ఆధ్వర్యంలో పట్టణంలోని రింగ్ రోడ్ సెంటర్లో కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచి సంబరాలు చేసుకున్నారు...ఈ కార్యక్రమం యూత్ నాయకులు నార్లపాటి సర్వేశ్వరరావు, తగరం లక్ష్మనరావు, జి వెంకటేశ్వరరావు, రాంబాబు, ప్రసాద్, సురేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.. నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలి.. సిఐటియు మండల కన్వీనర్ రఘు డిమాండ్..



అశ్వరావుపేట ఆర్సీ/ ఫిబ్రవరి04(:కార్మికులకు హానికరంగా ఉన్న లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను యధాతంగా అమలు చేయాలని ఈనెల 12న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు దమ్మపేట మండల కన్వీనర్ మురహరి రఘు కోరారు. బుధవారం దమ్మపేట మండల కేంద్రంలో సమ్మె విజయవంతం కై మామిడి నర్సరీలు ప్రభుత్వ పాఠశాలలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో గ్రామపంచాయతీ కార్యాలయాలలో సమ్మె నోటీసులు కరపత్రాలు గ్రూప్ సమావేశాలు నిర్వహిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శ్రామిక కష్టజీవులను కార్మిక నిర్వచనం నుండి తొలగించి కార్మిక చట్టాలు అందుకుండా చేస్తున్నారని ఫలితంగా పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే విధంగా లేబర్ కోడ్ లు రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కౌలూరి రామకృష్ణ సూరిబాబు రాముడు సత్యవతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత.. అక్రమార్కులపై పంజా విసిరిన రేంజర్...



అశ్వరావుపేట ఆర్సి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ముష్టిబండ గ్రామ






సమీపంలో అనుమతులు లేని అక్రమణా లారీని నడిపిస్తున్న అక్రమార్కులపై దమ్మపేట ఫారెస్ట్ రేంజర్స్ సింహముల గర్జించారు, ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్ర నుంచి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని, విశ్వాసం ఏమైనా సమాచారంతో మెరుపు దాడి చేశామని తెలిపారు, ఫారెస్ట్ రేంజర్ ని చూసి అక్రమార్కులు భయంతో పరుగులు తీశారని, కొందరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు, చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తాటతీస్తానని హెచ్చరించారు, కనీసం లారీకి ముందలి భాగంలో నెంబర్ ప్లేట్ కూడా లేకపోవడం విడ్డూరంగా ఉందని ఆశ్చర్యపోయారు, అక్రమార్కులు చేతివాటాన్ని ఉపయోగించి లారీ నెంబర్లు మార్పుడితో అధికారులు కళ్ళు కప్పి అక్రమార్కులు ఇసుకను రవాణా చేస్తున్నారని తెలియజేశారు, అక్రమ ఇసుక లారీని ప్రస్తుతం దమ్మపేట ఫారెస్ట్ ఆఫీసులో ఉంచామని, త్వరలోనేడి ఆర్ ఓ ఆఫీస్ కు తరలిస్తామని రేంజర్ తెలియజేశారు, చెట్లు నరికితే ఉపేక్షించేది లేదని, అక్రమాలు చేస్తే ఆగేదే లేదని దమ్మపేట రేంజ్ పరిధి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 11 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అమృత వర్మ ప్రచారం..

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 11 వార్డ్ కౌన్సిలర్గా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అమృత వర్మ, బుధవారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు





వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, అర్జున్ చారి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లెక్కింపు కేంద్రంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ బి.యం సంతోష్

మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు.ఆలంపూర్ మున్సిపాలిటీలో జరుగనున్న ఎన్నికల సందర్భంగా పోలింగ్ సామాగ్రి పంపిణీ,రిసెప్షన్ కేంద్రం,స్ట్రాంగ్ రూమ్,లెక్కింపు కేంద్రాలుగా అలంపూర్ లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎంపిక చేశారు.ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేందుకు వార్డు వారీగా తగిన సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.పోలింగ్ విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన వసతులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రంగా నిల్వ చేసే స్ట్రాంగ్ రూమ్‌లో భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. లెక్కింపు నిర్వహించనున్న హాళ్లను పరిశీలించిన కలెక్టర్, వార్డు వారీగా రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో లెక్కింపు జరగాలని ఆదేశించారు. కౌంటింగ్ హాళ్లలో టేబుల్స్ , సూపర్వైజర్లు మరియు ఇతర సిబ్బంది నియామకంలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, ఇరిగేషన్ ఎస్ఈ రహీముద్దీన్, తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ శంకర్ ఈఈ శ్రీనివాసరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న కారు గుర్తు ప్రచారం



ఆలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన విధానాత్మక పథకాల గురించి కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసిన ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అనంతరం కళ్యాణి లక్ష్మి షాది ముబారక్రైతులకు రైతుబంధు, రైతు బీమామిషన్ భగీరథ త్రాగునీరు సౌకర్యం యువతి విద్యార్థులకు కేసీఆర్ కిట్లగర్భిణీ స్త్రీలకు కేసీఆర్ కిట్మౌలిక సదుపాయాలు, మత్స్యకారులకు వాహనాలుగొర్రెల పంపిణీ మొదలైన ఎన్నో పథకాలు కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ప్రజలకు వివరాలను తెలిపి, కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియజేస్తూ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి వడ్డేపల్లి మున్సిపాలిటీలో గులాబి పార్టీ జెండాను ఎగరవేయాలని ఆయన అన్నారు,.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్ సి.వి. రామన్ యంగ్ జీనియస్ అవార్డులు

సూచిరిండియా ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమం





కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 04( లోకల్ గైడ్ ప్రతినిధి)విద్యార్థుల్లోని సృజనాత్మకత, శాస్త్రీయ దృష్టి మరియు ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా సూచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 33వ సర్ సి.వి. రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షలో విజేతలకు సర్ సి.వి. రామన్ యంగ్ జీనియస్ అవార్డులు 2026 రవీంద్రభారతిలో ఘనంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు .దేశవ్యాప్తంగా, ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని 500కు పైగా పాఠశాలల నుండి 50,000 మంది విద్యార్థులు ఈ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలో పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 20 మందికి బంగారు పతకాలు, 20 మందికి వెండి పతకాలు, 20 మందికి కాంస్య పతకాలు అందజేశారు. అలాగే 450 మంది విద్యార్థులకు జిల్లా స్థాయి సర్టిఫికెట్లు లభించాయి. ఈ యువ ప్రతిభావంతులకు పురస్కారాలను తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ప్రముఖ సినీనటులు శ్రీకాంత్, శివాజీ రాజా, మరియు సూచిరిండియా ఫౌండేషన్ అధినేత లయన్ కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థుల విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులను [illegible] పురస్కారం మరియు గురు బ్రహ్మ అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా సినీనటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ, "ప్రతిభను గుర్తించి గౌరవించడం సమాజానికి ప్రేరణ. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచుతాయి" అన్నారు. అలాగే ఘంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, "గత 33 సంవత్సరాలుగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసి గౌరవిస్తున్న లయన్ కిరణ్ గారి సేవలు ప్రశంసనీయమైనవి. ఈ పథకం భవిష్యత్ భారత నిర్మాణానికి తోడ్పడుతోంది" అని పేర్కొన్నారు. సూచిరిండియా ఫౌండేషన్ అధినేత లయన్ కిరణ్ మాట్లాడుతూ, "ప్రతీ విద్యార్థిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, శాస్త్రీయ దిశగా ప్రోత్సహించడమే మా లక్ష్యం. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యార్థులలో విజ్ఞానవృద్ధి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయి" అని తెలిపారు.కార్యక్రమం చివర్లో విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ, మరిన్ని విజయాలు సాధించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

## ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో కలెక్టర్ సమీక్షా హనుమకొండ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని వెరిఫికేషన్ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ఇరవై పోలింగ్ కేంద్రాలలో 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో బీఎల్వోలు ఓటర్ల జాబితాను ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ చేస్తున్న ప్రక్రియపై వెరిఫికేషన్ అధికారులుగా నియమితులైన జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ చేస్తున్న విధానం, ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, వెరిఫికేషన్ అధికారులుగా పరిశీలించిన అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బీఎల్వోలు ఆయా పోలింగ్ కేంద్రాల వారీగా క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతంగా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని వెరిఫికేషన్ అధికారులకు తెలియజేశారు. బీఎల్వోలుగా ఉన్నవారు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారా లేదా పరిశీలించాలని ఆర్డీవో రాథోడ్ రమేష్ ను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా 2002 ఓటర్ల జాబితాను 2025 జాబితాతో ఎస్ఐఆర్ మ్యాపింగ్ చేయడం లో బీఎల్వోలు కీలకంగా పనిచేసేవిధంగా వెరిఫికేషన్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తక్కువగా ఉన్న 20 పోలింగ్ కేంద్రాలతో పాటు అదనంగా 80 పోలింగ్ కేంద్రాలలో ఈ ప్రక్రియ ను మరింత వేగవంతం చేసేందుకు జిల్లా అధికారులను కేటాయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వెరిఫికేషన్ అధికారులు డీఆర్డీవో మేన శ్రీను, డీఎంహెచ్ వో డాక్టర్ అప్పయ్య, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఉద్యాన శాఖ అధికారి అనసూయ, ఇంచార్జి డీడబ్ల్యూవో విశ్వజ, మెప్మా కో ఆర్డినేటర్ రజితా రాణి, డీఎల్పీవో గంగా భవాని, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల రోడ్లు పరిశీలించిన డి ఆర్ డి ఓ...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నెన్నెల మండలంలోని కోణంపేట,మన్నెగూడెం (బొగంపల్లి)ఆదివాసీ గిరిజన గ్రామాల ప్రజలు గత సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు చేసిన ఫిర్యాదుపై కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం డి ఆర్ డి ఓ కిషన్ గిరిజన గ్రామాలను సందర్శించి పరిశీలించారు.గిరిజన గ్రామాలకు రోడ్డు,కల్వర్ట్ మంజూరు,సిఎం గిరివికాస పథకం క్రింద మంజూరు అయిన బోర్లకు విద్యుత్ లైన్ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్ హై,మన్నెగుడెం సర్పంచ్ మధుకర్,ఎపిఓ నరేష్,ఈసి స్వామి,టిఎ కళ్యాణ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మూగబోయిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,డిసిసి జిల్లా అధ్యక్షులు పి రఘునాథరెడ్డి లు మంగళవారం బి ఫాం లు అందజేశారు.నామినేషన్ల ప్రక్రియ మొదలైన రోజు నుండి ప్రతిరోజు పెద్ద ఎత్తున అభ్యర్థులు వారి అనుచరులు క్యాంపు కార్యాలయం వద్దకు వందల సంఖ్యలో చేరుకుంటు హడావుడిగా ఉండేది.కౌన్సిలర్ అభ్యర్థుల బీఫాం ల పంపకాలు జరగడంతో బుధవారం ఒకసారిగా క్యాంపు కార్యాలయం వద్ద సందడి వాతావరణం కాస్త మూగబోయి నాయకులు కార్యకర్తలు లేకపోవడంతో బోసిపోయింది.ప్రతిరోజు కనీసం పదుల సంఖ్యలోనైనా ఉండే నాయకులు కార్యకర్తలు ఒక్కరు కూడా కనిపించకపోతుండంతో అటుగా వెళుతున్న ప్రజలు ప్రయాణికులు ఆసక్తికరంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వైపు చూస్తుండడం గమనార్హం.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ ఆంజనేయులుకు పీహెచ్.డీ.



పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి పాటంశెట్టి ఆంజనేయులును డాక్టరేట్ వరించింది. 'ఎంచుకున్న ఔషధాల (ఇరినోటెకాన్, సునిటినిబ్) మెరుగైన క్యాన్సర్ నిరోధక సామర్థ్యం కోసం అల్ట్రాసౌండ్- ఆధారిత నానోబబుల్ ఔషధ పంపిణీకి మార్గదర్శనం అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. కొలొరెక్టర్ క్యాన్సర్ చికిత్సలో వైద్యపరంగా ఆమోదించబడిన క్యాన్సర్ నిరోధక మందులు, ఇరినోటెకాన్, సునిటినిబ్ ల చికిత్సా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి డెక్స్ట్రాన్-ఆధారిత, అల్ట్రాసౌండ్-ప్రతిస్పందించే నానోబబుల్లను అభివృద్ధి చేయడంపై డాక్టర్ ఆంజనేయులు పరిశోధన దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం గణనీయంగా మెరుగైన ఔషధ విడుదల, జీవ లభ్యత, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలను, తగ్గిన దైహిక విషప్రక్రియను ప్రదర్శించిందన్నారు. ఈ పరిశోధన ఫలితాలు నానోబబుల్-సహాయ ఔషధ పంపిణీని లక్ష్య, ఉద్దీపనలకు ప్రతిస్పందించే క్యాన్సర్ చికిత్సకు ఒక ఆశాజనక వేదికగా నిర్ధారిస్తాయని, భవిష్యత్తులో క్లినికల్ అనువాదానికి బలమైన సామర్థ్యాన్ని అందిస్తాయని వివరించారు. డాక్టర్ ఆంజనేయులు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 2వ వార్డు ప్రజలకు విప్లవాభి వందనాలతో.




తొర్రూర్ (లోకల్ గైడ్)మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటు వేసే నాఅక్కలు, అన్నలు, చెల్లెలు తమ్ముల్లు ఒక్కసారి ఆలోచించి సమస్యల పట్ల పోరాడే వారికి ఓటు వేయండి. నిత్యం జనంలో ఉండే నాయకున్ని ఎన్నుకోండి. ఈ 2వ వార్డులో డెవలప్మెంట్ కొరకు మా యొక్క పార్టీ అయినా సిపిఎం అభ్యర్థి జమ్ముల శ్రీనివాస్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరుచున్నాను. ఈ వార్డులో గత ఐదు సంవత్సరాల క్రితం కంటాయపాలెం రోడ్డుకు లేబర్ అడ్డ ఉండేది.అక్కడి జనం చాలా ఇబ్బందులు పడుతూ ఉంటే స్కూల్ బస్సులు ట్రాఫిక్ జామ్ అవ్వడం వల్ల ఆ అడ్డను అన్నారం రోడ్డుకు మార్చడం కొరకు చొరవ తీసుకొని కార్మికులందరినీ ఏకం చేసి అన్నారం రోడ్డుకు మార్చిన విషయంలో నేను ఎంతో కృషి చేశాను. అప్పుడు నాకు ఏ పదవి లేదు పదవి ఆశించి ఆ పని చేయలేదు. పదవి లేకుంటేనే పనిచేసిన నాకు 2వ వార్డు కౌన్సిలర్ గా బాధ్యతలు అప్పజెప్పి ప్రజా సమస్యలు వార్డు అభివృద్ధి పట్ల నిత్యం పనులు చేయించుకోవాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తే పగలనకా రాత్రనక 24 గంటలు ఎవరికి ఏ ఆపద వచ్చినా పిలిస్తే పలుకుతా అంటూ మీకు అందుబాటులో ఉంటా. నిత్యం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం జనంలో ఉంటూ ఒక కార్మిక సంఘం నాయకుడిగా తొర్రూరులో సిఐటియు మండల కన్వీనర్ గా ఉంటూ ప్రతి ఒక్క కార్మికుడికి లేబర్ కార్డు విషయంలో. లేబర్ కార్డుకు సంబంధించిన బెనిఫిట్స్ విషయంలో ఎలాంటి సమస్యలు వచ్చినా అర్హులైన కార్మికునికి కచ్చితంగా బెనిఫిట్స్ అందే విధంగా కృషి చేశాను. నేను గెలిచినా ఓడిన ఇకనుంచి ఈ వార్డులో ఏ సమస్యలున్నా వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలను పరిష్కరించేవరకు మిమ్మల్ని అందరిని ఐక్యం చేసి వార్డు డెవలప్ చేస్తాను. రెండో వార్డు ప్రజలందరూ నాపై నమ్మకంతో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుకుంటున్నాను.

## సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా భీమారంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో సామాజిక న్యాయ దినోత్సవం- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్, ప్రతి సామాజిక వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమారంలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహం( ధర్మసాగర్ )లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా




పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, విద్యా సంస్థలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వెనుకబడిన, అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, విద్యా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. బాలికలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని అన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించిన తర్వాతనే బాలికలు వివాహం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులతో సామాజిక న్యాయం, సమానత్వం, సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, హసన్ పర్తి తహసిల్దార్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సంపూర్ణ, వసతి గృహ వార్డెన్ ప్రియాంక, అధ్యాపకులు, కళాశాల వసతిగృహం విద్యార్థినులు పాల్గొన్నారు.

## లెక్కింపు కేంద్రంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. ఆలంపూర్ మున్సిపాలిటీలో జరుగనున్న ఎన్నికల సందర్భంగా పోలింగ్ సామాగ్రి పంపిణీ,రిసెప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, లెక్కింపు కేంద్రాలుగా అలంపూర్ లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేందుకు వార్డు వారీగా తగిన సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన వసతులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రంగా నిల్వ చేసే స్ట్రాంగ్ రూమ్‌లో భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. లెక్కింపు నిర్వహించనున్న హాళ్లను పరిశీలించిన కలెక్టర్, వార్డు వారీగా రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో లెక్కింపు జరగాలని ఆదేశించారు. కౌంటింగ్ హాళ్లలో టేబుల్స్, సూపర్వైజర్లు మరియు ఇతర సిబ్బంది నియామకంలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, ఇరిగేషన్ ఎస్ఈ రహీముద్దీన్, తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ శంకర్ ఈఈ శ్రీనివాసరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## వేణు, రామారావు, కృష్ణ, గోపాల్, మూర్తి పాల్గొన్నారు మరణించిన కనకయ్య కుటుంబానికి 15000 రూపాయలు అందజేసిన అర్. జె. సి,కృష్ణ,



ఖమ్మం జిల్లా( లోకల్ గైడ్ ) 1982 బ్యాచ్ కు చెందిన మాంట్ ఫుట్ హైస్కూల్ చదువుకున్న పూర్వ విద్యార్థులు కనకయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని ఆర్ జె సి కృష్ణ కనకయ్య కుటుంబానికి 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మిరియాల బాలు, శౌరి,శ్రీనివాసరావు, వేణు రామారావు కృష్ణ వేణుగోపాల్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నర్సంపేట మున్సిపాలిటీ ఇంచార్జు

జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి...వెల్లడి



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(లోకల్ గైడ్ న్యూస్):నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 30వార్డులకుగాను నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులను వార్డు ఇంచార్జుగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నియమించారు. 1).వ వార్డు -భాషబోయిన రాజు 9848591669 , 2).వ వార్డ్-తాళ్లపెల్లి రాము9701781279, 3).వ వార్డ్ -ఓరుగంటి రాజు 8096938396, 4).వ వార్డ్- ఆబోతు రాజు 9866173653, 5).వ వార్డ్-పల్లకొండ శ్రీను 9701168652, 6).వ వార్డ్ -బానోతు రమేష్ 9948971318, 7).వ వార్డ్- మల్యాల వినయ్ 9949812662, 8).వ వార్డ్-జల్లి మధు 9951270353, 9).వ వార్డ్ -వడ్డెపెల్లి నర్సింహారములు 94400 05092, 10).వ వార్డ్-ఎర్ర రాజు 9966752054, 11).వ వార్డ్-బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి 9618474658, 12).వ వార్డ్ -గడ్డం ఆంజనేయులు 94409 36037, 13).వ వార్డ్- అజ్మీరా శ్రీను 94401 81610, 14).వ వార్డ్-గుడిపూడి రాధాకృష్ణ 62817 82618, 15).వ వార్డ్ -కట్ల రామచందర్ రెడ్డి 99485 50590 16).వ వార్డ్- తానుగుల అంబేద్కర్ 9885588644 17).వ వార్డ్-అంబాల రాంగోపాల్ 9441304706, 18).వ వార్డ్ -జరుపుల వీరన్న 9848927832, 19).వ వార్డ్-కందకట్ల నాగరాజు 8500313177, 20).వ వార్డ్-రాధారపు అశోక్ 9949740950, 21).వ వార్డ్- తడుక వినయ్ 9908315974, 22).వ వార్డ్ - నాయిని అశోక్ 9701053729, 23).వ వార్డ్- చించేటి క్రాంతికుమార్ 9948411661 24).వ వార్డ్-చెల్పూరి రాజు 9618599510 25).వ వార్డ్ -దుంకాదువ్వ రంజిత్ 9177595028, 26).వ వార్డ్-అచ్చ దయాకర్ 9059035090, 27).వ వార్డ్- వనపర్తి మలయ్య 9848564688, 28).వ వార్డ్- కొంకిస విగ్నేష్ 8099325931, 29).వ వార్డ్- కొంపెల్లి రాజు 9959240335, 30).వ వార్డ్- రేసు శ్రీనివాస్ 9849563400,ఈ వివరాలు బీజేపీ కార్యాలయం నర్సంపేట వారు తెలియజేశారు.

## నేర చేదనలో సీసీ కెమెరాలు కీలకం. - సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి.

- పెద్దేముల్ ఎస్సై పి. శంకర్.




లోకల్ గైడ్/ తాండూర్: నేరాలను చేధించడంలో సీసీ కెమెరాలు ముఖ్య భూమిక పోషిస్తాయని పెద్దేముల్ ఎస్సై పి .శంకర్ తెలిపారు.బుధవారం మండల పరిధిలోని గాజీపూర్ (12) హన్మాపూర్ (12) గ్రామాలలో గ్రామ పెద్దలు, సర్పంచులు అందరు కలిసి 24 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో దొంగతనాలు, దోపిడీలు, హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు, వంటి సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు... నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.కాబట్టి నేర నియంత్రణ కోసం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్ఐ శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి సమరం మిర్యాలగూడ నుండి ప్రారంభమైంది

మున్సిపల్ ఎన్నికల నగరా మోగింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



మిర్యాలగూడ ఫిబ్రవరి 4 (లోకల్ గైడ్ తెలంగాణ )ఏప్రిల్ లో నూతన బడ్జెట్లో మరోసారి లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇచ్చి పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా మిర్యాలగూడ రూరల్ పరిధిలోని గూడూరు వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడారు.అంతకుముందు 200 కోట్ల రూపాయల వ్యయంతో మిర్యాలగూడ కనియోజకవర్గంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ముఖ్యమంత్రి తన ప్రసంగంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది మొదటి సమరం మిర్యాలగూడ నుండి ప్రారంభమైంది.గత రెండేళ్లలో పేదలు, గిరిజన , బడుగు, బలహీన వర్గాలు ,మహిళలు ,యువత కోసం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలపై ప్రజల ఆలోచన చేయాలి.గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు .10 సంవత్సరాలు నిరీక్షించాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మూడు కోట్ల 15 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నాము.అంతకుముందు ఇచ్చిన దొడ్డు బియ్యం మిల్లర్లకు అమ్మకోనడమే కాకుండా దానాకు పనికి వచ్చేది. సన్నబియ్యంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం .దీంతో 50 లక్షల కుటుంబాలు వెలుగు చూస్తున్నాను.గృహ జ్యోతి కింద వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నాము. మిర్యాలగూడ రైస్ బోల్ ఆఫ్ తెలంగాణ గా మారింది.అత్యధికంగా వరి పండించే ప్రాంతం మిర్యాలగూడ.అధునాతన రైస్ మిల్లులు ఇక్కడ ఉన్నాయి .రైతు రుణమాఫీ కింద 25 లక్షల 30 వేల మంది రైతులకు 21,000 కోట్ల రూపాయలు ఇచ్చాము.రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు 6000 చొప్పున ఒకేరోజు 9000 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసాం. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే మరోసారి రైతు భరోసా నిధులు రైతులకు ఖాతాలో వేస్తాము.దేశంలోనే లక్ష 10,000 కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం .ప్రతి సంక్షేమ పథకం ఆడబిడ్డలకు అందిస్తున్నాం . పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఒకటి 200 కోట్లతో నిర్మిస్తున్నాం .ఇలా రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కోట్లతో 100 పాఠశాలలు నిర్మిస్తున్నాం.గతంలో ప్రభుత్వం ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన పాపాన పోలేదు.తమ ప్రభుత్వం మొదటి విడతలోనే నియోజకవర్గానికి 22,500 కోట్ల తో నియోజకవర్గానికి 3500 చొప్పున నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాము. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలందరూ మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు కావాలని అడుగుతున్నారు .ఏప్రిల్ లో నూతన బడ్జెట్ లో లక్షలాది ఇండ్లను పేదవారికి ఇచ్చి పేదల ఆత్మగౌరవం పెంచేందుకు బాధ్యత తీసుకుంటున్నాం .రాష్ట్రం లోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం .2 ఏళ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తాం.70 వేల మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చాం .మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, స్వయం సహాయక సంఘాల మహిళలను1000 బస్సులకు యజమానులను చేశాం.27 వేల కోట్ల రూపాయలను జీరో వడ్డీకి మహిళలకు రుణాలు ఇప్పించాం.రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో 17472 కోట్ల రూపాయలు ఖర్చు చేసాము. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మున్సిపాలిటీలలో 2028 కోట్లు ఖర్చు చేశాం.భవిష్యత్తులో వేలాది కోట్ల రూపాయలను తెచ్చి అభివృద్ధి చేస్తాం .రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడారు.సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు మిర్యాలగూడ అభివృద్ధికి నూతన మంజురీలకు పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బాలు నాయక్ ,వేముల వీరేశం, పద్మావతి రెడ్డి, వంశీకృష్ణ, కుందూరు జైవీర్ రెడ్డి, వేముల వీరేశం, మందుల సామెల్, పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ,తదితరులు ఉన్నారు.



# యధావిధిగా యూరియా కష్టాలు రైతన్నల కష్టాలు తీరేది ఎన్నడు...?



(ఎల్లనూరు) : మండలంలో రైతన్నలకు యూరియా కష్టాలు మళ్లీ మొదలయ్యాయి రబీలో సాగు చేసే పంటకు యూరియా వాడకం అధికంగా ఉంటుంది మండలంలో సాగు చేసే పంటలు వరి మొక్కజొన్న కావడంతో రైతులకు 15 నుంచి 20 రోజుల వ్యవధిలోనే యురియా వాడకం ఉంటుంది మండలంలో సుమారుగా 500 హెక్టార్లలో వరి, 1500 హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేస్తున్నారు ఈ పంటలతో పాటుగా చీని అరటి ఎరువులతో పాటు యూరియా వాడతారు రైతులు ఎరువుల దుకాణాల చుట్టూ తిరుగుతున్నారే తప్ప ఫర్టిలైజర్స్ డీలర్లు ఒక కాంప్లెక్స్ బస్తా కొంటేనే ఒక యూరియా బస్తా ఇస్తామంటూ నిబంధనలు పెడుతున్నారు అదేగాక సహకార సొసైటీలో 3,యురియా బస్తాలు ఉన్నా కూడా అవి ఆల్రెడీ మేము వేరే వాళ్లకు చెప్పామంటూ ఒక రైతును వెనక్కి పంపడం జరిగింది చివరకు ప్రభుత్వ సహకార సొసైటీ కూడా ఈ నిబంధనలు అమలు చేయడం రైతులను తీవ్ర ఇబ్బందులను గురి చేస్తున్నారు ఒక బస్తా యురియా 250 రూపాయలు కాగా కాంప్లెక్స్ ఎరువుల కోసం 1600 నుంచి 1800 రూపాయల వరకు అధిక ధరలు పెట్టి కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు యూరియా కొరత పైన ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి వెంటనే రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని మండల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజా పక్షపాతి అమిలినేని.. ఇచ్చిన మాట కోసం సొంత నిధులతో ప్రజల దాహం తీర్చిన ఎమ్మెల్యే!

మొన్న మాటిచ్చారు.నేడు అమలు పరిచారు.




కళ్యాణదుర్గం ఫిబ్రవరి 4:కళ్యాణదుర్గం రాజకీయ నాయకులు ఎన్నికలప్పుడు మాటలు ఇవ్వడం సహజం, కానీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలోనే అసలైన నాయకత్వం కనిపిస్తుంది. ఆ బాటలోనే నడుస్తూ కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు తన మాటపై ఉన్న నిబద్ధతను చాటుకున్నారు.మాటిచ్చారు.. మడమ తిప్పలేదు :గత కొద్ది రోజులుగా మాకొడికి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను ఇటీవల గ్రామ పర్యటనలో ప్రజలు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు దృష్టికి తీసుకువచ్చారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న సురేంద్ర బాబు, తక్షణమే నీటి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు.సొంత ఖర్చులతో సేవా యజ్ఞం:ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా.సాధారణంగా ప్రభుత్వ నిధులు మంజూరు కావడానికి సమయం పడుతుంది. కానీ, ప్రజల దాహం తీర్చడం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో, ఎమ్మెల్యే ఏమాత్రం ఆలోచించకుండా తన సొంత నిధులతో ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. మంగళవారం నుంచి గ్రామంలోని ప్రతి ఇంటికి నేరుగా ట్యాంకర్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించే ప్రక్రియను ప్రారంభించారు.ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించే ఇలాంటి నాయకుడు ఉండటం తమ అదృష్టమని గ్రామ పెద్దలు కొనియాడారు.గ్రామస్తుల ఆనందం:ఎండలు ముదురుతున్న తరుణంలో, పిలవగానే పలికి తమ కష్టాన్ని తీర్చిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి మాకొడికి గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# ఏజీపీగా నియమితులైన సీనియర్ న్యాయవాది, కాపు సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల ఆదినారాయణ కు లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



ఫిబ్రవరి 4, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా ప్రతినిధి జి ఎస్ రాజు : సత్తెనపల్లి కోర్టుల పరిధిలో కొంతమంది జూనియర్ న్యాయవాదులకు సరైన ప్రాక్టీస్ లేకపోవడంతో పాటు నివేశ స్థలాలు లేక ఇబ్బంది పడతామన్నారని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వాధికారులతో మాట్లాడి స్థలాలు మంజూరులో చొరవ చూపాలని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సీనియర్ న్యాయవాది, కాపు సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల ఆదినారాయణ ఏజీపీగా నియమితుని సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదులకు నివేశ స్థలాల ప్రతిపాదన దశాబ్దాల నుంచి ఉన్నా మాటలు, వినతిపత్రాలకే పరిమితమైయ్యాయని మీరేనా చొరవ చూపి మంజూరు అయ్యేలా చూడాలని ఆయన సూచించారు. సుదీర్ఘ కాలం పాటు న్యాయవాదుల వృత్తుల్లో కొనసాగుతూ ఎంతోమంది కక్ష దారులకు న్యాయం చేసిన బత్తుల ఆదినారాయణ కు ఏజీపీ గాలినియమించడం శుభ పరిణామమని అయన కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఎజీపీని పూలమాలతో పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కన్నె దార హనుమయ్య, సయ్యద్ అబ్దుల్ రహీం, దివ్వెల శ్రీనివాసరావు, షేక్ జానీ ఖాజావలి, సందెపోగు బాబురావు, నాయకులు కారుమంచి గంగరాజు, ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ పల్నాడు జిల్లా ఇంచార్జి జి.ఎస్.రాజు, న్యాయవాది గుమస్తాలువలేటి రవి, కోర బండి రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తను పరామర్శించిన ధర్మతేజ

## సమయం ఏదైనా వెంటనే స్పందించే నాయకుడు ధర్మతేజ




కళ్యాణదుర్గం ఆర్టీఐ ఫిబ్రవరి 4:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం కరిగానిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గొల్ల హరిప్రసాద్ ఆత్మహత్యకు ప్రయత్నించి అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకుని హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ.ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరిన ధర్మతేజ.

# ఎంపీపిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేపకంపల్లి ఎంపీటీసీ బోల్నేడి. కనకదుర్గ



కారంపూడి, ఫిబ్రవరి 4, ఆర్ టి ఐ ఎక్స్ప్రెస్ న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జి ఎస్ రాజు :కారంపూడి మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక బుధవారం జరిగింది. ఎన్నికల అధికారిగా పల్నాడు జిల్లా పరిశ్రమల శాఖ డైరెక్టర్ నవీన్ కుమార్ ను ఎన్నికల అధికారిగా నియమించారు. ఈ మేరకు ఎంపీపి ఎన్నికకు సంబంధించి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మొత్తం 15 మంది ఎంపీటీసీ లకు గాను 11 మంది ఎంపీటీసీ లు సమావేశానికి హాజరయ్యారు. ఎంపీపి అభ్యర్థిగా వేపకంపల్లి టీడీపీ ఎంపీటీసీ బోల్నేడి. కనకదుర్గ పేరును గాదెవారిపల్లి ఎంపీటీసీ సైదారెడ్డి ప్రతిపాదించగా ఒప్పిచర్ల ఎంపీటీసీ పిన్నెల్లి. అనంతరామయ్య బలపర్చరు. మిగిలిన టీడీపీ వైసీపీ సభ్యులు అందరు కనకదుర్గ కు మద్దత్తు పలకడంతో వేపకంపల్లి టీడీపీ ఎంపీటీసీ కనకదుర్గ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నియామకపత్రాన్ని ఆమెకు అందించారు. కనకదుర్గ ఎన్నిక పట్ల మండలంలోని పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కారంపూడి మండల పరిషత్ లో ఎక్కువ స్థానాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఉండగా టీడీపీ అభ్యర్థి గెలుపొందటం విశేషం. అంతేకాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో కారంపూడి మండలానికి సంబంధించి ఎంపీటీసీ లు ఎన్నిక అవ్వడం ప్రజల మద్దత్తుతో కాకుండా దొడ్డిదారిన ఎంపీటీసీ లుగా ఎన్నిక అవ్వడంతో పార్టీ నైతిక విలువలను పక్కనపెట్టి వైసీపీ ఎంపీటీసీ లు పక్కదారి పడుతున్నారని ఇలాంటి వైసీపీ నాయకుల వలన పార్టీ మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని వైసీపీ కార్యకర్తలు భావిస్తున్నారు. కారంపూడి మండలంలో వైసీపీ టీడీపీ దోస్త్ మేర దోస్త్ అంటూ ఒకరిని ఒకరు సహకరించుకుంటూ నాయకులు ,ప్రజాప్రతినిధులు సైతం టీడీపీ నాయకులతో కుమ్మక్కు అవుతుంటే సామాన్య ప్రజలు, సామాన్య కార్యకర్తలు మాత్రం ఇప్పటికే ఇబ్బందులు పడుతునే ఉన్నారు. ఇలాంటి వారికా పిన్నెల్లి పదవులు ఇచ్చిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇటీవల కారంపూడిలో మైనారిటీ సామజికవర్గానికి చెందిన ఓ విలేకరి షాపును టీడీపీ నాయకులు దౌర్జన్యంగా కూల్చేవేస్తె వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్ష పదవిలో ఉన్న ఎంపీటీసీ ఆ విషయాన్నీ ఖండించకపోగా ఎంపీపి ఎన్నికలలో టీడీపీకి మద్దత్తు పలకడంతో వైసీపి కి చెందిన మైనారిటీ వర్గాలు సైతం ఆ ఎంపిటీసీ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిన్నెల్లి సోదరులను అనరాని మాటలు అని దౌర్జన్యం చేస్తే సదరు విషయాన్నీ ఖండించడం చేతకాని వైసీపీ నాయకులు, ఎంపీటీసీలు పిన్నెల్లి సోదరుల పేర్లు చెప్పుకొని చలామణి అవుతున్న కొందరు నాయకులు ఎంపీపి ఎన్నికలలో టీడీపీకి మద్దత్తు పలకడం పట్ల కారంపూడిలో రాజకీయలు ఇలా ఉంటాయా అంటూ ప్రజలు ముక్కు పై వేలు వేసుకుంటున్నారు. ఇదే ఎంపీటిసిలు గతంలో టీడీపీ వారు వైసీపీ ఎంపీపి పై అవిశ్వాసం పెడితే అప్పుడు కూడా టీడీపీకి మద్దత్తు పలికినప్పటికీ పార్టీ అధిష్టానం వారిని పార్టీ నుంచి బహిష్కరించకుండా పార్టీ పదవులు ఇచ్చి గౌరవించింది. ఇప్పటికైనా వైసీపీ అధిష్టానం ఇలాంటి గోడ మీద పిల్లుల పట్ల అప్రమత్తంగా ఉండి పార్టీ వారి పై చర్యలు తీసుకోకపోతే రానున్న కాలంలో మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మనుగడ కోల్పోయే అవకాశం ఉందని వైసీపీ కార్యకర్తలు భావిస్తున్నారు.

# మహా రుద్రాభిషేక ఏర్పాట్ల పరిశీలనలో దేవినేని ధర్మతేజ



కళ్యాణదుర్గం ఫిబ్రవరి 4:మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో గల నీరు ప్రగతి పార్కో ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న మహా రుద్రాభిషేకంకు సన్నాహాలు శరవేగంగా కొనసాగుతున్నాయి.ఈ మహా ఆధ్యాత్మిక కార్యక్రమంలో 10,800 మంది భక్తులతో అరుణాచలేశ్వర స్వామి అర్చకులచే రుద్రాభిషేకం నిర్వహించనుండగా,దీనికి ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యం వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో రుద్రాభిషేకానికి చేపడుతున్న ఏర్పాట్లను చల్లా లక్ష్మీప్రసాద్తో కలిసి దేవినేని ధర్మతేజ స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ మహా రుద్రాభిషేకం జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భక్తుల దృష్టిని ఆకర్షించేలా జరగనుందని నిర్వాహకులు తెలిపారు. శివభక్తులతో పార్క్ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో మార్మోగనుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అక్షర లోకానికి అండగా.. పాఠశాల అభివృద్ధికి నెల జీతం విరాళం !

**శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పిలుపుతో ముందుకొస్తున్న సామాజిక స్పృహ కలిగిన వారు**

కళ్యాణదుర్గం ఫిబ్రవరి 4:మాకొడికి ఉపాధ్యాయ దంపతుల ఉదారత: ఆదర్శంగా నిలిచిన తిప్పేస్వామి, రామాంజినమ్మ

**శెట్టూరు:**





పుట్టిన ఊరి రుణం తీర్చుకోవాలన్నా.చదువుకున్న బడి బాగుండాలన్నా ధైర్యం ఉండాలి, అంతకంటే మిన్నగా విశాలమైన హృదయం ఉండాలి. మాకొడికి గ్రామానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు ఆది ఆంధ్ర తిప్పేస్వామి, డి.రామాంజినమ్మ సరిగ్గా అదే చేసి చూపించారు. తమ గ్రామ పాఠశాల అభివృద్ధి కోసం తమ ఒక నెల జీతం ₹59,930/- లను విరాళంగా ప్రకటించి అందరినీ అబ్బురపరిచారు.ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి పిలుపుతో ముందడుగుస్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాఠశాలల అభివృద్ధి కోసం ఇచ్చిన పిలుపుకు స్పందించిన ఈ దంపతులు, తక్షణమే తమ వంతు సాయాన్ని అందించడానికి ముందుకు వచ్చారు. తెలుగు ఉపాధ్యాయుడిగా తిప్పేస్వామి ,అంగన్వాడీ టీచర్గా రామాంజినమ్మ నిత్యం పిల్లల భవిష్యత్తు కోసం శ్రమిస్తూనే, ఇప్పుడు పాఠశాల రూపురేఖలు మార్చడానికి ఆర్థికంగా చేయూతనివ్వడం ఒక శుభపరిణామమని గ్రామస్థులు కొనియాడుతున్నారు.బహుముఖ ప్రజ్ఞాశాలి.సేవా తత్పరుడుఆది ఆంధ్ర తిప్పేస్వామి కేవలం ఉపాధ్యాయుడిగానే కాకుండా, ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ కళాకారుల సంఘ అధ్యక్షులుగా కూడా సేవలు అందిస్తున్నారు. కళల పట్ల మమకారం, సామాజిక సేవా దృక్పథం ఉన్న ఆయన, తన భార్యతో కలిసి తీసుకున్న ఈ నిర్ణయం ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు, గ్రామస్తులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది."మేము చదువుకున్న,మేము పనిచేస్తున్న ఈ గ్రామం అభివృద్ధి చెందాలి. మా విద్యార్థులకు మెరుగైన వసతులు అందాలి అన్నదే మా ఆకాంక్ష.ఆది ఆంధ్ర తిప్పేస్వామి దంపతులుప్రశంసల జల్లుపాఠశాల పట్ల వారు చూపిన ఈ మమకారాన్ని చూసి గ్రామ ప్రజలు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యా కమిటీ సభ్యులు దంపతులను ఘనంగా అభినందించారు. విద్యావంతులు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ సంస్థలకు దీటుగా తయారవుతాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# మెప్మా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాయ్ రాస్తా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి, ఫిబ్రవరి పల్నాడు జిల్లా ప్రతినిధి జి ఎస్ రాజు :28వ స్వయం సహాయక సంఘాలకు నాలుగు కోట్ల ఏనబైలక్షల యాభై వేల రూపాయల చెక్కును మొదటి రెండవ మరియు మూడవ విడత వీధి విక్రయదారులకు పీఎంస్వానిధి పథకం కింద ముప్పై ఏడు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు, 100మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు ముద్ర యోజన స్వయం సిద్ధ కింద రెండు కోట్ల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఆడబిడ్డలను అక్కా చెల్లమ్మలను సామాజికంగా ఆర్థికంగా పైకి తీసుకువచ్చి వారి కాళ్లపై వాళ్లు సొంతంగా వ్యాపారాలను చేసుకుని ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని మహిళా సాధికారత మహిళ స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారని మహిళలు ఐదు రకాల బస్సుల్లో ఫ్రీ జర్నీ చేసే వెసులు బాటు కల్పించిందని,రోజు పనిచేసే మహిళలకు విద్యార్థినులకు చిన్నపాటి మహిళ ఉద్యోగస్తులకు ఉచిత బస్సు పథకం ద్వారా ప్రయాణ ఖర్చులు,ారం తగ్గుతుంది అని మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. తల్లికి వందనం,దీపం-2, స్త్రీ శక్తి పథకాల ద్వారా మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కృషి చేసిందనితల్లికి వందనం బాలికల విద్యకు ఎంతో ప్రోత్సాహకంగా నిలిచిన పథకం తల్లికి వందనం పేదరికంలో ఉన్న కుటుంబాలు బాలికలను ఉన్నతంగా చదివించాలని ఆలోచనలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం అమలు చేసి ఆడబిడ్డల చదువుకి అండగా నిలిచారని దీపం పథకం ద్వారా మహిళలు వంటింటి కష్టాలను కూటమి ప్రభుత్వం దూరం చేసిందని దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి మూడు ఎల్పిజి సిలిండర్లు ఉచితంగా ఇవ్వటంతో మధ్యతరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గిందనిఆడబిడ్డ నిధి పి ఫోర్ కు అనుసంధానం చేసిన ఆడబిడ్డ నిధి పథకంతో పేద కుటుంబాల్లో ఉన్న మహిళలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని సొంతగా వ్యాపారాలు స్వయం ఉపాధికి వెసులుబాటు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎన్నికల హామీల్లో భాగంగా చెప్పిన విధంగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు భరోసాగా నిలిచారని గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్వాడీలకు ఒకటో తేదీన వేతనాలు అందుతున్నాయని గ్రామైక్య మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా మూడు లక్షల నుంచి 20 లక్షల వరకు మహిళలకు రుణాలు అందిస్తున్నాం అని రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రెండున్నర లక్షల మహిళలని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సేవా పథంలో తుమ్మల అభిమానులు...

- తుమ్మల యుగంధర్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు అల్పాహార వితరణ
- మంత్రి స్వగ్రామం గండుగులపల్లిలో ఘనంగా వేడుకలు
- 22 రోజుల పాటు 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం..

అశ్వరావుపేట ఆర్సి / ఫిబ్రవరి04:తమ అభిమాన నాయకుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానులు సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. మంత్రి స్వగ్రామమైన గండుగులపల్లిలో బుధవారం అభిమానుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు.పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో, గండుగులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు అభిమానులు పౌష్టికరమైన అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ.. తుమ్మల యుగంధర్ ప్రజాసేవలో తన తండ్రి అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కేవలం ఒక్క రోజుతో ముగించకుండా, వరుసగా 22 రోజుల పాటు ఈ అల్పాహార వితరణ కొనసాగిస్తామని వారు సంకల్పించారు.ఈ సందర్భంగా అభిమానులు పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి యుగంధర్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యల అచ్యుతరావు, పైడి వెంకటేశ్వరరావు,యర్రా వసంతరావు,కె. వి. సత్యనారాయణ కాసాని నాగప్రసాద్, పైడి సాయి మరియు గండుగులపల్లి గ్రామ పెద్దలు, తుమ్మల యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తమ నాయకుడిపై ఉన్న ప్రేమాభిమానాలను ఇలా సేవా కార్యక్రమాల రూపంలో చాటుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# బిజెపి అభ్యర్థి యాదమ్మ గెలుపుకై ఇంటింటి ప్రచారం..



దేవరకద్ర మున్సిపాలిటీలో 11 వ వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి యాదమ్మ గెలుపు కోసం బుధవారము మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఆమెకు మద్దతుగా మాజీ సర్పంచ్ కొండ విజయలక్ష్మి ఇంటింటా ప్రచారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వారు ఇంటింటికి ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తమకు అవకాశం ఇవ్వాలని వారు కోరారు. ఈ ప్రచారంలో నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ దినోత్సవం...



అశ్వరావుపేట ఆర్సి/ ఫిబ్రవరి04 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట తాసిల్దార్ కార్యాలయంలో సోషల్ జస్టిస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దమ్మపేట తాసిల్దార్ కొప్పుల రామ్ నరేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, మండలపల్లి సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామ్ నరేష్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు, న్యాయం అందాల అన్నది ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఎటువంటి వివక్ష లేని సమాజ స్థాపనకు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బిజెపి అధ్యక్షురాలిగా ఒక్క మహిళ లేదు : ఖర్గే



న్యూఢిల్లీ : రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వంపై రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. సభలో బుధవారం ఆయన మణిపూర్‌పై మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో 200 మంది చనిపోయారు. 70 వేల మంది నిరాశ్రయులయ్యారు. మణిపూర్‌ను ఓ మిలటరీ జోన్‌గా మార్చేశారు అని ఖర్గే ఆరోపించారు. ఈ సందర్భంగా ఖర్గే మోడీని ఎద్దేవా చేశారు. 'పోర్చుగల్ నుంచి భారతదేశానికి రావడానికి వాస్కోడిగామాకు 11 నెలలు పట్టిందని చరిత్ర చెబుతుంది. స్పెయిన్ నుంచి ఉత్తర అమెరికాకు చేరుకోవడానికి కొలంబస్‌కు రెండు నెలలు పట్టింది. కానీ విషాదమేమిటంటే దేశంలో ఉన్న మణిపూర్ రాష్ట్రానికి చేరుకోవడానికి మన ప్రధానికి రెండేళ్లు పట్టింది' అని ఖర్గే చురకలంటించారు. అలాగే ఆయన సభలో కులగణన అంశాన్ని లేవనెత్తారు. కులగణనకు సంబంధించి ఇప్పటివరకు రోడ్‌మ్యాప్ లేదు. ఏ రాజకీయ పార్టీలను, రాష్ట్రాలను లేదా నిపుణలను సంప్రదించలేదు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎస్టీ, ఎస్టీల పరిస్థితిని మెరుగుపరచడానికి చర్యలు తీసుకున్నాయి. ఇప్పుడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఎస్టీ,ఎస్టీల అభివృద్ధి కోసం చేపట్టిన పథకాల్ని నీరుగార్చింది. ఈ పథకాలకు బడ్జెట్‌లో నిధులు తక్కువగా కేటాయించింది. కేటాయించిన డబ్బు కూడా ఖర్చు చేయడం లేదు అని ఖర్గే ఆరోపించారు. బిజెపికి ఒక్క మహిళ కూడా పార్టీ అధ్యక్షురాలిగా లేరు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉండి 60 సంవత్సరాలు అయింది. ఆ కాలంలో చాలామంది మహిళలు మహిళాసాధికారతకు చిహ్నాలుగా మారారు. బెజెపి పార్టీ అధ్యక్షురాలిగా ఒక్క మహిళను కూడా ఎన్నుకోలేదు. వంద సంవత్సరాలలో ఆర్‌ఎస్‌ఎస్‌కు మహిళా చీఫ్ లేరు అని ఖర్గే ఎత్తిచూపారు.

## జేఈఈ మెయిన్ 2026 ప్రావిజినల్ ఆన్సర్ కీ విడుదల




అమరావతి : జేఈఈ మెయిన్ 2026 (సెషన్-1) ప్రావిజినల్ ఆన్సర్ కీ బుధవారం విడుదలయ్యింది. జనవరి 21 నుంచి 29వ తేదీ వరకు జేఈఈ మెయిన్ పరీక్షలను నిర్వహించారు. పేపర్ -1కు సంబంధించిన ప్రావిజినల్ ఆన్సర్ కీ, రెస్పాన్స్ షీట్లను ఎన్‌టీఏ అధికారులు ఈరోజు మధ్యాహ్నం విడుదల చేశారు. ఈ కీపై నేటి నుంచి ఫిబ్రవరి 6వ తేదీ రాత్రి 11.50గంటల వరకు అభ్యంతరాలు తెలపవచ్చున్నారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ప్రావిజినల్ ఆన్సర్ కీపై అభ్యంతరాలు తెలపడానికి అభ్యర్థులు ఒక్కో ప్రశ్నకు రూ.200 చొప్పున (నాన్ రిఫండ్) చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన అనంతరం తుది కీ విడుదల చేసి ఫిబ్రవరి 12 నాటికి ఫలితాలు ప్రకటించనున్నారు. జేఈఈ మెయిన్ పేపర్ -1 పరీక్షను దేశవ్యాప్తంగా దాదాపు 13 లక్షల మందికి పైగా విద్యార్థులు రాసిన సంగతి విదితమే.

## నిర్లక్ష్యం వద్దు ..శరీరం చెప్పే మాట వినండి



హైదరాబాద్ : శరీరంలో వచ్చే మార్పులు గమనించాలని.. నిర్లక్ష్యం చేయకూడదని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. నేడు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ... క్యాన్సర్‌పై అందరిలోనూ అవగాహన రావాలన్నారు. గతంలో తన స్నేహితుడు ఒకరు క్యాన్సర్ బారిన పడితే వెంటనే గమనించి వైద్యం తీసుకున్నాడని, దాన్ని నివారించగలిగాం అని.. ఇప్పుడు పదేళ్ల నుంచి హాయిగా ఉంటున్నాడని తెలిపారు. శరీరం చెప్పే మాట అందరూ వినాలి అని అన్నారు. తనకు క్యాన్సర్ రాదులే అని నిర్లక్ష్యం చేయకూడదు అని సూచించారు. మన అలవాట్లు, వాతావరణం, వంశపారంపర్యంగా కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మొదటి దశలోనే దాన్ని గుర్తిస్తే 90 శాతం తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. అమ్మాయిలకు చిన్న వయసులోనే వ్యాక్సిన్‌లు వేయిస్తే కొన్నిరకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడొచ్చునన్నారు. మహిళలు కూడా జాగ్రత్తగా ఉండాలని కోరారు. వ్యాక్సిన్‌లు తీసుకోవాలని, అందరూ జీవనశైలిలో మార్పులు చేసుకుని ఆరోగ్యకరమైన వాటిని తినాలి అని చిరంజీవి హితవు పలికారు. భవిష్యత్తులో క్యాన్సర్‌పై అవగాహన కోసం తాను షార్ట్‌ఫిల్మ్‌లు తీయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు చిరంజీవి చెప్పారు. అది తన బాధ్యత అని అన్నారు. అందరూ జాగ్రత్తగా ఉంటూ ఈ మహమ్మారిని తరిమికొట్టాలని చిరంజీవి పిలుపునిచ్చారు.ు

## రాహుల్ గాంధీ - రవ్‌నీత్ బిట్టుల మధ్య మాటల యుద్ధం



న్యూఢిల్లీ : పార్లమెంటు ఆవరణలో రాహుల్‌గాంధీ- కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ బిట్టుల మధ్య మాటల యుద్ధం జరిగింది. రాహుల్ రవ్‌నీత్‌ని ద్రోహి అంటే.. రవ్‌నీత్ దేశ్‌కా దుష్మన్ అని వ్యాఖ్యానించారు. యూరోపియన్ యూనియన్, అమెరికాతో భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందాలపై పార్లమెంటులో చర్చకు పెట్టాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు బుధవారం పార్లమెంటు మకర ద్వార్ వద్ద నిరసన చేపట్టారు. ఈ క్రమంలో రవ్‌నీత్ బిట్టు ఎంపీలు నిరసన వైపుగా వచ్చారు. ఆ సమయంలో రాహుల్ రవ్‌నీత్ బిట్టుతో 'హలో బ్రదర్, నా దేశ ద్రోహి మిత్రమా.. మీరేమీ చింతించకండి.. మీరు తిరిగి (కాంగ్రెస్‌లోకి) వస్తారు అని అంటూ కరచాలనం చేయడానికి చేయనందించారు. అయితే రవ్‌నీత్ బిట్టు రాహుల్ చేయి అందుకోవడానికి తిరస్కరించారు. రాహుల్ మాటలకు స్పందనగా.. రవనీత్ బిట్టు రాహుల్‌ని దేశ్ కే దుష్మన్ (రాష్ట్రానికి శత్రువు) అని అన్నారు. పైగా నిరసన చేస్తున్న ఎంపీలను ఆయన ఎగతాళి చేశారు. నిరసన చేస్తున్న ఎంపీలనుదేద్దశించి 'వారు యుద్ధంలో గెలిచినట్లుగా కూర్చున్నారు' అని హేళన చేశారు. కాగా, రవ్‌నీత్ బిట్టు 2024లో కాంగ్రెస్‌ని వదిలి బిజెపిలోకి చేరారు.

# పదేళ్లఅభివృద్ధి.. రెండేళ్ల వైఫల్యం

## పురపోరులో ఇదే ఎజెండాతో ప్రజల వద్దకు బీఆర్ఎస్

హైదరాబాద్ : మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల ఘట్టం ముగియడంతో ప్రచార పర్వంపై బీఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించాలని, ప్రచార ఆర్భాటం లేకుండా స్థానిక నేతలు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ఎన్నికల ప్రచారం చేయాలని నిర్ణయించింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన స్థానిక అభివృద్ధి, రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రధాన ఎజెండాగా తీసుకుని ప్రజల వద్దకు వెళ్లాలని నిర్ణయించింది. ఇప్పటికే మున్సిపల్ ఎన్నికల్లో సమన్వయం కోసం వార్ రూమ్ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రచార పర్యవేక్షణ బాధ్యత పార్టీ సమన్వయకర్త లకు అప్పగించింది.

116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేష న్లకు కలిపి మొత్తం 125 మంది సమన్వయకర్తలుగా నియమించింది. అవసర మైన చోట మరికొంత మందిని కూడా సమన్వయ కర్తలుగా నియమించడంపై కసరత్తు జరుగుతోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావులు అవసరమైన చోట కార్నర్ మీటింగ్‌లు, రోడ్ షోల్లో పాల్గొనే అవకాశముందని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

### క్యాంప్‌ను వీడిన కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థులు

నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు ముగిసింది. ఈ నేపథ్యంలో పార్టీ అభ్యర్థులు బరి నుంచి తప్పుకుని కాంగ్రెస్ ఏకగ్రీవా లకు సహకరించకుండా ఉండేందుకు బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో కోస్గి, కొడంగల్, మద్దూరు మున్సి పాలిటీల్లో ఒత్తిళ్లు తీవ్ర స్థాయిలో వచ్చినట్లు పార్టీ నేతలు తెలిపారు. దీంతో పార్టీ అభ్యర్థులను కాపాడు కునేందుకు బీఆర్ఎస్ పార్టీ మూడు మున్సిపాలిటీ ల్లోని అభ్యర్థులను రెండు రోజులుగా ఓ రహస్య ప్రదేశానికి తరలించారు. మంగళవారం




మధ్యాహ్నం నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసిన తర్వాత బీఆర్ఎస్ అభ్యర్థులు క్యాంప్‌ను వీడి తమ ఇళ్లకు చేరుకుని ప్రచారాన్ని ప్రారంభించారు.

### ఉభయ కమ్యూనిస్టులతో స్థానిక పొత్తులు

కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షంగా ఉన్న సీపీఐతోపాటు సీపీఎం పార్టీతోనూ బీఆర్ఎస్ పలు చోట్ల అవగా హన కుదుర్చుకుంది. మహబూబాబాద్, భువన గిరి, చౌటుప్పల్, క్యాతనపల్లి, బెల్లంపల్లితో పాటు నల్గొండ, మంచిర్యాల, కొత్తగూడెం కార్పొరేషన్ల పరిధిలో స్థానిక రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఒకటీ అరా స్థానాలను ఉభయ కమ్యూ నిస్టు పార్టీలకు బీఆర్ఎస్ కేటాయించింది. సీపీఐ ఎమ్మెల్యే ఉన్న కొత్తగూడెంలో సీపీఐ, సీపీఎం బీఆర్ఎస్‌తో అవగాహన కుదుర్చుకున్నాయి.

### ఒకటీ అరా వార్డులు ఏకగ్రీవం

కాంగ్రెస్ నుంచి ఎదురైన బెదిరింపులు, ఒత్తిళ్లతో ఒకటీ అరా వార్డుల్లో తమ పార్టీ అభ్యర్థులు బరి నుంచి తప్పుకున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. రామగుండం, మహబూబ్‌నగర్ మున్సి పల్ కార్పొరేషన్ల పరిధిలోని ఒక్కో వార్డులో బీఆర్ ఎస్ అభ్యర్థులు చివరి నిమిషంలో పోటీ నుంచి తప్పుకుని కాంగ్రెస్ ఏకగ్రీవాలకు మార్గం సుగమం చేశారు. యాదగిరిగుట్ట, పరకాల, చౌటుప్పల్, మెదక్ మున్సిపాలిటీల్లో ఒక్కో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థులు తమ నామినేషన్ విత్‌డ్రా చేసుకోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పదో వార్డు అభ్యర్థిని బెదిరించి పోటీ నుంచి వైదొలిగేలా చేశారని బీఆర్ఎస్ ఆరోపించింది.

# సమగ్ర విచారణ జరపాలి





మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. ఈ ప్రమాదంలో ఆయనతో పాటు ఇద్దరు విమాన సిబ్బంది, పవార్ వ్యక్తిగత భద్రత సిబ్బంది ఒకరు మరణించారు. బుధవారం ఉదయాన్నే జరిగిన ఈ దుర్ఘటన మహారాష్ట్ర ప్రజలను దిగ్భ్రాంతిలో ముంచగా, దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పొగమంచు కారణంగా దారి సరిగ్గా కనపడకపోవడంతో పవార్ ప్రయాణం చేస్తున్న లియర్‌జెట్ 45 విమానంకు రెండు సార్లు ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ప్రయత్నించి చివరకు కుప్పకూలిందని చెబుతున్నారు. నేలకు తాకిన విమానం అగ్నిగోళంగా మారడంతో, మృతి చెందిన వారి భౌతిక దేహాలను అతి కష్టం మీద గుర్తుపట్టాల్సి వచ్చింది. తమ విమానంలో సాంకేతిక లోపమేమీ లేదని ఢిల్లీకి చెందిన ఛార్టర్ కంపెనీ వీఎస్ఆర్ అధినేత ప్రకటించగా, పౌర విమానయాన శాఖ కూడా దాదాపుగా ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉందన్న అనుమానాలు వ్యక్తం చేస్తూ, సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ కూడా వచ్చింది. బిజెపి కూటమికి దూరంగా జరగాలని అజిత్ పవార్ ఆలోచిస్తున్నారంటూ కొంత కాలంగా జరుగుతున్న ప్రచారాన్ని ప్రస్తావిస్తూ వచ్చిన ఈ డిమాండ్ దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ చర్చ జరుగుతుండగానే అజిత్ పవార్ చిన్నాన్న మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శరద్‌పవార్ జరిగింది ప్రమాదమేనని, దానిలో ఎటువంటి రాజకీయాలకు తావు లేదని ప్రకటించారు. నిజానికి శరద్‌పవార్ స్థాపించిన ఎన్‌సిపి లోనే అజిత్‌పవార్ ఎదిగారు. ఆరుసార్లు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. కుటుంబ, రాజకీయ విన్యాసాల నేపథ్యంలో ఎన్‌సిపి నుండి బయటకు వచ్చినా, చివరకు ఎన్‌సిపిని సొంతం చేసుకుని బిజెపి నేతృత్వంలోని కూటమికి భాగస్వామిగా మార్చినా ఆయన ఉప ముఖ్యమంత్రిత్వ పదవి మాత్రం పదిలంగా ఉండటం విశేషం. ఎప్పటికైనా మహారాష్ట్ర ముఖ్యమంత్రి కావాలన్నది అజిత్ పవార్ కలగా ఆయన సన్నిహితులు చెబుతారు. ఆ విషయం ఎలా ఉన్నప్పటికీ దాదాపుగా నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో శరద్ పవార్ చాటున ఉన్నా, ఆయనను ధిక్కరించి బయటకు వచ్చి, శత్రువులతో చేతులు కలిపినా, ఎన్‌సిపిని సొంతం చేసుకున్నా ప్రజానీకంలో పట్టు కోల్పోకపోవడం అజిత్‌పవార్ ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఈ ఏడాది జనవరిలో జరిగిన పూనే, పింప్రి-చించ్‌వాడ్ స్థానిక ఎన్నికల్లో శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే, అజిత్ పవార్‌లు కలసి ఉమ్మడి ఎన్‌సిపి ప్రణాళికను విడుదల చేయడం రెండు గ్రూపులు కలయికకు సంకేతంగా నిలిచింది. ఎన్‌సిపి పునరేకీకరణ అవుతుందన్న కథనాలు మీడియాలో వచ్చాయి. ఇప్పుడు ఆయన హఠాన్మరణంతో ఆయన నేతృత్వంలోని చీలిక గ్రూపు భవిష్యత్తు, బిజెపి అనుసరించే వ్యూహాలపై రకరకాల అంచనాలు వెలువడుతున్నాయి. ఈ ఊహాగానాలు ఎలా ఉన్నప్పటికీ ఇటువంటి ఘోర ప్రమాదాల్లో రాజకీయ నాయకులు మరణించడం ఇదే మొదటిసారి కాదు. ముఖ్యమంత్రి హోదాలో వైఎస్ రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో అశువులు బాసిన తీరును తెలుగు రాష్ట్రాల ప్రజానీకం ఇప్పుడప్పుడే మరిచిపోలేరు. 2002లో అప్పటి లోక్‌సభ స్పీకర్, తెలుగుదేశం పార్టీ నేత జిఎంసి బాలయోగి మరణం కూడా ఇటువంటిదే! 1980లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ, 2001లో సీనియర్ కాంగ్రెస్ నేత మాధవరావు సింధియా, ఇలా చెప్పుకుంటూ పోతే ఈ తరహా ప్రమాదాల్లో మరణించిన ప్రముఖుల జాబితా చాలానే ఉంది! ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేయడమూ, విచారణలు నిర్వహించి చేతులు దులుపుకోవడమూ మామూలే! తాజా ప్రమాదం తరువాత దేశీయ విమాన సేవల నియంత్రణ, ప్రైవేట్ ఛార్టర్ ఆపరేటర్ల పర్యవేక్షణ వ్యవస్థలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో డిజిసిఎ, సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో ఇప్పటికే విచారణ ప్రక్రియ ప్రారంభమైంది. ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డులను సేకరించి దర్యాప్తు జరుపుతున్నారు. విచారణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలి. భవిష్యత్తులోనైనా ఇటువంటి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలి.

# అన్ని వివక్షలనూ తొలగించేలా వుండాలి




ఉన్నత విద్యా సంస్థల్లో వివక్షను అరికట్టేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి) జనవరి 13న 'ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహక నియమావళి-2026ః (హెచ్.ఇ.ఐ.ఎస్) మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రధాన ఉద్దేశం మతం, జాతి, లింగం, జన్మస్థలం, వైకల్యం ఆధారంగా వివక్ష లేకుండా చూడటం. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక బలహీన వర్గాల పట్ల వివక్షను, కుల ఆధారిత వివక్షను నిలువరించడం దీని లక్ష్యం. వివక్షకు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం జరిగిన పోరాటాలవల్ల ఈ మార్గదర్శకాలు వెలువడ్డాయి. అంతేగాని, ఇవేవీ బహుమతిగా వచ్చి పడినవి కాదు. ఈ మార్గదర్శకాలు పెద్ద చర్చకే దారితీశాయి. ఉన్నత వర్గాలవారు తీవ్రంగా నష్టపోతారని కొందరు...'ఇప్పటికే 2012 మార్గదర్శకాల ద్వారా ఎస్‌సి, ఎస్‌టి సెల్స్ ఉన్నాయి. మరి ఈ నూతన నిబంధనలు ఎందుకని?' మరికొందరు వాదిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ సిటీ మేజిస్ట్రేట్ అధికారి అలంకార్ అగ్నిహోత్రి ఏకంగా తన పదవికే రాజీనామా చేశారు. పలు సవరణలు చేయాలని కొందరు కోరుతున్నారు. అసలు ఈ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి? నిజంగా వీటి ద్వారా విద్యాసంస్థల్లో వివక్షను పోగొట్టగలమా? వీటి అమలు ఎలా ఉండబోతోంది? మరోవైపు సుప్రీంకోర్టులో ప్రజావ్యాజ్యం దాఖలైంది. వాదనలు విన్న కోర్టు స్టే విధించింది. దీనితో నూతన మార్గదర్శకాలలో ఎటువంటి మార్పులు జరుగుతాయనేది పెద్ద ప్రశ్నగానే మారింది.

### నూతన నిబంధనల నేపథ్యం

దేశంలో వివక్ష ఈ నాటిది కాదు. కులం పేరుతో, జాతి పేరుతో, లింగం పేరుతో వందల ఏళ్ళగా వివక్ష కొనసాగుతున్నది. వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే నమ్మగలమా? కానీ ఇది అక్షర సత్యం. పుట్టుకనే ఒక "ఘోర ప్రమాదం"గా అభివర్ణించి వారిని ఆత్మహత్య చేసుకునే విధంగా పురికొల్పుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేములపై ఇటువంటి దారుణమే జరిగింది. ముంబై లోని బివైఎల్ నాయర్ హాస్పిటల్‌లో పి.జి వైద్య విద్యార్థిని పాయల్ తాడ్వి గిరిజన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అవడంతో తోటి డాక్టర్ల వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. దర్శన్ సోలంకి కూడా బలవన్మరణానికి పాల్పడ్డారు. సోలంకి 2023 ఐఐటి బాంబేలో మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థి. తన కులం తెలిసిన తర్వాత తోటి విద్యార్థుల ప్రవర్తనలో మార్పు వచ్చిందని, వివక్ష ఎదురవుతోందని కుటుంబ సభ్యులతో వాపోయిన కొద్దిరోజులకే ఆత్మహత్య చేసుకున్నారనే అంశాలకు కోర్టు విస్తుపోయింది. నూతన ఆలోచనలకు కేంద్రాలుగా ఉండాల్సిన విద్యాసంస్థలు కుల వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం చేదు నిజం. ఇలాంటి కేసులపై కోర్టులు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా యుజిసి మార్గదర్శకాలు తయారు చేసింది. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2014 నుండి 2021 మధ్య కాలంలో ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత విద్యాసంస్థల్లో 122 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, వారిలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి సామాజిక వర్గాలకు చెందినవారే ఉన్నారు. యుజిసి గణాంకాల ప్రకారం ఈ దశాబ్ద కాలంలో కుల వివక్ష ఫిర్యాదులు 118 శాతం పెరిగాయి. విద్యార్థుల నమోదులో 14 శాతం ఎస్‌సి వర్గాల విద్యార్థులు ఉంటే, అధ్యాపక వృత్తి వచ్చేసరికి కేవలం 6 శాతానికి పడిపోతోందని అఖిల భారత ఉన్నత విద్యా సర్వే-2025 (ఎ.ఐ.ఎస్.హెచ్.ఇ) గణాంకాలు చెబుతున్నాయి. 2012 మార్గదర్శకాల ప్రకారం ఇప్పటికే అనేక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్‌సి, ఎస్‌టి సెల్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలు, గ్రీవెన్స్ పోర్టళ్లు ఉన్నాయి. అయినప్పటికీ ఇన్ని వందల మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే వాటి అమలు అసంబద్ధంగా ఉండమే ఇందుకు ప్రధాన కారణం.

### నూతన మార్పులు ఏమిటి?

యూనివర్సిటీలు, కాలేజీల్లో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అండగా ఉండటమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని ఇప్పటికే యుజిసి స్పష్టం చేసింది. అయితే దీని ప్రకారం దేశంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో 'ఈక్వల్ ఆపర్చునిటీ సెంటర్' (ఇ.ఒ.సి) ఏర్పాటు చేయడం తప్పనిసరి. వివక్షపై ఫిర్యాదులకు 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి. విచారణ గడువు లోపల ముగించాలి. దోషులుగా తేలితే శిక్షలు కఠినంగా అమలు చేయాలి. అవసరమైతే సంస్థలకు గుర్తింపు రద్దు చేయాలి. లేదా నిధులను ఆపేయాలి. దీనిలో ముఖ్యమైనది ఈ సెంటర్లలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మహిళలు, వికలాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది.

### ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి

2012 నాటి నిబంధనల మాదిరిగా కాకుండా...నూతన నిబంధనలను ప్రజాస్వామ్యబద్ధంగా అమలు చేయాలి. ఐఐటి, ఐఐఎం, ఎయిమ్స్ లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో అమలు జరిగేలా అవసరమైన మార్పులు చేయాలి. ఈక్విటీ ఆపర్చునిటీ సెల్స్ విభాగాలు వర్సిటీల వైస్ ఛాన్సలర్ల అధీనంలో కాకుండా...నిష్పాక్షిక ప్రతినిధులతో ఉండాల్సిన అవసరం ఉంది. విశ్వవిద్యాలయ పరిపాలనతో సంబంధం లేని ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి ప్రతినిధులు మెజారిటీగా ఉండే ఒక స్వతంత్ర చట్టబద్ధమైన కమిటీ ఉండాలి. విద్యార్థి ప్రతినిధులను 'మెరిట్' ఆధారంగా నామినేట్ చేయకుండా ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలి. దోషుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. దేశ్‌పాండే కమిటీ సిఫార్సు చేసినట్లుగా ఆరోపణను నిరూపించాల్సిన బాధ్యతను సంస్థలపైనే ఉంచాలి. యుజిసి సలహా కమిటీకి మించి స్వయంగా విచారణ చేపట్టే అధికారాలు సుమోటో కలిగిన జాతీయ పర్యవేక్షణ కమిషన్ ఉండాల్సిన అవసరం ఉంది.

### చట్టబద్ధత అవసరం

స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళు గడుస్తున్నా కులం పేరుతో వివక్ష కొనసాగుతుండం దారుణం. సంఘ్ పరివార్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలను రుద్దుతూ సమాజాన్ని కులాల వారీగా విభజిస్తోంది. అంతటి వివక్షను రూపుమాపేందుకు మొదటి అడుగు వేస్తూనే దుర్వినియోగం అవుతాయనే సాకు చెప్పి మార్గదర్శకాలు రద్దు చేయాలని అనేక ఆందోళనలు చేయడం సిగ్గుచేటు. దీనికి స్వయంగా బిజెపి నాయకులు నిరసనకారులకు మద్దతు తెలియజేయడం వారి అసలు ఉద్దేశాన్ని తెలుపుతున్నది. ఇటువంటి రాజకీయాలను ఓడించి రాజ్యాంగ విలువలను కాపాడాలి. ప్రతి విద్యా సంస్థలో ఈ నిబంధనల అమలును నిరంతరం పర్యవేక్షించాలి. సమానత్వం అనేది కేవలం మార్గదర్శకాలకే పరిమితం కాకుండా ఒక గ్యారెంటీ హక్కుగా ఉండే చట్టబద్ధత ఉండాలి.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత..
## హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ



**న్యూఢిల్లీ,:** గత ఏడాది ఫిబ్రవరి నుండి మణిపూర్‌లో అమలులో ఉన్న రాష్ట్రపతి పాలన ఎత్తివేశారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన తక్షణమే ముగిసిందని హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దీనితో రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. బుధవారం సాయంత్రం 6 గంటలకు మణిపూర్ ముఖ్యమంత్రిగా ఎన్డీఏ శాసనసభా పక్ష నాయకుడు వై. ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణ స్వీకారం చేస్తారని భారతీయ జనతా పార్టీ ధృవీకరించింది. ఉదయం నుండి సన్నాహాలు జరుగుతున్న ఇంఫాల్‌లోని లోక్ భవన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగనుంది. వై. ఖేమ్‌చంద్ సింగ్ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రతినిధి బృందం లోక్ భవన్‌కు చేరుకుని గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అధికారికంగా కోరింది. రాజకీయంగా కీలకమైనవిగా పరిగణించే కుకి ప్రాబల్య జిల్లాలైన చురాచంద్‌పూర్, ఫెర్జాల్ నుండి ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రతినిధి బృందంలో ఉన్నారు. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో 62 ఏళ్ల వై. ఖేమ్‌చంద్ సింగ్‌ను మొదట బిజెపి శాసనసభా పక్ష నాయకుడిగా ఎన్నుకున్నారు, ఆ తర్వాత ఆయనను ఎన్డీఏ శాసనసభా పక్ష నాయకుడిగా కూడా ప్రకటించారు. అంతకుముందు, ముఖ్యమంత్రితో సహా మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తారని బిజెపి సీనియర్ ఎమ్మెల్యే తొంగం బిశ్వజిత్ సింగ్ ప్రకటించారు. మణిపూర్‌లో ఫిబ్రవరి 2025 నుండి రాష్ట్రపతి పాలన అమలులో ఉండటం గమనించదగ్గ విషయం. మే 2023లో ప్రారంభమైన మైతీ, కుకీ వర్గాల మధ్య జాతి హింసను నిర్వహించడంలో విఫలమైనారనే ఆరోపణల నేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్. బిరేన్ సింగ్ రాజీనామా చేశారు. ఈ హింస అనేక జిల్లాల్లో విస్తృతంగా ప్రాణనష్టం, ఆస్తి నష్టానికి దారితీసింది. వేలాది మంది నిరాశ్రయులయ్యారు.ు

## ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ
### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, :** తెలుగు సినీ పరిశ్రమకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది, దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సెక్రటేరియట్‌లో గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు. సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 23 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పలుస శ్రీకర్ గౌడ్ ( చింటూ )
## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇంటింటా విస్తృత ప్రచారం

23 వ వార్డు ప్రజల నీరాజనం గెలుపు దిశగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి

ఆదరిస్తున్న వార్డు ప్రజలు ప్రచారంలో ముందంజ



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 04 ( లోకల్ గ్రేడ్ )వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రతిష్టాత్మకంగా వనపర్తి మున్సిపాలిటీ లోని 23వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ప్రజలు పలుస శ్రీకర్ గౌడ్ ( చింటూ )కు ఓట్లు వేస్తామని ప్రజలు బహిరంగంగా ప్రకటించారు. ఇంటింటా ప్రచారం విస్తృతంగా చేశారు, 23 వ వార్డులో పలుస శ్రీకర్ గౌడ్ గెలుపు కోసం వార్డు ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడిస్తానని ఆయన అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలలో పలు పార్టీ ల అభ్యర్థుల నుంచి పోటీ చేసిన కౌన్సిలర్లను ఈ ఎన్నికల్లో ఓడిస్తామని వార్డు ప్రజలు కంకణం కట్టుకొని పలుస శ్రీకర్ గౌడ్ ను గెలుపు కోసం పనిచేస్తామన్నారు.ఈ వార్డులో కొత్త నాయకత్వాన్ని ఈ ఎన్నికల్లో గెలిపిస్తామని వార్డు ప్రజలు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారు. 23 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పలుస శ్రీకర్ గౌడ్ ( చింటూ ) అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలందరికీ తెలియజేశారు. ఆయన కు ఈ ప్రచారంలో తిరుగులేని ప్రజలు అందరూ తండోపతండాలుగా తరలివస్తున్నారు. కారు గుర్తుకే మన ఓటు అని వార్డులో విస్తృతంగా నినాదాలు చేశారు. ఆయన వార్డులో పర్యటించిన సందర్భంగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. వార్డు ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావించి ఎల్లవేళలా మీకు నా సేవ చేస్తానని మాట ఇస్తున్నాను. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని తమ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతున్నాను. 23 వ వార్డు ప్రజలు ఖరాఖండిగా వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పలుస శ్రీకర్ గౌడ్ ( చింటూ ) ప్రచారం ఎవ్వరు అడ్డుకోలేరని ఆయన అన్నారు. ఎక్కడ చూసినా కూడా 23 వ వార్డులో పలుస శ్రీకర్ గౌడ్ ప్రచారం పలు పార్టీలకు చుక్కలు చూపిస్తానన్నారు . ఆయన గెలుపు 23 వ వార్డులో గెలుపు ఖాయమని అందులో ఎలాంటి అనుమానం లేదన్నారు. ప్రజల కోసం ప్రజల మనిషిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పలుస శ్రీకర్ గౌడ్ (చింటూ ) వనపర్తి లో ఒక పలుకుబడి కలిగిన నాయకుడి కుమారుడు, మా నాన్న లాగా ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు కష్టసుఖాలు తెలుసుకొని అందరికీ సమన్యాయం చేస్తానని ప్రజలకు మాట ఇస్తున్నాను. మా వార్డు ప్రజలకు మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతానని అభివృద్ధి పథంలో ముందుకెళ్తానని ప్రజలు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరుతున్నాను...ఈ సందర్భంగా కార్యకర్తలు మద్దతుదారులు డప్పు మోతల మధ్య ర్యాలీ నిర్వహించగా మహిళలు బొడ్డెమ్మలు కోడుతూ అభ్యర్థికి మద్దతు పలుకుతూ కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. తనని గెలిపిస్తే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని అభ్యర్థి తెలిపారు.



# మౌనంగానే మెడలు వంచి!

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం వెనక...
## ఫలించిన మోదీ వేచి చూసే ఎత్తుగడ
## ఇతర దేశాలతో వరుసగా ఒప్పందాలు
## దాంతో ట్రంప్‌పై పెరిగిన ఒత్తిడి
## ఈయూ-భారత్ ఒప్పందంతో బెంబేలు
## దిగొచ్చిన అమెరికా అధ్యక్షుడు



అసలే అతను డొనాల్డ్ ట్రంప్. శత్రువులా, మిత్రులా అన్న తేడా కూడా లేకుండా అన్ని దేశాలనూ హడలెత్తిస్తూ వస్తున్న వ్యక్తి! కఠిన పదజాలంతో కూడిన బెదిరింపులతో, ఎడాపెడా టారిఫ్‌ల బాదుడుతో వణుకు పుట్టించడాన్నే తన నైజంగా మార్చుకున్నారు. రెండోసారి అధికారం చేపట్టింది మొదలు, ఈ ఏడాది కాలంలో ప్రపంచ దేశాలకు ఒకరకంగా పీడకలలా పరిణమించారు. చివరికి దక్షిణ కొరియా, బ్రిటన్ వంటి అతి సన్నిహిత మిత్ర దేశాలు కూడా ట్రంప్ బెదిరింపులకు జడిసి ఆయన డిమాండ్లకు అనుగుణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందాలకు తలొగ్గాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ విషయంలో మాత్రం ట్రంప్ హఠాత్తుగా దిగొచ్చిన తీరు ప్రపంచ దేశాలను విస్మయానికి గురి చేస్తోంది. భారత్‌పై 50 శాతం టారిఫ్‌లను ఏకంగా 18 శాతానికి తగ్గిస్తున్నట్టు సోమవారం ట్రంప్ ప్రకటించడం తెలిసిందే. దీన్ని భారత్ సాధించిన ఘన విజయంగా పరిగణిస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయంలో తొలినుంచీ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ట్రంప్ బెదిరింపులకు తలొగ్గకుండా, మాటల యుద్ధానికి బదులివ్వకుండా సంయమనం పాటిస్తూనే చివరికి మౌనంగానే ఆయన మెడలు వంచారన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమ వుతోంది. బెదిరింపులనే తిరుగులేని ఆయుధంగా చేసుకుంటూ గత ఏడాది కాలంలో ట్రంప్ చెలరేగి పోయారు. దేశాధినేతలంతా తాను చెప్పినట్టు వినాలన్న ఒంటెత్తు పోకడ ప్రదర్శించారు. చివరికి నోబెల్ శాంతి పురస్కారానికి తాను అర్హుడినంటూ ప్రకటనలు చేయాల్సిందిగా వారిని ఒత్తిడి చేసే స్థాయికీ వెళ్లారు! పాక్ లాంటి పలు దేశాల అధినేతలు అందుకు తలొగ్గారు కూడా. కానీ మోదీ నుంచి మాత్రం మౌనమే సమాధానమైంది. దాంతో ట్రంప్ ఇగో దెబ్బ తిన్నది కూడా. మోదీ వ్యక్తిగతంగా ఫోన్ చేయనందుకే భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఖరారు కాలేదని అమెరికా వాణిజ్య మంత్రి లుట్నిక్ బాహాటంగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు అద్దం పట్టాయి. ప్రధాని మాత్రం వీటిని పట్టించుకోలేదు. అంతేగాక ట్రంప్ బెదిరింపుల ఉచ్చులో పడకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఒప్పందం విషయమై ట్రంప్ నాలుగుసార్లు స్వయంగా ఫోన్ కాల్స్ చేసినా పట్టించుకోలేదు. ఆయన కారాలు, మిరియాలు నూరుతున్నా లక్ష్యపెట్టకుండా బ్రిటన్, న్యూజిలాండ్, అనంతరం ఒమన్‌లతో లాభదాయక రీతిలో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నారు. తద్వారా స్వతహాగా వ్యాపారి అయిన ట్రంప్‌నే మించిపోయే స్థాయిలో మోదీ వ్యాపార దక్షత ప్రదర్శించారు. ఈ చర్యతో ఆయనను పునరాలోచనలో పడేశారు. ఇక గత నెలలో యూరోపియన్ యూనియన్‌తో అతి కీలకమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని భారత్ ఖరారు చేసుకుంది. ప్రపంచ చరిత్రలోనే అత్యంత భారీదని కొనియాడుతున్న ఈ డీల్ భారత్‌పై దూకుడు విషయంలో ట్రంప్‌కు గట్టిగా బ్రేకులు వేసిందని చెబుతున్నారు. 27 దేశాల కూటమి అయిన ఈయూతో కుదిరిన ఈ ఒప్పందం అంతర్జాతీయ వేదికపై భారత స్థాయిని మరింత పెంచింది. ట్రంప్ చపలచిత్తం పుణ్యమా అని ఇతర దేశాల దృష్టిలో అమెరికా శరవేగంగా విశ్వసనీయతను కోల్పోతూ వస్తోంది. అందుకు విరుద్ధంగా భారత్ మాత్రం అత్యంత నమ్మదగ్గ భాగస్వామ్య దేశంగా తన ప్రతిష్టను పెంచుకుంటూ వచ్చింది. పైగా ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటైన భారత్‌ను ఏ దేశమూ ఇప్పుడు తేలిగ్గా తీసుకునే పరిస్థితి లేదు. ఇందుకు అమెరికా కూడా మినహాయింపు కాదు. అందుకే వ్యవసాయ, పాడి తదితర కీలక రంగాలను అమెరికా పరిశ్రమలకు బాహాటంగా తెరిచేందుకు కరాఖండిగా నిరాకరించి కూడా ఒప్పందానికి ట్రంప్‌ను భారత్ ఒప్పించగలిగింది! అదే సమయంలో ట్రంప్ ఎంతగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా ప్రతి వ్యాఖ్యలకు దిగకుండా మోదీ పరిణతి ప్రదర్శించారు.

### చైనాతో స్నేహ గీతం

ట్రంప్ దూకుడుకు చెక్ పెట్టే చర్యల్లో భాగంగా వ్యూహాత్మకంగా చైనాకు దగ్గరయ్యేందుకు కూడా భారత్ వెనకాడలేదు. గతేడాది షాంఘై సహకార సమాఖ్య భేటీకి హాజరయ్యేందుకు ఏడేళ్ల అనంతరం మోదీ చైనాలో పర్యటించారు! ఆ సందర్భంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కలిసి ఫొటోలకు పోజులిచ్చారు. అవి సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. చివరికి ట్రంప్ కూడా వాటిపై చిర్రుబుర్రులాడారు. భారత్, రష్యాలను అమెరికా చివరికి చైనాకు కోల్పోయిందంటూ నిట్టూర్చారు! ఆ తర్వాత రెండు నెలలకే పుతిన్‌కు ఢిల్లీలో మోదీ రాచమర్యాదలు చేశారు. రష్యాతో పలు ఒప్పందాలు కూడా కుదుర్చుకున్నారు. ఇలా పలు అగ్ర రాజ్యాలతో భారత్ వ్యూహాత్మకంగా ద్వైపాక్షిక బంధాలను బలోపేతం చేసుకుంటున్న వైనం కూడా ట్రంప్‌ను పునరాలోచనలో పడేసింది. భారత్ అక్కడితోనే ఆగలేదు. ట్రంప్ టారిఫ్‌లకు ప్రతీకా రంగా తాను కూడా అమెరికాపై సుంకాలు బాదింది! అమెరికా నుంచి దిగుమతయ్యే పప్పులు, తృణధాన్యాలపై ఏకంగా 30 శాతం టారిఫ్‌లు విధించింది. ట్రంప్‌లా గొంతెత్తి ప్రకటనలు చేయకుండా మౌనంగానే గత నవంబర్ నుంచే వాటిని వసూలు చేయడం కూడా ప్రారంభించింది.

### 'ఒప్పందం'పై మోదీ మౌనం

భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిపోయిందని ట్రంప్ ప్రకటించినా, దానిపై మోదీ మాత్రం సూటిగా స్పందించకపోవడం విశేషం. అంతేగాక రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పూర్తిగా నిలిపేసేందుకు భారత్ ఒప్పుకుందని, అమెరికా నుంచి దిగుమతులను ఏకంగా 500 బిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లనుందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలపైనా మోదీ మౌనమే వహించారు. కేవలం టారిఫ్‌ల తగ్గింపుకు హర్షం వ్యక్తం చేయడానికే తన స్పందనను పరిమితం చేయడం గమనార్హం.

### 'గోర్' ఫ్యాక్టర్

సెర్గియో గోర్. భారత్‌లో అమెరికా నూతన రాయబారి. భారత్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందం, టారిఫ్‌ల తగ్గింపు వెనక ఆయన పాత్ర కీలకంగా నిలిచింది. ఇరు దేశాల సంబంధాలు కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా దిగజారిన తరుణంలో గత జనవరి 12న ఆయన బాధ్యతలు స్వీకరించారు. ద్వైపాక్షిక సంబంధాలను ఎన్నడూ లేనంత బలోపేతం చేయడమే ఆ సందర్భంగా స్పష్టంగా ప్రకటించారు. 'నిజమైన మిత్రులు తొలుత విభేదించవచ్చు. కానీ అంతిమంగా ఒక్కతాటిపైకే వస్తారు' అని చెప్పుకొచ్చారు. అమెరికాకు భారత్ కంటే ముఖ్యమైన దేశం మరేదీ లేదని కూడా స్పష్టం చేశారు. ఖనిజాల అన్వేషణ, ఏఐ టెక్నాలజీ వాడకానికి సంబంధించి అమెరికా ఏర్పాటు చేసిన 'పాక్స్ సిలికా' కూటమిలో చేరాల్సిందిగా భారత్‌ను ఆహ్వానించారు కూడా. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై నెలకొన్న సుదీర్ఘ ప్రతిష్టంభన కాస్తా ఆయన వచ్చిన మూడు వారాల్లోపే వీడిపోవడం విశేషం. ట్రంప్‌కు అత్యంత సన్నిహితునిగా గోర్‌కు పేరుంది. ఏ సందర్భంలోనైనా గోర్‌ను తాను పూర్తిగా విశ్వసిస్తానని ట్రంప్ చెబుతుంటారు. భారత్‌తో ఒప్పందం, టారిఫ్‌ల తగ్గింపు విషయంలో ట్రంప్‌పై ఆయన ప్రభావం చాలా ఉన్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు.

### మాకు సమాచారం లేదు: రష్యా

మాస్కో: చమురు కొనుగోళ్ల నిలిపి వేతపై భారత్ నుంచి ఇప్పటి దాకా అధికారికంగా ఎలాంటి సమాచారమూ లేదని రష్యా పేర్కొంది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పూర్తిగా నిలిపేసేందుకు భారత్ అంగీకరించినట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం తెలిసిందే. ఇకపై వెనెజువెలా నుంచే భారత్ అధికంగా చమురు కొనుగోలు చేస్తుందని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలపై క్రెమ్లిన్ అధికార ప్రతినిధి ద్మిత్రీ పెస్కోవ్ మంగళవారం ఈ మేరకు స్పందించారు. భారత్‌తో వ్యూహాత్మక బంధాన్ని బలోపేతం చేసుకోవాలన్నదే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ట్రంప్ వ్యాఖ్య లను నిశితంగా పరిశీలి స్తున్నట్టు రష్యా ఇంధన రంగ వ్యవహారాలు చూసే ఉప ప్రధాని అలెగ్జాండర్ నొవాక్ చెప్పారు. భారత రిఫైనరీల నుంచి ఒప్పందాల రద్దు దిశగా ఎలాంటి నోటీసులూ అందలేదని రష్యా ఇంధన శాఖ వర్గాలు కూడా స్పష్టం చేశాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం అనంతరం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ భారీగా పెంచుకోవడం తెలిసిందే. ఆ దేశం నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న దేశంగా కూడా నిలిచింది. దీనిపై అమెరికాతో పాటు యూరప్ దేశాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినా లెక్కచేయని సంగతి తెలిసిందే.

# డిస్కమ్‌ల ప్రైవేటీకరణ!

- 16వ ఆర్థిక సంఘం సిఫారసులకు కేంద్రం ఆమోదం
- పార్లమెంటులోనూ ప్రవేశపెట్టిన వైనం
- నష్టాల్లో కూరుకుపోయిన పంపిణీ సంస్థలను వదిలించుకోవాలన్న ఆర్థిక సంఘం
- కొనుగోలు చేసే సంస్థల కోసం ఎస్పీవీ ఏర్పాటు చేయాలని సూచన
- ప్రస్తుత నష్టాలను ఆ ఎస్పీవీకి మళ్లించి రుణాల పునర్వ్యవస్థీకరణ చేయాలని స్పషటకరణ
- ఆర్థిక సంఘం సిఫారసుల ఆధారంగా వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి రూ.21,517 కోట్లు
- సరిగా పనిచేయని ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయాలన్న ఫైనాన్స్ కమిషన్



హైదరాబాద్: విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కమ్)ల ప్రైవేటీకరణ దిశగా అడుగులు పడుతున్నాయి. దేశవ్యాప్తంగా డిస్కమ్‌లను ప్రైవేటీకరించాలని 16వ ఆర్థిక సంఘం సిఫారసు చేసింది. పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయి భారంగా మారిన డిస్కమ్‌లను వదిలించుకోవాలని స్పష్టం చేసింది. అదే సమయంలో డిస్కమ్‌లను కొనుగోలు చేసే సంస్థలు నష్టాల్లో ఉన్నట్టయితే అవి మరింత నష్టాల్లోకి వెళ్లకుండా.. ఇప్పటికే ఉన్న నష్టాల కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ)ను ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రస్తుత నష్టాలను ఆ ఎస్పీవీకి మళ్లించి రుణాల పునర్వ్యవస్థీకరణ చేయాలని, ఆ రుణాల చెల్లింపులు వెంటనే చేయాల్సిన అవసరం లేకుండా వెసులుబాటు కల్పించాలని పేర్కొంది. ఇందుకోసం 16వ ఆర్థిక సంఘం కింద వచ్చే మూలధన పెట్టుబడి ప్రత్యేక ఆర్థిక సాయం నిధులు వినియోగించుకోవాలని సూచించింది. అయితే ఈ ప్రత్యేక ఆర్థిక సాయం నిధులను డిస్కమ్‌లను ప్రైవేటీకరించిన తర్వాత మాత్రమే వినియోగించుకోవాలని స్పష్టం చేసింది. 16వ ఆర్థిక సంఘం చేసిన ఈ సిఫారసులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించడమే కాకుండా, పార్లమెంట్‌లోనూ ప్రవేశపెట్టింది. రాష్ట్ర డిస్కమ్‌లు దాదాపు రూ.25 వేల కోట్ల మేరకు నష్టాల్లో ఉన్నట్లు సమాచారం.

### ఈ తరహా పీఎస్‌యూలనూ వదిలించుకోవాలి

మూడు నాలుగేళ్ల నుంచి వరుస నష్టాల్లో ఉంటూ.. సరిగా పనిచేయని ప్రభుత్వ రంగ సంస్థలను సమీక్షించి వాటిని మూసివేయాలని లేని పక్షంలో వదిలించుకోవాలంటూ 16వ ఆర్థిక సంఘం మరో కీలక సిఫారసు చేయడం గమనార్హం. రాష్ట్రాల్లో ఇలా సరిగా పనిచేయని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు 308 ఉన్నట్లు ఫైనాన్స్ కమిషన్ గుర్తించింది. ఆయా సంస్థల నుంచి పెట్టుబడుల ఉపసంహరణకు విధానాన్ని రూపొందించుకోవాలని కమిషన్ సిఫారసు చేసింది. మూడునాలుగేళ్లుగా నష్టాల్లో ఉన్న, పనితీరు సరిగా లేని మరిన్ని సంస్థలను గుర్తించి అవి కేంద్రానివైతే కేంద్ర మంత్రివర్గం ముందుకు, రాష్ట్రాలకు చెందినవైతే రాష్ట్రాల మంత్రివర్గాల ముందుకు తీసుకుని రావాలని సూచించింది. ఆయా మంత్రివర్గాలు వాటిని మూసేయడమా? ప్రైవేటీకరించడమా? వ్యూహాత్మక ప్రాధాన్యత ఉన్నవాటిని కొనసాగించడమా? ఏదో ఒకటి చేయాలని స్పష్టం చేసింది.

### సబ్సిడీల వ్యయం హేతుబద్ధీకరణ

రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీల వ్యయంపై సమీక్షలు నిర్వహించాలని, సబ్సిడీలను హేతుబద్ధం చేయాలంటూ ఆర్థిక సంఘం స్పష్టమైన సిఫారసు చేసింది. షరతులు లేని కొన్ని పథకాల్లో నగదు బదిలీ కారణంగా నిధులు దుర్వి?వినియోగం అవుతున్నాయని వెల్లడించింది. ఏ వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలో అందుకు తగిన విధంగా కఠిన తరమైన సమీక్షలు నిర్వహించాలని, ప్రత్యేకమైన ప్రాతిపదికన అమలు చేయాలని సూచించింది. బడ్జెటేతర రుణాలు తీసుకుని ఆర్థిక సబ్సిడీలకు వినియోగించుకునే విధానాన్ని వెంటనే నిలిపివేయాలని స్పష్టం చేసింది. వివిధ రాష్ట్రాల సబ్సిడీలు, వాటిని బదిలీలకు సంబంధించి ఒకేరకమైన విధానం లేదని ఆక్షేపించింది. ఈ సబ్సిడీ నిధులను సహాయం, గ్రాంట్లు, ఇతర వ్యయంగా చూపిస్తున్నట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాల జీఎస్‌డీపీలో వార్షిక ద్రవ్యలోటు మూడు శాతానికి మించి ఉండరాదని స్పష్టం చేసింది. బడ్జెటేతర రుణాలను కూడా ఇకపై బడ్జెట్‌లో తప్పనిసరిగా చూపించాలని తెలిపింది.

### నిబంధనలు పాటిస్తేనే నిధులు!

రానున్న ఐదేళ్లలో రాష్ట్రానికి పంచాయతీరాజ్, మునిసిపల్ స్థానిక సంస్థలు, ప్రకృతి విపత్తుల నిర్వహణ కింద 16వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రూ.21, 517 కోట్లు రానున్నాయి. ఆర్థిక సంఘం నిధుల్లో 50 శాతం ప్రాథమిక వినియోగానికి, మరో 50 శాతం విధిగా పారిశుధ్యం, ఘనవ్యర్థాల నిర్వహణకు, తాగునీటి సౌకర్యం కోసం వినియోగించాలనే నిబంధన పెట్టింది. స్థానిక సంస్థల పనితీరు ఆధారంగా వాటికి ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. పంచాయతీరాజ్ స్థానిక సంస్థలకు ప్రాథమిక నిధుల కింద రూ.7,974 కోట్లు, గ్రామీణ స్థానిక సంస్థల పనితీరుకు రూ.997 కోట్లు, రాష్ట్ర పనితీరుకు రూ.997 కోట్లు కేటాయించింది. పట్టణ సంస్థలకు సంబంధించి రూ.9,239 కోట్లు ప్రాథమిక సౌకర్యాలకు, పట్టణ సంస్థల పనితీరుకు రూ.1,155 కోట్లు, రాష్ట పనితీరుకు రూ.1,155 కోట్లు కేటాయించింది. జనాభా నియంత్రణకు పనిచేసిన రాష్ట్రాలకు వెయిటేజీ ఉంటుందని 16వ ఆర్థిక సంఘం పేర్కొంది. స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించడంతో పాటు అన్ని స్థానిక సంస్థల ఆడిటింగ్ పూర్తి చేస్తే ఆర్థిక సంఘం నిధులు అందుతాయని వెల్లడించింది. అలాగే రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని నియమించాల్సి ఉంటుందని తెలిపింది.

### రెండవ సాధారణ మున్సిపల్
### ఎన్నికల్లో భాగంగా బుధవారం కళాభారతి భవన్‌లో పోటీ చేస్తున్న
## అభ్యర్థుల కోసం నిర్వహించిన సమావేశం
మధుమోహన్ అదనపు కలెక్టర్




లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి: అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుమోహన్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ఎన్నికల నిబంధనల పై విస్తృతంగా సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుండి ఫలితాలు ప్రకటించే తేదీ వరకు చేసిన ఎన్నికల ఖర్చులన్నింటినీ ప్రతిరోజూ ఖచ్చితంగా లెక్కలలో నమోదు చేయాలని, రిటర్నింగ్ అధికారి అందజేసిన ఖర్చుల రిజిస్టర్‌లో బిల్లులు, వోచర్లు, రసీదులతో సహా నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత తేదీల్లో ఖర్చుల ఖాతాలను వ్యయ పరిశీలకుడు లేదా అధీకృత అధికారికి తనిఖీ కోసం సమర్పించాల్సిందిగా తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం వాహనాల వినియోగం, లౌడ్ స్పీకర్ల ఏర్పాటు, బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఊరేగింపులు నిర్వహించేందుకు ముందస్తుగా రిటర్నింగ్ అధికారి లేదా సహాయ రిటర్నింగ్ అధికారి నుండి వ్రాతపూర్వక అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా వాహనాలు లేదా లౌడ్ స్పీకర్లు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని,అభ్యర్థులు ఎన్నికల ఏజెంట్, పోలింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లను నిర్ణీత ఫార్మాట్‌లో నియమించుకుని, రిటర్నింగ్ అధికారి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ , ఓట్ల లెక్కింపు సమయంలో అధికారులు జారీ చేసే సూచనలు, ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు.మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి ప్రలోభాలు, బెదిరింపులు, లంచాలు లేదా ప్రభుత్వ యంత్రాంగం దుర్వినియోగం చేయరాదని అధికారులు స్పష్టం చేశారు. మోడల్ కోడ్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, ఫలితాలు ప్రకటించిన తర్వాత చట్టబద్ధమైన వ్యవధిలోపు ఎన్నికల వ్యయ ఖాతాలు తుది లెక్కలను సమర్పించాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలపై ఏవైనా సందేహాలుంటే రిటర్నింగ్ అధికారి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్వోలో, కామారెడ్డి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్, అకౌంట్స్ విభాగం సిబ్బంది, తహసీల్దార్ కామారెడ్డి లతో పాటు పోటీ చేసే అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిచే కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

## కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్
91 99087 12421

లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధిమున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అదనపు ఎన్నికల అధికారి,అదనపు కలెక్టర్ మధు మోహన్ తెలిపారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ ఎలక్షన్ కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ 91 99087 12421 కు కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని, కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

### అభివృద్ధి కార్యక్రమాల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..
## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి



ఖమ్మం/ ఎర్రుపాలెం :లోకల్ గైడ్:ప్రజా దరఖాస్తుల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగవంతంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల ఎర్రుపాలెం మండల స్థాయి అధికారులతో ప్రజా దరఖాస్తుల పరిష్కారం, అభివృద్ధి పనుల పూర్తిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అమలు చేయాలన్నారు. నక్షేషన్ దరఖాస్తుల పరిష్కారం వెంట వెంటనే చేయాలన్నారు. 60 రోజులకు పైబడి దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ ఉండరాదన్నారు. వారంలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేసి నివేదికను సమర్పించాలన్నారు. విద్యార్థులకు సంబంధించి జనన, కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీచేసేలా చర్యలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మంజూరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. మండలంలో 675 ఇండ్లు మంజూరు కాగా, కేవలం 9 ఇండ్లు మాత్రమే పూర్తి కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి విడతల వారీగా ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభించని ఇండ్ల విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో వైద్య, ఆరోగ్య శాఖచే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగాలన్నారు. ఇడిడి రిజిస్టర్ ప్రకారం ప్రతి కేస్ ఫాలో అప్ చేయాలన్నారు. ఇమ్యునైజేషన్ వంద శాతం జరగాలన్నారు. మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో డిపా యంత్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు, గ్రామ పంచాయతీలకు భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. జిజిఎస్ లో 10 లక్షలతో భవనాల నిర్మాణం చేపట్ట వచ్చని, ఈ దిశగా మంజూరులు పొందాలన్నారు. ఆక్విడెట్ ప్రోన్ ఏరియాలు, బ్లాక్ స్పాట్ లను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఇంజనీరింగ్ శాఖలచే చేపడుతున్న అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. హ్యాండ్ పంప్ ల మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. మండలంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సాహించాలన్నారు. మల్బరీ ప్లాంటేషన్ పెంచాలన్నారు. ఇందిరా మహిళా డెయిరీ విజయవంతం చేయాలన్నారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన పూర్తి చేసి, సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. జిల్లా యంత్రాంగం పనుల పూర్తికి పూర్తి సహకారం అందిస్తుందని, ఎర్రుపాలెం మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమీక్ష లో ఎర్రుపాలెం మండల తహశీల్దార్ ఉషా శారద, ఎంపిడిఓ బి. సురేందర్, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డి పట్టణంలోని 9 10 వార్డుల్లో
### టిఆర్ఎస్ పార్టీ తరపున ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కష్టాలు కొని తెచ్చుకున్నాం ము గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కష్టాలు కొని తెచ్చుకున్నామని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్ నాయకులకు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు ఎల్లారెడ్డి పట్టణంలోని 9 10 వార్డుల్లో టీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రచారం నిర్వహిస్తున్న నాయకులకు తమను వృద్ధులు బాధపడుతూ వివరించారు తమను అన్ని విధాల ఆదుకున్న కేసీఆర్‌కు కాదని మోసం మాటలు చెప్పిన రేవంత్ రెడ్డికి ఓటు వేసి ఇబ్బందులకు గురవుతున్నామన్నారు ఇకపై కాంగ్రెస్కు ఓటు వేసేది లేదని కెసిఆర్ గుర్తు కారుకు ఓటేసి టిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తామని పెద్ద ఎత్తున ప్రజలు వివరించారు వార్డులో ప్రచారానికి వెళ్లిన సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పదో వార్డు ఇంచార్జ్ పడిగెల రాజేశ్వరరావు 9వ వార్డు ఇన్చార్జి గాంధారి టిఆర్ఎస్ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు తన అనుచరులతో వార్డుల్లో ప్రచారం నిర్వహించారు టిఆర్ఎస్ కండువా వేసుకొని వెళ్లిన నాయకులను చూసి వృద్ధులు యువతి యువకులు రైతులు ముందుకు వచ్చి తమ గోడు వెలిబుచ్చారు రైతుబంధులేదని యూరియా కొరత ఉంది అన్నారు కేసీఆర్ ఇచ్చిన 2000 రూపాయల పింఛన్ మాత్రమే వస్తుందని 4000 ఇస్తామని తమను మోసం చేశాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇక టిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ మరువమన్నారు వార్డుల్లో ప్రజల నుంచి అపూర్వ స్పందన రావడంతో అభ్యర్థులకు గెలుస్తామని ధీమా రావడం సంతోషంగా ఉందని ప్రచారంలో ఉన్న కార్యకర్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో 10వ వార్డు అభ్యర్థి యూనిస్ 9వ అభ్యర్థి గోరే తోపాటు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్డి రాజు మాజీ ఎంపీటీసీ పత్తి శీను తో పాటు పలువురు పాల్గొన్నారు అంతకుముందు కామారెడ్డి పట్టణంలోని 15 వార్డులో మాజీ జెడ్పిటిసి రాజేశ్వర రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు అభ్యర్థి పద్మా జగదీశ్వర్ తో పాటు సతీష్ గుప్తా లింబాద్రి నాయక్ దినేష్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు

## బాల్యవివాహాల నిర్మూలనకు సహకరించాలి
వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య




జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(లోకల్ గైడ్ న్యూస్):బాల్యవివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కనకదుర్గ కాలనీలో మహిళా శిశు సంక్షేమ శాఖ, షేర్ ఎన్‌జీవో సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ప్రచార రథాన్ని ఎంపీ డా.కడియం కావ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ, బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షేర్ ఎన్‌జీవో డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ సిరీష, వరంగల్ సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వాసుధ, సభ్యురాలు మధు, హనుమకొండ సీడబ్ల్యూసీ సభ్యుడు సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజర్లు జ్ఞానేశ్వరి, జగన్, చామంతి, జమున, ప్రశాంతి, కల్పన, ప్రభాకర్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం..
## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
ఎర్రుపాలెంలో 50 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఎర్రుపాలెం :లోకల్ గైడ్:ఎర్రుపాలెం మండల కేంద్రంలో అత్యాధునిక వైద్య వసతులతో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో బుధవారం తనిఖీలు చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వస్తే, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. మాతృశిశు సంరక్షణ, అత్యవసర వైద్యం, సాధారణ చికిత్సలు, ల్యాబ్ సేవలు తదితర అన్ని సదుపాయాలు ఈ కేంద్రంలో కల్పించనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే, పనుల పురోగతిపై తరచూ నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, వైద్య శాఖ ఇ ఇ ఉమామహేశ్వర రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తుమ్మల యుగందర్ జన్మదిన వేడుకలు
అభిమానుల రక్తదాన శిభిరం విజయవంతం



ఖమ్మం:లోకల్ గైడ్: ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తనయుడు తుమ్మల యుగందర్ జన్మదిన వేడుకలు జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో డా.రాంప్రసాద్ , వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రయ సేవా సొసైటీ , అభిమానుల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు, తలసేమియా చిన్నారులకు రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, రమేష్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్మైల్-12లో 1202 మంది పిల్లల రక్షణ
## సైబరాబాద్ పోలీసుల నెలరోజుల ప్రత్యేక దాడులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 2026 జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్-12లో మొత్తం 1202 మంది పిల్లలను పోలీసులు రక్షించారు. భిక్షాటన, బాల కార్మికత్వం, చెత్త ఏరడం, వీధి జీవితం, అక్రమ దత్తత వంటి పరిస్థితుల నుంచి పిల్లలను విముక్తి చేశారు. ఈ ఆపరేషన్‌లో డివిజన్ వారీగా 11 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, ప్రతి బృందంలో ఒక ఎస్ఐ, ముగ్గురు పీసీలు, ఒక మహిళా పీసీతో పాటు ఏహెచ్‌టీయూ బృందం పనిచేసింది. పరిశ్రమలు, కంపెనీలు, షాపులు, వ్యాపార సంస్థలపై తనిఖీలు చేసి వివరాలను డార్పన్ యాప్‌లో నమోదు చేశారు. రక్షించబడిన వారిలో 1161 మంది బాలురు, 41 మంది బాలికలు ఉన్నారు. ఇందులో 1192 మంది బాల కార్మికులు, 5 మంది భిక్షాటనలో ఉన్న పిల్లలు, నలుగురు వీధి పిల్లలు, ఒక అక్రమ దత్తత కేసు నమోదైంది. 850 మంది తెలంగాణకు చెందిన వారు, 352 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలుగా గుర్తించారు. రక్షించబడిన వారిలో 1179 మందిని తల్లిదండ్రులకు అప్పగించగా, 23 మందిని షెల్టర్ హోమ్‌లకు తరలించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా 356 కేసులు నమోదు చేసి, బీఎన్ఎస్ సెక్షన్ 146, జువెనైల్ జస్టిస్ చట్టం-2015 (75,79), బాల కార్మిక నిషేధ అండ్ నియంత్రణ చట్టం-2016 సెక్షన్ 14 కింద చర్యలు తీసుకున్నారు. అలాగే 115 మిస్సింగ్ కేసులలో పిల్లల ఫొటోలు డార్పన్ యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ ఆపరేషన్‌ను డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, మహిళా అండ్ పిల్లల భద్రత విభాగం, సైబరాబాద్ పర్యవేక్షించారు.

## హైదర్ షాకోట్‌లో భూమి కబ్జా యత్నం..
## రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు



రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్ ) గండిపేట మండలం హైదర్ షాకోట్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 18/4లో మొత్తం 39 ఎకరాలు 24 గుంటల భూమి ఉన్నట్లు యజమాని బెల్లి రవికుమార్ యాదవ్ తెలిపారు. ఇందులో 31 ఎకరాలు 18 గుంటల భూమిని దేశ సేవ నిమిత్తం గతంలో మిలటరీ అధికారుల అవసరాల కోసం అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు .1976 సంవత్సరంలో 21 ఎకరాలు 39 గుంటల భూమికి నష్టం పరిహారం కూడా చెల్లించారని, అప్పట్లో ఆదాయపు పన్ను సైతం చెల్లించినట్లు తెలిపారు. మిగులు



భూమి ఇప్పటికీ మిలటరీ అధికారుల అధీనంలోనే ఉండగా, దానిపై కూడా తాము చట్టపరంగా పోరాటం చేస్తున్నామని చెప్పారు. అదే సర్వే నంబర్‌కు సంబంధించిన ఒక వైపున 1 ఎకరం 36 గుంటల భూమి తమదేనని, దానిని చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి ఉన్నట్లు రవికుమార్ యాదవ్ తెలిపారు. అయితే ఈ భూమి మాదని సర్వే నంబర్ 15తో తప్పుడు దస్త్రాలను సృష్టించి, జంగారెడ్డి పావని రెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్యంగా జేసీబీలతో ప్రహరీ గోడను కూలగొట్టి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి కబ్జా చేసేందుకు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ వద్ద కోర్టు ఆర్డర్ మిలటరీ అధికారుల నుండి ఎన్వోసీ రెవెన్యూ అధికారుల నుండి ఎన్ఓసి తమ భూమిగా పేర్కొంటూ అన్ని పత్రాలు ఉన్నాయన్నారు. తప్పుడు పత్రాలతో భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరినట్లు బెల్లి రవికుమార్ యాదవ్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

## శాయంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని
## తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రవి




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(లోకల్ గైడ్ న్యూస్):శాయంపేట తహసిల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి, సాదాబైనామా, జాతీయ రహదారులు, మీ సేవా సర్టిఫికెట్స్, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, తదితర రికార్డులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా మండలానికి సంబంధించి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియ ఎంతవరకు పూర్తయిందని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్టిఫికెట్స్ త్వరితగతిన జారీ చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. సర్టిఫికెట్స్ జారీ విషయంలో జాప్యం చేయకూడదని తెలియజేశారు. భూభారతి, సాదా బైనామా, రెవెన్యూ అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి కాలంలో విద్యుత్ వినియోగం
## అధికంగా ఉండే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని,

**వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన, విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించాలనే ఉద్దేశ్యంతో విద్యుత్ శాఖ ద్వారా అమలు చేయబడుతున్న సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద, ఖమ్మం ఆపరేషన్ సర్కిల్ పరిధిలో పలు ముందస్తు చర్యలు చేపట్టబడుతున్నట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్), ఖమ్మం శ్రీనివాస చారి తెలిపారు.**



ఖమ్మం:లోకల్ గైడ్:ఈ క్రమంలో, బోనకల్ సెక్షన్ పరిధిలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయుటకు, ఈ రోజు సంబంధిత గ్రామాల గౌరవనీయ సర్పంచ్‌ల సమక్షంలో, మొత్తం 9 సంఖ్యల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు విజయవంతంగా ఛార్జ్ చేయబడినట్లు తెలిపారు. వీటిలో 1 ఫేజ్ 25 కెవిఎ సామర్థ్య గల 7 డీటీఆర్‌లు, అలాగే 100 కెవిఎ సామర్థ్య గల 2 డీటీఆర్‌లు ఉన్నట్లు వివరించారు.

### గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన డీటీఆర్‌ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

జనకీపురం గ్రామంలో 3 సంఖ్యలుచిన్నబీరవల్లి గ్రామంలో 2 సంఖ్యలునారాయణపురం గ్రామంలో 2 సంఖ్యలుబోనకల్ గ్రామంలో 1 సంఖ్యరవినూతల గ్రామంలో 1 సంఖ్యఈ అదనపు డీటీఆర్‌ల ఏర్పాటు ద్వారా, సంబంధిత గ్రామాలలో విద్యుత్ లోడ్ సమతుల్యత సాధించబడుతూ, ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం తగ్గించబడుతుందని, లో వోల్టేజ్ సమస్యలు గణనీయంగా నివారించబడతాయని తెలిపారు. తద్వారా, గృహ, వ్యవసాయ మరియు ఇతర వినియోగదారులకు వేసవి కాలమంతా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించుటకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే, వేసవి కాలంలో తలెత్తే విద్యుత్ సంబంధిత సాంకేతిక సమస్యలను ముందస్తుగా నివారించుటకు, ఫీల్డ్ స్థాయిలో ప్రివెంటివ్ మెయింటెనెన్స్, లోడ్ బ్యాలెన్సింగ్, పరికరాల తనిఖీ వంటి చర్యలు క్రమం తప్పకుండా చేపట్టబడుతున్నాయని తెలిపారు. అవసరమైన చోట్ల అదనపు మౌలిక వసతుల కల్పన ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత సుస్థిరంగా రూపొందించేందుకు శాఖ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగదారులు శాఖకు సహకరించాలని, విద్యుత్ సరఫరా విషయంలో ఏవైనా సమస్యలు తలెత్తిన పక్షంలో సంబంధిత సెక్షన్ కార్యాలయాలను సంప్రదించవచ్చని తెలిపారు. వేసవి కాలం మొత్తం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని, వినియోగదారుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా విద్యుత్ శాఖ పని చేస్తుందని సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్), ఖమ్మం శ్రీనివాస చారి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. శ్రీనివాస చారిసూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్)ఖమ్మం

### రాహుల్ గాంధీ కి పార్లమెంట్ లో
## మాట్లాడే అవకాశం ఇవ్వాలి
నిరసన లో పాల్గొన్న సుధీర్ రెడ్డి




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 04 (లోకల్ గైడ్ ప్రతినిధి)పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోవడంపై యూత్ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. హైదరాబాద్ సచివాలయం ముందు ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ కి సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి ఎస్. సుధీర్ రెడ్డి భారీ ర్యాలీ గా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్రమోదీ , హోంమంత్రి అమిత్ షాల చీకటి ఒప్పందాలు భారతదేశ ప్రజలకు రాహుల్ గాంధీ తెలియజేసే ప్రయత్నాన్ని కుట్ర పూరితంగా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అమెరికా, చైనా దేశాలతో జరిగిన ఒప్పందాలను బయటకు తెలియజేసేందుకు రాహుల్ గాంధీ ఉంటే , ఆయనను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ కుట్రలను అన్ని గమనిస్తున్నారని , మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరపడ్డాయని జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. నిరసన కార్యక్రమంలో ఈ కో ఇంచార్జులు రోష్ని జైస్వాల్, భవ్యా, లీగల్ సెల్ చైర్మన్ నిఖిల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యాం చరణ్ రెడ్డి, శక్తి సూపర్ షీ విద్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిట్‌కులలో బీఆర్ఎస్ ఇంటింటి
## ఎన్నికల ప్రచారం ప్రజల నుంచి విశేష స్పందన
-తెల్లాపూర్ మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్‌కుల్ లో బీఆర్ఎస్ పార్టీ తరఫున తెల్లపూర్ మాజీ సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం సందర్భంగా 4వ, 5వ, 6వ వార్డులను కవర్ చేస్తూ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ప్రజల అభిప్రాయాలను శ్రద్ధగా వినడం, వారికి భరోసా ఇవ్వడమే లక్ష్యంగా ఈ ఇంటింటి ప్రచారం సాగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డు ప్రతినిధి శ్రీశైలం యాదవ్, 5వ వార్డు ప్రతినిధి డి.పుణ్యతి ప్రశాంత్, 6వ వార్డు ప్రతినిధి బి. వెంకటేష్ లతో కలిసి ఆయా వార్డులలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మల్లెపల్లి సోమిరెడ్డితో పాటు తెల్లాపూర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శ్రీశైలం యాదవ్, మాజీ వార్డు సభ్యుడు సాగర్, జీహెచ్ఎంసీ సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్వర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొని ప్రచారాన్ని మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెపల్లి సోమి రెడ్డి మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేసిందని స్పష్టం చేశారు. అభివృద్ధి కొనసాగాలంటే రానున్న మున్సిపల్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారానికి చిట్‌కుల్ గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించగా, బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి స్పష్టమైంది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\